



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

**ఉత్తరాంధ్ర**

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం

సోమవారం 22-9-2025 పేజీలు : 17


# నేడు ఈ గవర్నెన్స్ సదస్సుకు ముఖ్యమంత్రి

✦ విశాఖ నావోటల్ జరిగే సదస్సుకు డిప్యూటీ సీఎం, కేంద్ర మంత్రి హాజరు

✦ జాతీయ ఈ-గవర్నెన్స్ అవార్డులను ప్రదానం



**విశాఖ సిటీ, సెప్టెంబర్ 21, మేజర్‌న్యూస్:** సోమ, మంగళ వారం విశాఖలో జరుగనున్న 28వ జాతీయ ఈ-గవర్నెన్స్ సదస్సును ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించనున్నారు. సెప్టెంబర్ 22, 23 తేదీల్లో రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సును ఎలక్ట్రానిక్స్ , సమాచార సాంకేతిక మంత్రిత్వ శాఖతో పాటు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. "సివిల్ సర్వీస్ అండ్ డిజిటల్ ట్రాన్స్‌ఫార్మేషన్" థీమ్ తో ఈ ఏడాది సదస్సును నిర్వహిస్తున్నారు. వికసిత్ భారత్ లో భాగంగా ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ సైబర్ సెక్యూరిటీ, పౌర సేవలు, అగ్రి-స్టాక్ వంటి అంశాలపై చర్చించనున్నారు. రాష్ట్ర ఐటీ మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ కూడా ఈ సదస్సు కు హాజరై ప్రసంగించనున్నారు.

తరువాయి 2వ పేజీలో

# ఆక్రమణలపై ఉక్కు పాదం..



● పాదచారుల భద్రత..

వాహనదారుల రక్షణ కోసమే

ఆపరేషన్ లంగ్స్

● జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్

(మేజర్ న్యూస్, సిటీ బ్యూరో)

విశాఖ నగరంలోని ఫుట్ పాత్ ల ఆక్రమణదారులపై జీవీఎంసీ ఉక్కు పాదం మోపుతుంది. ఎక్కడపడితే అక్కడ అడ్డదిడ్డంగా రహదారులను, ఫుట్ పాతులను ఆక్రమించుకొని, ప్రజా జీవనానికి ఆటంకం కలిగిస్తున్న వారిపై జీవీఎంసీ దృష్టి సారించింది. ఆపరేషన్ లంగ్స్ పేరుతో ఆక్రమణలకు చెక్ చెప్తుంది.. ఇందులో భాగంగా ఇప్పటికే నగరంలో చాలా చోట్ల ఆక్రమణలను తొలగించారు. జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఆపరేషన్ లంగ్స్ పై ప్రత్యేక దృష్టి సారించడంతో ఆక్రమణల తొలగింపు కార్యక్రమం నగరంలో చురుగ్గా సాగుతుంది. వాస్తవానికి నగరంలోని ఫుట్ పాత్ లు, రహదారుల ఆక్రమణ

తరువాయి 2వ పేజీలో

# స్పా ముసుగులో వ్యభిచారాలు..!

➪ గాజువాక డైమండ్ స్పా సెంటర్లో అసాంఘిక కార్యకలాపాలు

➪ టాస్క్ ఫోర్స్ పోలీసుల ఆకస్మిక దాడులు

➪ స్పా సెంటర్ లపై కేసులు నమోదు

➪ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న కొన్ని స్పా సెంటర్లు

➪ ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోని స్థానిక పోలీసులు

➪ టాస్క్ ఫోర్స్ దూకుడుతో హడల్ పోతున్న ఆ సాంఘిక శక్తులు






(☛ మేజర్ న్యూస్ : క్రైం బ్యూరో)

స్పా సెంటర్ చుట్టూ సీసీ కెమెరాలు... డిజిటల్ కార్డు యాక్సిస్.. పోలీసులు వస్తే తప్పించుకునేందుకు మరో మార్గం.. లోపల యథేచ్ఛగా అసాంఘిక కార్యకలాపాల నిర్వహణ. ఇదీ విశాఖలో

తరువాయి 7వ పేజీలో

# హద్దుమీరితే అరదండలే..!



2వ పేజీలో

● నేరాలకు పాల్పడకుండా సత్ప్రవర్తనతో నడుచుకోవాలి

● రౌడీషీటర్లకు వన్ టౌన్ పోలీసుల కౌన్సిలింగ్


● నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరికలు

● సి.పి ఉత్తర్వులతో ఏసిపి కాళీ దాస్ నేతృత్వంలో కౌన్సెలింగ్ నిర్వహించిన వన్ టౌన్ సీఐ జీడీ బాబు

## విశాఖ పోలీసులకు ప్రతిష్టాత్మక "స్కోచ్" అవార్డు

➪ రోడ్డు ప్రమాద బాధిత కుటుంబాలకు ఆపద రక్షణ గా సీపీ

➪ సీపీ వ్యూహాత్మక నిర్ణయంకు అరుదైన గౌరవం




(విశాఖపట్నం : మేజర్‌న్యూస్)

నగర పోలీసు కమిషనర్ శంఖబ్రత భాగ్చి చౌరవ తో ఏర్పాటు చేసిన రోడ్డు ప్రమాద బాధితుల సహాయ కేంద్రం యొక్క విశేషమైన సేవలకు గుర్తింపుగా ప్రతిష్టాత్మక స్కోచ్ అవార్డు రావడం జరిగినది. ఢిల్లీ లో జరిగిన 102 వ స్కోచ్ అవార్డుల ప్రధానోత్సవములో విశాఖ పోలీసులకు ఈ అవార్డు ఆనందం వ్యక్తం చేశారు. భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా రోడ్డు ప్రమాదాల ట్రాఫిక్ యాక్సిడెంట్ విక్టిమ్స్ సెంటర్ విశాఖ పోలీస్ కమిషనర్ కార్యాలయం ప్రాంగణంలో గత ఏడాది 08-12-2024 ప్రారంభించారు. గుర్తు తెలియని వాహనం ద్వారా జరిగే రోడ్డు ప్రమాదాల్లో (హిట్ అండ్ రన్) బాధితులకు లేదా బాధిత కుటుంబీకులకు ప్రభుత్వం కల్పించే ఆర్థిక పరిహారం వారి అకౌంట్ లలో జమ అయ్యేంతవరకు అవసరమైనటువంటి

తరువాయి 2వ పేజీలో

## నేడు పిజిఆర్ఎస్ లు రద్దు

**విశాఖ సిటీ, సెప్టెంబరు 21, మేజర్ న్యూస్:** విశాఖపట్నం జిల్లాలో నేడు,రేపు నగరంలో జరగనున్న 28వ జాతీయ ఈ-గవర్నెన్స్ సదస్సు సందర్భంగా, జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం ( నేడు)నిర్వహించబడే ప్రజా సమస్యల స్వీకరణ కార్యక్రమం రద్దు చేయబడినట్లు జిల్లా రెవెన్యూ అధికారులు ప్రకటించారు. మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ లో సోమవారం నిర్వహించవలసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమం తాత్కాలికంగా రద్దు చేయడమైనదని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఆదివారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.

## నేడు ఈ గవర్నెన్స్ సదస్సుకు ముఖ్యమంత్రి

**మొదటిపేజీ తరువాయి**

విశాఖలోని నోవోటెల్ హోటల్ వేదిక గా జరుగునున్న ఈ సదస్సులో కేంద్రమంత్రి జితేంద్ర సింగ్, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూడా హాజరు కానున్నారు. మధ్యాహ్నం 3 గంటలకు జాతీయ ఈ-గవర్నెన్స్ అవార్డులను ప్రదానం చేయనున్నారు. ఈ-గవర్నెన్స్‌లో ఉత్తమ ఆవిష్కరణలు, సముద్ర గర్భ కేబుల్స్, డేటా సెంటర్లు, గ్రామీణ స్థాయిలో ఈ-గవర్నెన్స్ ఆవిష్కరణలు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఈ-గవర్నెన్స్ కార్యక్రమాలు, సైబర్ సెక్యూరిటీ వంటి అంశాలపై చర్చలు జరుగుతాయి. ముగింపు కార్యక్రమంలో 'విశాఖపట్నం డిక్లరేషన్ ఆన్ ఈ-గవర్నెన్స్ 2025' ను కూడా ఆవిష్కరించనున్నారు. మధ్యాహ్నం విశాఖ నుంచి అమరావతి చేరుకోనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు శాసన సభలో సమావేశాల్లో పాల్గొనున్నారు. శాసన సభలో వ్యవసాయ రంగంపై లఘు చర్చలో పాల్గొని ప్రసంగించనున్నారు. శాసన సభ ముగిసిన అనంతరం విజయవాడ లోని వరుణ్ గ్రూప్ డైమండ్ జూబ్లీ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరు కానున్నారు.

# ఆక్రమణలపై ఉక్కు పాదం..

**మొదటిపేజీ తరువాయి**

కారణంగా ప్రజలు నిత్యం ఇబ్బంది పడుతున్నారు. జీవీఎంసీ పరిధిలోని అనేక ప్రాంతాల్లో ఫుట్ పాత్ లు వ్యాపారుల చేతిలోకి వెళ్లిపోయాయి. అనధికారికంగా ఫుట్ పాత్ లపై దుకాణాలను ఏర్పాటు చేసుకున్నారు. కొంతమంది అయితే ఫుట్ పాత్ లతో పాటు, రహదారులను సైతం ఆక్రమించుకొని విచ్చలవిడిగా తమ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. ఫలితంగా సామాన్య ప్రజలు నడవడానికి ఫుట్ పాత్ లు లేక రహదారిపై నడవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. దీంతో అనేక సందర్భంలో ప్రమాదాలు జరిగిన ఘటనలు ఉన్నాయి. అంతేకాకుండా నిత్యం వాహన రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుంది. ఈ అంశాలను దృష్టిలో ఉంచుకొని జీవీఎంసీ కమిషనర్ ఆపరేషన్ లంగ్స్ పూర్తిస్థాయిలో విజయవంతం చేయాలని, ఎక్కడ కూడా ఆక్రమణలు లేకుండా చేయాలని ఇప్పటికే అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అంతేకాకుండా ఆపరేషన్ లంగ్స్ లో అప్డేట్స్ ఎప్పటికప్పుడు కమిషనర్ పరిశీలిస్తున్నారు.

**ప్రజల భద్రత రక్షణ ధ్యేయంగా ఆపరేషన్ లంగ్స్**

ప్రజల భద్రత రక్షణ ధ్యేయంగా ఆపరేషన్ లంగ్స్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్టు జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ తెలిపారు. ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా ప్రజల భద్రత ను దృష్టిలో ఉంచుకొని కోట్లది రూపాయలతో నిర్మించిన ఫుట్ పాత్రలు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. ఇందుకోసమే ఆపరేషన్ లంగ్స్ అని చెప్పారు. ప్రజల సహకారంతో ఈ కార్యక్రమం విస్తృతంగా కొనసాగుతుందన్నారు. ప్రజల సౌకర్యార్థం అధిక మొత్తంలో నిధులు వెచ్చించి రహదారులు ఫుట్ పాత్ లు అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు.

**త్వరలోనే టౌన్ వెండింగ్ జోన్లు కేటాయింపు**

ఆపరేషన్ లంగ్స్ ద్వారా తొలగించబడిన వ్యాపారులకు వ్యాపారులకు టౌన్ వెండింగ్ జోన్లు ఏర్పాటు చేస్తామని కమిషనర్ తెలిపారు. టౌన్ వెండింగ్ కమిటీ నిబంధనలను అనుసరించి దుకాణాలు ఏర్పాటుకు అవకాశం కల్పిస్తామన్నారు. అపోహలకు తావివ్వకుండా వ్యాపారులు స్వచ్ఛందంగా ఫుట్పాతులపై, రహదారులపై ఏర్పాటు చేసిన వారి వారి దుకాణాలను తొలగించి జీవీఎంసీ కి సహకరించాలని కమిషనర్ కోరారు.

# హద్దుమీరితే అరదండలే..!

**మొదటిపేజీ తరువాయి**

(విశాఖపట్నం : మేజర్ న్యూస్)

ప్రశాంత పాత నగరమైన వన్ టౌన్ పోలీసుస్టేషన్ పరిధిలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకు పోలీసులు తగు చర్యలు చేపడుతున్నారు. సమస్యాత్మక ప్రాంతాల్లో నిఘాను కట్టుదిట్టం చేశారు. ఎక్కడికక్కడ సిసి కెమెరాలను అమర్చారు. ఎక్కడైనా ఎటువంటి సంఘటనలు జరిగినా తక్షణమే స్పందించేందుకు పోలీసులు సన్నద్ధంగా ఉన్నారు.నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ నగర భద్రతపై ఇప్పటికే పలు సాహసోపేత నిర్ణయాలు తీసుకొని వాటిని అమలు చేస్తున్నారు.ఇందులో భాగంగా నగరంలో గల పలువురు ప్రతి ఆదివారం రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చి వారు సత్ప్రవర్తనతో మెలిగేలా చూడాలని సిపి ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో వన్ టౌన్ పోలీస్ స్టేషన్ల పరిధిలో గల రౌడీషీటర్ లను స్టేషన్ కు రప్పించి హార్బర్ ఏసీపీ కాశీ దాస్ నేతృత్వంలో సీఐ జీడీ బాబు వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు.ఎటువంటి నేరాలు కానీ అలాగే సంఘ వ్యతిరేక చర్యలకు కానీ పాల్పడకుండా, కష్టపడి పని చేసుకుంటూ, సత్ప్రవర్తనతో మెలగాలని కౌన్సిలింగ్ చేశారు. రౌడీ షీటర్ లుగా మారినవారు సత్ప్రవర్తనతో ఇతరులకు మంచి చేసే విధంగా మసలుకోవాలని పేర్కొన్నారు. నేర ప్రవృత్తిని పూర్తిగా వదిలి వేయాలని చెప్పారు. సమాజంలో తాము కూడా ఒక బాధ్యత గల వ్యక్తులు గా వ్యవహరిస్తూ తమ కుటుంబాలకు మంచి పేరు తీసుకు వచ్చేలా మారాలని వెల్లడించారు. తాము మారితే వారి కుటుంబం కూడా సంతోషంగా ఉంటుందని అన్నారు.ఎంత చెప్పినా పోలీసుల మాటలు పెడచెవిని పెట్టి పాత పద్ధతిలో వెళితే మాత్రం చూస్తూ ఊరుకునే ప్రసక్తి లేదని హెచ్చరించారు. ప్రజలకు ఇబ్బంది కలిగేలా వ్యవహరిస్తూ,చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ,నేరాలు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.ఇప్పటికైనా తమ జీవనశైలిని మార్చుకొని కష్టపడి పని చేసుకుంటూ కుటుంబాన్ని బాగా చూసుకోవాలని చెప్పారు.పూర్తిగా నేరాలను వదిలేయాలని తెలిపారు.ప్రతి రౌడీ షీటర్ పై నిఘా ఉంటుందని,ఏదైనా అలజడి కనిపిస్తే ఈసారి ఉపేక్షించేది లేదని సీఐ జీడీ బాబు రౌడీలకు హెచ్చరించారు.

## విశాఖ పోలీసులకు
# ప్రతిష్టాత్మక "స్కోచ్" అవార్డు

**మొదటిపేజీ తరువాయి**

సహాయ సహకారాలు అందించడం ఈ సహాయ కేంద్రం యొక్క ముఖ్య ఉద్దేశ్యం. మృతుల కుటుంబాలకు 02 లక్షల రూపాయలు, తీవ్ర గాయాల పాలైన వారికి 50 వేల రూపాయలు మంజూరు చేస్తున్నారు.పోలీస్ స్టేషన్ ల వద్ద నుండి ఎఫ్ఐఆర్, గాయాల సర్టిఫికెట్, పోస్టుమార్టం సర్టిఫికెట్, శవ పంచనామా మొదలగు డాక్యుమెంట్లను ఈ సహాయక కేంద్రం సంబంధిత పోలీస్ స్టేషన్ల ద్వారా బాధితులకు అందించడం జరుగుతుంది. అదేవిధంగా బాధితులు పరిహారం పొందడానికి కావలసిన వివిధ ఫారం లను ఉచితంగా అందించి వాటిలో అంశాలను పొందుపరచడానికి కావలసిన సహాయ సహకారాలు కూడా అందించడం జరుగుతుంది. అలాగే ఈ సహాయక కేంద్రం ద్వారా ఒక్కొక్క బాధితునికి ఒక్కొక్క పోలీస్ కానిస్టేబుల్ ని జతపరిచి బాధితులు రెవెన్యూ అధికారుల వద్ద తమ అప్లికేషన్ ను ఇచ్చినప్పటి నుంచి అవి ఎంక్వయిరీ దశ దాటి జిల్లా కలెక్టర్ వారి కార్యాలయంకు వెళ్లేంతవరకు వాటిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం జరుగుతుంది. ఈ విధంగా ఈ సహాయక కేంద్రం ద్వారా గత ఏడాది 01-04-2022 తేదీ నుండి జరిగిన రోడ్డు ప్రమాదాలలో %=o%.63,50,000/- లను ఎంక్వయిరీ దశలో 106 అప్లికేషన్ లు ఉన్నవి. బాధితులకు జనరల్ ఇన్సూరెన్స్ కౌన్సిల్, ముంబై వారి ద్వారా పరిహారం బాధితుల కుటుంబాలకు అందించారు.హిట్ అండ్ రోడ్డు ప్రమాదాలలో బాధితులు లేదా బాధిత కుటుంబీకులు ఈ సహాయక కేంద్రం యొక్క టోల్ ఫ్రీ నెంబర్ 7995095793 కి ఫోన్ చేసినట్లయితే సంబంధిత పోలీస్ స్టేషన్ల నుంచి అవసరమైనటువంటి డాక్యుమెంట్లను బాధితులకు ఇప్పించేందుకు అన్ని రకాల చర్యలు ఈ సహాయక కేంద్రం తీసుకుంటుంది. ఈ సదుపాయాన్ని విశాఖనగర ప్రజలు సద్వినియోగం చేసుకోవలసినదిగా విశాఖ సిటీ పోలీస్ వారు ఇందుమూలంగా విజ్ఞప్తి చేయడం జరుగుతున్నది. రోడ్డు ప్రమాద బాధితులకు వారి కుటుంబ సభ్యులకు అవసరమైన సమయంలో సేవలు అందిస్తున్న రోడ్డు ప్రమాద బాధితుల సహాయ కేంద్రం నకు ప్రతిష్ఠాత్మక స్కోచ్ అవార్డు రావడం పట్ల హిట్ అండ్ రన్ రోడ్డు ప్రమాద బాధితులు మరియు బాధిత కుటుంబీకులు, నగర పోలీసు అధికారులు తమ హర్షం తెలియజేస్తూ, ఇటువంటి సేవా కేంద్రం ఏర్పాటు చేసిన సీపీ శంఖబ్రత భాగ్చి కు తమ కృతజ్ఞతలు తెలియజేశారు.

## పేదలకు ఒక రూల్..
## బడా బాబులకు మరో రూల్లా ??

**: బింగి హరి కిరణ్ రెడ్డి**



**భీమిలి, సెప్టెంబర్ 21, మేజర్‌న్యూస్:** భీమునిపట్నం తగరపువలస విశాఖ మధురవాడలో ఆపరేషన్ లంగ్స్ 2.0 పేరుతో జీవీఎంసీ అధికారులు మూడు రోజులుగా ఆక్రమణలు తొలగిస్తున్నారు. అయితే ఈ చర్యలు పేదల దుకాణాలు, బడ్డీలు, గుడిసెలపైనే కేంద్రీకృతమై ఉండటంతో తీవ్ర విమర్శలు వినిపిస్తున్నాయి. సామగ్రి సర్దుకునే సమయం కూడా ఇవ్వకుండానే జేసీబీలతో దుకాణాలు నేలమట్టం చేయడం వల్ల వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి బింగి హరి కిరణ్ రెడ్డి మాట్లాడుతూ పెద్ద వ్యాపార సంస్థలు, రాజకీయ అండ ఉన్నవారి నిర్మాణాలు మాత్రం అలాగే కొనసాగుతుండటం అన్యాయమని వ్యాపారులు ఆరోపిస్తున్నారనీ పేదలకు ఒక నిబంధన.. పెద్దలకు మరొకటి" అన్నట్టుగా అధికారుల వ్యవహారం ఉందని వైయస్సార్సీపీ హరి కిరణ్ రెడ్డి ప్రశ్నించారు. గుడిసెల తొలగింపుతో వీధుల్లోకి కుటుంబాలు మిథిలాపురి వుడా కాలనీ, ఈఎస్ఐ ఆసుపత్రి పరిసరాల్లో అధికారులు 58 దుకాణాలను తొలగించారు. వీటిలో 56 దుకాణాలు ట్రాఫిక్‌కు ఇబ్బంది కలిగించనివే అయినప్పటికీ, సిబ్బంది బలవంతంగా ఖాళీ చేయించారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఫ్రిడ్జ్‌లు, జిరాక్స్ యంత్రాలు, ఇతర పరికరాల కోసం లక్షలు వెచ్చించిన చిన్న వ్యాపారులు ఇప్పుడు వాటిని ఎక్కడ ఉంచాలో తెలియక తికమకపడుతున్నారు. అంతేకాక, కాలువ వెనుక పేదల గుడిసెలను కూడా ధ్వంసం చేయడం వల్ల కుటుంబాలు రోడ్డుపాలయ్యాయి. మరోవైపు క్రేన్ ఆపరేటర్లు బడ్డీ తొలగింపుకు గాను ఒక్కొక్కరికి రూ.3 వేల వసూలు చేయడం మరింత ఆగ్రహానికి దారి తీసింది. వివక్షతతో నిండిన జీవీఎంసీ చర్యలు. తగరపువలసలో తోపుడు బండ్లు, చిన్న షాపులు తొలగించగా, పెద్ద దుకాణాలపై మాత్రం అధికారులు సడలింపు ఇచ్చారు. డ్రైనేజీలను ఆక్రమించి నిర్మాణాలు పెట్టుకున్న వారిని మాత్రం కేవలం బుజ్జగించడమే తప్ప ఎలాంటి కఠిన చర్యలు తీసుకోకపోవడం ఆరోపణలకు బలం చేకూరుస్తోందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో హిట్లర్ పాలన పోషిస్తున్నారని, పేదల జీవనోపాధిని దెబ్బతీస్తున్నారని ఆరోపించారు. భవిష్యత్తులో ఇదే పరిణామం జరిగినట్లయితే టి డి పి కి ఉనికి కూడా లేకుండా పోతుందని హరి కిరణ్ రెడ్డి అన్నారు.

## ఆనందపురం టిడిపి మండల పార్టీ అధ్యక్షుడుగా తాట్రాజు .అప్పారావు

**ఆనందపురం, సెప్టెంబర్ 21, మేజర్‌న్యూస్:** ఆనందపురం మండలం తెలుగుదేశం పార్టీ మండల కమిటీని భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు నివాసంలో కమిటీని నియమించారు అందులో అధ్యక్షులుగా తాట్రాజు. అప్పారావు, ఉపాధ్యక్షులుగా సూరాల. వరప్రసాద్, ప్రధాన కార్యదర్శి లోడగల వెంకట్రావు, ఆర్గనైజింగ్ సెక్రెటరీ సాడి ముత్యాల రెడ్డి ,ఎర్ర పైడిరాజు, రేగా నీ ఆదినారాయణ, కార్యదర్శులుగా మరిపల్లి ప్రసాద్ రావు, ఇల్లి పిల్లి. సన్యాసిరావు, నిమ్మల అప్పలరాజు, ట్రెజరర్ లంక రమణ, కమిటీ సభ్యులుగా నియమించారు.






## పోలీస్ స్టేషన్ పరిధిలో ఫ్లై యాష్ లారీలు తనిఖీ



**పరవాడ , సెప్టెంబర్ 21, మేజర్‌న్యూస్:** ఎన్టిపిసి సింహాద్రి నుండి ఫ్లేయాష్ తీసుకెళుతున్న లారీలను సిఐ ఆర్. మల్లికార్జునరావు ఆధ్వర్యంలో ఆదివారం తనిఖీలు నిర్వహించారు. గత కొంతకాలంగా సరైన రక్షణ చర్యలు తీసుకోకుండా ఫ్లయాష్ ను ఎన్‌టిపిసి డైక్ నుండి కలపాక మీదుగా దేశపాత్రుణిపాలెం వైపు వచ్చే లారీలు ఇష్టం వచ్చినట్లు లారీ బయట భాగంలో శుభ్రపరచకుండా ప్రయాణించడంతో రహదారి అంతట ఫ్లేయాష్ తో నిండిపోయి ప్రయాణికులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని . ఇకపై ఫ్లేయష్ లారీలు శుభ్రం చేయకుండా బయటకు రాకూడదని ఆంక్షలు విధించారు. ఈ సందర్భంగా డ్రైవర్లకు లారీలు యాష్ లీకేజ్ లేకుండా నడపవలసిందిగా, సరైన విధంగా తార్పాలిన్ కట్టుకోవలసిందిగా, లోడ్ బాడీ వరకే మాత్రమే ఉంచి అధిక ఎత్తులో లోడ్ పెట్టరాదని, అలాగే ఓవర్‌లోడ్ చేయరాదని కఠినంగా హెచ్చరికలు జారీ చేశారు.తనిఖీలలో కొన్ని ట్రక్కులలో సైడ్స్ వద్ద ఫ్లై యాష్ అంటుకొని రవాణా సమయంలో కింద పడిపోతూ రోడ్డు మీద ప్రమాదాలకు కారణం అవుతున్నట్లు గుర్తించారు.అలాగే కొన్ని సందర్భాల్లో డ్రైవర్లు పూర్తిగా తడిగా ఉన్న యాష్‌ను లోడ్ చేసుకుని రవాణా చేస్తుండడంతో దారిలో లీక్ అవుతూ కింద పడిపోవడం ద్వారా కూడా ప్రమాదాలు జరుగుతున్నాయి.తనిఖీ సమయంలో నిబంధనలు ఉల్లంఘించిన కొంతమంది డ్రైవర్లపై జరిమానాలు విధించారు. అలాగే కొంతమంది ఫ్లై యాష్ లారీ డ్రైవర్లు రాత్రిపూట దేశపాత్రుణిపాలెం నుండి ఫ్లై యాష్ రహదారి కాకుండా గోర్లివానిపాలెం-పరవాడ మార్గం ద్వారా లంకెలపాలెం వైపు వెళ్తున్నారని గమనించామని ఇకపై ఇలాంటి మార్గాల ద్వారా వెళ్లరాదని, ఎవరైనా ఉల్లంఘిస్తే వారి మీద కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.ప్రమాదనివారణ, ప్రజల ఆరోగ్యం మరియు పర్యావరణ రక్షణ దృష్ట్యా భవిష్యత్తులో ఇలాంటి తనిఖీలు నిరంతరం మరియు మరింత తీవ్రంగా కొనసాగించబడతాయని తెలిపారు.

## వాహన మిత్ర పథకంలో లబ్ధికి 458 దరఖాస్తులు

**ఎండిఓ మహేష్**



**రావికమతం, సెప్టెంబర్ 21 ,మేజర్‌న్యూస్:** మండలంలో వాహన మిత్ర పథకం లబ్ధి పొందేందుకు 458 దరఖాస్తు చేసుకున్నారని ఎండిఓ ఓ మహేష్ ఆదివారం తెలిపారు. ఈ దరఖాస్తులకు సంబంధించి క్షేత్రస్థాయిలో పర్యటించి దరఖాసుదారుల స్థితి, వాహనాలు పరిస్థితి, డాక్యుమెంట్లు పరిశీలించి నా అనంతరం 423 దరఖాస్తులను తదుపరి చర్యలకు జిల్లా కలెక్టర్ కు పంపేమని చెప్పారు. ఇంకను 35 మంది దరఖాస్తులు నిబంధనలో పేర్కొన్న డాక్యుమెంట్లు సమర్పించలేదని వివరించారు వీరు సోమవారం నాటికి సంబంధిత డాక్యుమెంట్లను సమర్పించాలని తెలిపారు.

# రాత్రులు సమయములో తం□స్తున్న మట్టి మాఫియా

**-లారీలను అడ్డుకున్న గ్రామస్తులు మహిళలు యువకులు**

**-ఇప్పటికైనా సంబంధించిన అధికారులు చూసి చూడనట్టు కాకుండా జరిగిందానిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు**

**-ఇంతటి ఘోరమైన మాఫియాను ఇదివరకు ఎప్పుడూ చూడలేదని అడ్డుకుంటే మీ సంగతి తేలుస్తాం అంటూ భయప్రాంతాలకు గురిచేస్తున్న కూటమి నాయకుడు**





**అచ్యుతాపురం, సెప్టెంబర్ 21, మేజర్‌న్యూస్:** అచ్చుతాపురం మండలం ఎర్రవరం గ్రామంలో రెచ్చిపోతున్న గ్రావెల్ మట్టి మాఫియా గ్రామస్తులకు భయ ప్రాంతాలకు గురిచేసి రాత్రులు అచ్చన్న చెరువులో కూటమి నాయకులు అండదండలతో మట్టి తోవ్వుతున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు నాయకులు లక్షల్లో ముడుపులు తీసుకుని గ్రామంలో ఉన్న చెరువును నాయకులందరూ ఏకమై ప్రభుత్వం ఆస్తులను ఎలా అమ్మేస్తారని అంటున్నారు అక్రమంగా తరలిస్తున్న మట్టి లారీలను గ్రామస్తులు ఏకమై ఆపితే కొంతమంది జనసేన నాయకులు ఫోన్ చేసి మీ అంత చూస్తాం అని గ్రామస్తులను యువకులను పై ప్రాంతాలకు గురి చేస్తున్నారని యువకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు మా గ్రామస్తులు అమ్మే ఉంటే మీకు పర్మిషన్ ఉండుంటే పగలు తోలకుండా రాత్రులు దొంగ చాటున తోలవలసిన అవసరం ఏముందని గ్రామ యువకులు నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు గ్రామస్తులు ఎంత చెప్పినా గ్రామ నాయకులు అమ్ముడుపోవడంతో ఇక తేలేదు లేదని గ్రామ యువకులు మహిళలు ఆదివారం రాత్రి దొంగ చోటుగా తోలుతున్న మట్టి లారీలను ఆపి అడ్డంగా నిలుచున్నారు కానీ సంబంధించిన అధికారులు మాత్రం ఎవరు బయటకు రాలేదు ముడుపులు తీసుకోవడంతో అధికారులు ఎవరూ స్పందించలేదని గ్రామస్తులు అధికారులపై నిప్పులు చల రేగారు ఇంతటితో ఆక్కుంటా ఎర్రవరం గ్రామానికి సంబంధించిన జనసైనికులు ఎందుకు ఆపారంటూ గ్రామ యువకులపై తిరుగుబాటు చేశారు రాత్రి రెండు గంటల సమయంలో గొడవ విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ ఇరువర్గాలను సర్దుబాటు చేసి ఎటువంటి గొడవలు లేకుండా లారీలను బయట పంపించారు. ఇకనుండి మన చెరువు నుండి ఒక్క పిడికూడు మట్టి కూడా బయటికి వెళ్ళదని గ్రామ సర్పంచ్ గ్రామస్తులకు యువకులకు హామీ ఇచ్చారు చెరువులో ఉన్న రెండు మిషన్లను సోమవారం తీసుకెళ్లిపోతారని హామీ ఇచ్చారు కానీ మట్టి మాఫియా అక్కడి నుండి మిషన్ తీసుకొని వెళ్లకపోవడం విశేషం మరల సోమవారం సాయంత్రం గ్రామ యువకులు అందరూ వెళ్లి చెరువులో చూడగా మిషన్లు మాత్రం అక్కడే ఉన్నాయని ఇంకా తీయలేదని మిషన్ లో చెరువులో నుంచి తీసుకెళ్లి పోవాలని మరల మట్టి తరలిస్తే ఊరుకునేది లేదని గ్రామ యువకులు ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఈ మట్టి మాఫియా పై చర్యలు తీసుకుని వారిపై నిబంధన ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నారు. మా గ్రామ ప్రకృతిని కాపాడండి అధికారులు అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## పరిశ్రమల కోసం భూమి కోల్పోయిన కుటుంబం నుండి ఒక్కరికి ఉద్యోగం ఇవ్వాలి

**– ప్రభుత్వాన్ని కోరిన ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ**



**అనకాపల్లి ప్రతినిధి,సెప్టెంబర్21, మేజర్‌న్యూస్:** పరిశ్రమలు, ప్రభుత్వ అవసరాల కోసం భూములు ఇచ్చి సర్వం కోల్పోయిన భూ యజమానులు ఎవరైతే ఉన్నారో వారు ఉపాధి లేక పూర్తిగా నష్టపోతున్నారని అసెంబ్లీలో ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. కొట్లాది రూపాయలు భూమి ధరలు పెరుగుతున్నప్పటికీ కనీసం భూమి కోల్పోయిన రైతులకు ఒక ఉద్యోగం కూడా పరిశ్రమ యాజమాన్యాలు ఇవ్వకపోవడం దురదృష్టకరమని ఎమ్మెల్యే కొణతాల శాసనసభ లో ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు. భూములు కోల్పోయిన నిర్వాసితులకు ఆయా పరిశ్రమల్లో కనీసం అటెండర్ ఉద్యోగం కూడా లేదు అన్నారు. ఈ పరిస్థితి నుండి సవరించి ఒక నిర్దిష్టమైన విధి విధానాలు అవసరం అన్నారు. భూమి కోల్పోయిన కుటుంబానికి ఒక ఉద్యోగం తప్పనిసరి ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సుమారు 20 నుంచి 50 వేల ఎకరాలు పరిశ్రమలు తీసుకున్నప్పటికీ ఎటువంటి నిర్మాణం చేపట్టలేదని ఇటువంటివారిపై పరిశ్రమ విధివిధానాలను అమలు చేసి చర్యలు తీసుకోవాలన్నారు. దీనిపై మంత్రి టీజీ భరత్ వివరణ ఇచ్చారు. పరిశ్రమకు ఇచ్చేటప్పుడు డి పి ఆర్ విధానం ప్రకారం ఎవరైతే నిర్మాణం చేపట్టలేదో పరిశీలించి వారికి ఇచ్చిన అగ్రిమెంట్ ప్రకారం నిర్మాణం చేపట్టిన పక్షంలో వారికి నోటీస్ పంపి వెనక్కి తీసుకునే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. పరిశ్రమంలో ఉద్యోగాలు కల్పించేందుకు పరిశ్రమల ద్వారానే ఆయా ప్రాంతంలో స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాల ఏర్పాటు చేసి,శిక్షణ కల్పించి ఉద్యోగులు కల్పించే విధంగా చర్యలు తీసుకుంటామని వివరించారు. తమ తరఫున అసెంబ్లీలో మాట్లాడి తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చిన సందర్భంగా ఎమ్మెల్యే కొణతాల కు రుణపడి ఉంటామని పలువురు భూనిర్వాసితులు అంటున్నారు.

# జీకే వీధి ఎంపీడీవో ఆఫీస్ కంప్యూటర్ ఆపరేటర్ ఆత్మహత్య



**నర్సీపట్నం, సెప్టెంబర్ 21, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం బీసీ కాలనీలో నివాసం ఉంటున్న గోసారెడ్డి సత్యసాయి, తండ్రి తిరుపతిరావు, 35 సం. లు, కాపు, పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్ కాంట్రాక్ట్ బేస్ కంప్యూటర్ ఆపరేటర్ జీకే వీధి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పనిచేస్తున్న సత్య సాయి 2019 వ సంవత్సరంలో నర్సీపట్నం ఎస్సీ కాలనీకి చెందిన గామాల దివ్య అనే ఆమెను ప్రేమ వివాహం చేసుకొని అప్పటినుండి తన భార్య నాలుగు సంవత్సరాల కుమార్తెతో నివాసం ఉంటూ నిన్న తేదీ 20.9.25 న తన భార్య ఉదయం వాడపల్లి వెంకటేశ్వర స్వామి గుడికి వెళ్ళిన సమయంలో వారి పాపను తన అత్తగారికి అప్పగించి ఇంట్లో ఫ్యాన్కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని కుటుంబ సభ్యులు అందించిన వివరాల ప్రకారం నర్సీపట్నం సర్కిల్ ఇన్స్పెక్టర. గోవిందరావు తెలిపారు.. సత్య సాయి ప్రేమ వివాహం చేసుకున్నాడని తన తల్లిదండ్రులు అంగీకరించక, వారికి దూరంగా ఉండడం వలన మనస్తాపంతో గాని మరి ఏదైనా కారణాల వల్ల గాని అతను చనిపోయి ఉండవచ్చును అని నర్సీపట్నం టౌన్ ఇన్స్పెక్టర్ గోవిందరావు ఆదేశాల మేరకు ఎస్సై రమేష్ కేసు నమోదు చేసి దర్యాప్తులో భాగంగా మృతదేహమును పోస్టుమార్టం అనంతరంవారి కుటుంబ సభ్యులకు మృతదేహాన్ని అప్పగించారు. వారి స్నేహితులు అందించిన సమాచారం మేరకు మృతుడు సాయి చాలీచాలని జీతంతో కుటుంబ పోషణ ఇబ్బంది మారిందని అందువల్లనే ఆత్మహత్య చేసుకుని ఉంటాడని స్నేహితులు తెలిపారు.




## పెదమానాపురం బస్స్ స్టాప్ వరకు విద్యుత్ దీపాలు



**దత్తిరాజేరు (మేజర్ న్యూస్) :** మండలంలో పెదమానాపురంలో పోలీస్ స్టేషన్ వద్ద ఇటీవల ఆర్టీసీ అధికారులు ఏర్పాటు చేసిన బస్ స్టాప్ నుండి గ్రామం వరకు విద్యుత్ దీపాలను గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేయడం జరిగింది.

రాత్రి వేళల్లో కారు చీకటిగా ఉండడంతో గ్రామస్తులకు రాకపోకలకు అసౌకర్యానికి గుర్రై ప్రజలు ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో సర్వీస్ రోడ్డు గుండా విద్యుత్ దీపాలను ఏర్పాటు ఏర్పాటు చేశారు. దీంతో గ్రామ ప్రజలు హర్ష వ్యక్తం చేస్తున్నారు.

# గురజాడ భావాలు నిత్యనూతనం

### – మంత్రి కొండపల్లి శ్రీనివాస్ – ఘనంగా మహాకవి 163వ జయంతి



**విజయనగరం, సెప్టెంబరు 21, మేజర్ న్యూస్ :** మహాకవి గురజాడ అప్పారావు భావాలు, రచనలు నిత్య నూతనమని రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్నారై వ్యవహారాల శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్ కొనియాడారు. నవ యుగ వైతాళికుడు గురజాడ అప్పారావు 163వ జయంతి ఉత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా పట్టణంలోని గురజాడ స్వగృహంలోని చిత్రపటానికి, విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సత్య జంక్షన్ సమీపంలోని గురజాడ విగ్రహం వరకు ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు గురజాడ దేశభక్తి గేయాలను ఆలపించారు. జంక్షన్లోని గురజాడ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన జయంతి సభలో మంత్రి శ్రీనివాస్ మాట్లాడుతూ, గురజాడ నిత్య స్మరణీయులని పేర్కొన్నారు. అందరికీ అర్థం అయ్యే వాడుక భాషలో చేసిన ఆయన రచనలు కలకాలం నిలిచిఉంటాయని అన్నారు. వందేళ్ల క్రితమే గొప్ప ముందుచూపుతో మహాకవి రచనలు చేశారని, ఆయన ఆశయాలు నేటికీ స్ఫూర్తి దాయకమని పేర్కొన్నారు. దేశ ప్రధాని మోది సైతం గురజాడ రచనలనుంచి స్ఫూర్తి పొందారని, ఆయన రాసిన దేశభక్తి గేయాన్ని ప్రస్తావించిన విషయాన్ని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు. గురజాడ జయంతిని రాష్ట్ర ఉత్సవంగా నిర్వహించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. ఆయన జీవిత చరిత్ర, దేశభక్తి గేయాలను పాఠ్యాంశాలుగా చేర్చాలని సూచించారు. గురజాడ గొప్పదనాన్ని నేటి తరానికి తెలియజేసేందుకు ప్రతీ పాఠశాలలో ఆయన చిత్రపటాన్ని ఉంచేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గురజాడ స్వగృహం ప్రక్కనున్న స్థలాన్నిఅభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి చెప్పారు. జిల్లా కలెక్టర్ ఎస్.రామ సుందర్ రెడ్డి మాట్లాడుతూ, గురజాడ గొప్ప సంఘ సంస్కర్త అని అన్నారు. తెలుగు భాష నిలిచి ఉన్నంత వరకు గురజాడ రచనలు నిలిచి ఉంటాయని అన్నారు. ఆయన కన్యాశుల్కంలో సృష్టించిన గిరీశం, మధురవాణి, రామప్పపంతులు లాంటి పాత్రలు ఇప్పుడు కూడా మన కళ్లముందే కదలాడుతున్నాయని చెప్పారు. గురజాడ రాసిన దేశమును ప్రేమించుమన్నా... దేశభక్తి గేయం మనందరికీ ఆదర్శమని, దేశం పట్ల పౌరుల బాధ్యతను గుర్తు చేస్తుందని పేర్కొన్నారు. ప్రపంచంలోని విభిన్న సాహిత్యాలను అధ్యయనం చేసిన గురజాడ, తెలుగు జాతికి అపూర్వ రచనలను అందించారని కలెక్టర్ కొనియాడారు. ఎంపి కలిశెట్టి అప్పల నాయుడు మాట్లాడుతూ, ఎన్ని తరాలు మారినా గురజాడ రచనలు సజీవంగా నిలిచే ఉంటాయని అన్నారు. ఆయన దేశభక్తి గేయం భావితరాలకు స్ఫూర్తి దాయకమన్నారు. గురజాడ భావాలు, ఆలోచనలు, ఆశయాలు భావితరాలకు అందించడానికి కృషి చేయాలని కోరారు. గురజాడ స్వగృహం అభివృద్ధికి ఎంపి ల్యాడ్స్ నుంచి రూ.10 లక్షలు కేటాయిస్తున్నట్లు కలిశెట్టి ప్రకటించారు. తూర్పుకాపు కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ పాలవలస యశస్వి, లోక్‌సత్తా రాష్ట్ర అధ్యక్షులు భీశెట్టి బాబ్జీ, గురజాడ సాంస్కృతిక సమాఖ్య అధ్యక్షులు డాక్టర్ వెంకటేశ్వర్రావు, జాయింట్ కలెక్టర్ ఎస్.సేధుమాధవన్, డిఆర్ఓ శ్రీనివాస మూర్తి, ఆర్‌డిఓ డి.కీర్తి కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నేటి నుంచి శరన్నవరాత్రుల ఉత్సవాలు



**విజయనగరం కార్పొరేషన్ సెప్టెంబర్ 21: మేజర్ న్యూస్ :** విజయనగరం మయూరి జంక్షన్‌లో వేంచేసిన శ్రీ విజయ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో శరన్నవరాత్రుల( దసరా) ఉత్సవాలు ప్రారంభమవుతాయని ఆలయ నిర్వాహకులు సిడగం రమణ కుమారి దంపతులు తెలిపారు. ఈ సందర్భంగా దసరా ఉత్సవాల వాల్ పోస్టర్లను ఆవిష్కరిం చారు. భక్తులు విచ్చేసి అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని విజ్ఞప్తి చేశారు.

## డ్రోన్ సాంకేతికతతో పిచికారి- రైతులకు సమయం ఖర్చు ఆదా



**బొబ్బిలి, సెప్టెంబర్ 21 (మేజర్ న్యూస్) :** బొబ్బిలి మండలం గొల్లపెల్లి యూనిట్ ఎం.బూర్జవలస గ్రామంలో శని వారం డ్రోన్ సాంకేతికతతో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఎంటి శ్రీను, ఎల్ వన్ పి సూర్యలక్ష్మి ఆధ్వర్యంలో పలు పత్రద్రావణమును పిచికారికార్యక్రమం నిర్వహించారు. రైతులు పొలంలో మొదటిసారిగా ఆధునిక విధానంతో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పిచికారి చేయడం జరిగింది.డ్రోన్ ద్వారా పిచికారి చేయడం వలన రైతులకు సమయం, ఖర్చు గణనీయంగా ఆదా అవుతుంది. తక్కువ సమయంలో ఎక్కువ విస్తీర్ణంలో సమానంగా ద్రావణం పిచికారి చేయవచ్చు. ఈ విధానం వలన రైతుల శారీరక శ్రమ తగ్గి, పంట ఉత్పాదకత పెరగడానికి తోడ్పడుతుందని వారు రైతులకు అవగాహన కల్పించారుప్రకృతి వ్యవసాయ సిబ్బంది అగ్రికల్చరల్ వి ఏ ఏ రేణుక ఎం.టి.శ్రీను ఎల్.వన్. పి సూర్యలక్ష్మి పాల్గొన్నారు.

## నవయువ వైతాళికుడు గురజాడ అప్పారావు



**విజయనగరం కార్పొరేషన్ సెప్టెంబర్ 21 : మేజర్ న్యూస్ :** తరాలు మారినా, యుగాలు మారినా నవయువ వైతాళికుడిగా గురజాడ వెంకట అప్పారావు చరిత్ర పుటల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని ప్రముఖ గేయ రచయిత విజయనగరం నగర పాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య అన్నారు. గురజాడ అప్పారావు జయంతిని పురస్కరించుకుని ఆయన స్వగృహంలో విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ నల్లనయ్య మాట్లాడుతూ వందేళ్ల పూర్వమే గొప్ప స్ఫూర్తితో, ముందు చూపుతో మహాకవి గురజాడ తరతరాలుగా నిలిచిపోయే విధంగా రచనలు చేశారని చెప్పారు. అభ్యుదయ భావజాలం కలిగిన గురజాడ అప్పారావును నేటితరం యువత ఆదర్శంగా తీసుకోవాలని ఆయన కోరారు.

# కౌంటర్ మీద కౌంటర్

### – ఎమ్మెల్యే వర్సెస్ సర్పంచ్.. – భోగాపురం సర్వసభ్య సమావేశంలో ఊహించని పరిణామాలు





**భోగాపురం, సెప్టెంబర్ 21: మేజర్ న్యూస్ :** సజావుగా సాగుతున్న భోగాపురం సర్వసభ్య సమావేశంలో ఒక్కసారిగా ఊహించని పరిణామాలు.. కౌంటర్ మీద కౌంటర్లు.. ఒకరి మీద ఒకరు విసుర్లు.. ఇదంతా ఎమ్మెల్యే వర్సెస్ సర్పంచి మధ్య జరిగిన సంభాషణలు. ఆదివారం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో పలు కీలక అంశాలపై ఎమ్మెల్యే లోకం నాగమాధవికి ముంజేరు సర్పంచ్ పూడి నూకరాజు మధ్య కొన్ని సంభాషణలు అక్కడ ఉన్న సభ్యులను సైతం ఆశ్చర్యానికి గురిచేశాయి. మండలంలోని ముంజేరు గ్రామంలో ఓ కాలువకు సంబంధించి నిర్మాణ జాప్యంపై గ్రామ సర్పంచు నూకరాజు ఎమ్మెల్యే ముందు ప్రస్తావించారు. నేను అభివృద్ధికి ఆటంకం కాలేదని కేవలం మీ వల్లే సమస్య ఎటూ తేలక ఉండిపోతుందని ఆమె అన్నారు. మీరు తక్షణమే కాలువ నిర్మాణానికి పంచాయతీ తీర్మానం ఇస్తే నేనే దగ్గరుండి కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభిస్తారని ఎమ్మెల్యే చెప్పారు. పంచాయతీలో నిధులు లేవని నిధులు లేకుండా నేనెలా తీర్మానం ఇవ్వగలనని సర్పంచి బదులిచ్చారు. ఇంటి పన్నుకు సంబంధించి మీ నుంచి రూ.24 లక్షలు కట్టాల్సి ఉన్నా ఇంతవరకు కట్టకపోవడం ఏమిటని.. అది కట్టినట్లయితే నేను తక్షణమే తీర్మాణం ఇస్తానంటూ సభాముఖంగా ఎమ్మెల్యేకు బదులిచ్చారు. ఏదో ఒక ఇష్యూ తీసుకొచ్చి కాలువ నిర్మాణం జరగకుండా చేస్తున్నారని, మీరు సర్పంచ్ గా ఉన్నంతవరకు గ్రామం అభివృద్ధి జరగదంటూ ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. మీరు ఇంటి పన్ను నిమిత్తం కట్టాల్సిన రూ.24 లక్షలు పంచాయతీకి కట్టకుండా ఇలా జాప్యం చేయడాన్ని ఏమంటారంటూ తిరిగి ఎమ్మెల్యేను సర్పంచ్ ఘాటుగా ప్రశ్నించారు. నిధులు ఉన్నప్పుడు కూడా కాలువ నిర్మాణం చేపట్టలేదని.. మీరు తీర్మానం ఇస్తే నేను కాలువ నిర్మాణాన్ని పూర్తిచేసి చూపిస్తానంటూ ఎమ్మెల్యే చెప్పడంతో.. పక్కనే ఉన్న ఎమ్మెల్సీ సురేష్ బాబు జోక్యం చేసుకొని సర్పంచిని కూర్చోమంటూ సమస్యకు పరిష్కారం తీసుకొద్దామంటూ చెప్పుకొచ్చారు. సమయానికి యూరియా అందకపోవడంపై పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు వ్యవసాయశాఖ ఏవో హైమావతిని ప్రశ్నించారు. మండలానికి మొదటి విడతలో వచ్చిన యూరియాను పూర్తిస్థాయిలో రైతులకు అందించామని, మరలా వచ్చినట్లయితే మిగిలిన రైతులకు అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఉప్పాడ అనుష రెడ్డి, వైస్ ఎంపీపీ రావాడ బాబు, పచ్చిపాల నాగలక్ష్మి, తాసిల్దార్ రవణమ్మ, ఎంపీడీవో గాయత్రి తదితర అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# ప్రపంచ శాంతి పరిరక్షణకు కృషి చేయాలి

## : ఇస్కఫ్ జిల్లా అధ్యక్షులు బి.వి.ఎస్.ఎన్.రాజు

**శ్రీకాకుళం, సెప్టెంబర్ 21, మేజర్‌న్యూస్:** ప్రపంచ శాంతి పరిరక్షణకు సమాజంలో ప్రతి ఒక్కరు కృషి చేయాలని భారత సాంస్కృతిక సహకార స్నేహ సంఘం శ్రీకాకుళం జిల్లా శాఖ అధ్యక్షులు బి.వి.ఎస్.ఎన్.రాజు పేర్కొన్నారు. ఆదివారం ప్రపంచం శాంతి దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రం లోని ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో ఓ ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో శాంతియుత పరిస్థితులను పెంపొందించే లక్ష్యంతో ప్రతియేటా సెప్టెంబర్ 21 అంతర్జాతీయ శాంతి దినోత్సవం గా నిర్వహిస్తారన్నారు. శాంతి మార్గం ద్వారానే దేశ ప్రగతి సాధ్యమని, శాంతి అంటే సంఘర్షణ లేకపోవడం మాత్రమే కాదని, పరస్పర అవగాహన, సహకార స్ఫూర్తితో విభేదాలను పరిష్కరించుకోవడం, మంచి భాగస్వామ్య ప్రక్రియలు, మొదలైనవన్నీ ఇందులో భాగమేనని ఆయన పేర్కొన్నారు. ప్రధానంగా ఇది హక్కులను పరిరక్షిస్తూ మానవ సంబంధాల బలోపేతంపై దృష్టి సారిస్తుందన్నారు. విద్య ద్వారా, హింస వల్ల కలిగే నష్టాలు గురించి ప్రజల్లో అవగాహన కల్పించడం, సామరస్యం, పరస్పర గౌరవం ఆవశ్యకతను ప్రజలకు తెలియజేయడం ఈరోజు ముఖ్య ఉద్దేశం అన్నారు. కార్యక్రమం ఇస్కఫ్ రాష్ట్ర శాఖ సభ్యులు



మల్లేశ్వరరావు, ఇస్కఫ్ జిల్లా శాఖ గౌరవ అధ్యక్షులు బుడుమూరు శ్రీరామమూర్తి, ఇందిరా ప్రసాద్, సీనియర్ పాత్రికేయులు జోగినాయుడు, స్టార్ వాకర్స్ క్లబ్, బాలల హక్కుల పరిరక్షణ వేదికల రాష్ట్ర అధ్యక్షులు గురుగుబెల్లి దామోదరరావు, జిల్లా శాఖ కన్వీనర్ బెందాలం వరలక్ష్మి లవ్‌ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమంలో ఇస్కఫ్ ఉపాధ్యక్షులు సీపాన రామారావు, జాయింట్ సెక్రెటరీ దిబ్బ ప్రసాదరావు, విశ్వశాంతి సంఘ సభ్యులు, స్టార్ వర్కర్స్ క్లబ్ శ్రీకాకుళం శాఖ సభ్యులు, గుప్త, యువ రచయితల వేదిక జిల్లా శాఖ కన్వీనర్ టి.ఎర్రమ్మ, బాడీ బిల్డింగ్ అసోసియేషన్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.




# “దగ్గర భూములకే దిక్కులేదు, దూరానికి నీరెప్పుడిస్తారు “

- ఎమ్మెల్యే గారు ! పారాపురం రిజర్వాయర్‌పై లిఫ్ట్ ఇరిగేషన్ పథకం నిర్మాణానికి కృషి చేయండి
- 14 గ్రామాలకు సాగునీరు అందించండి
- ఎమ్మెల్యే మామిడికి వైసీపీ నేతలు డిమాండ్



**కొత్తూరు, సెప్టెంబర్ 21, మేజర్‌న్యూస్:** కొత్తూరు మండలం పారాపురం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ పై ఎత్తిపోతల పథకం నిర్మించి 14గ్రామాలలో సుమారు 2500 ఎకరాలకు సాగు నీరు అందించాలని కోపరేటివ్ సొసైటీ మాజీ చైర్మన్ చింతాడ సూర్య నారాయణ తో పలువురు సర్పంచ్ లు, వైసీపీ నేతలు ఎమ్మెల్యే గోవిందరావు కు డిమాండ్ చేశారు. మెట్టూరులో ఆదివారం ఏర్పాటు చేసి మీడియా సమావేశం వారు మాట్లాడుతూ వంశధార రిజర్వాయర్ నుండి జిల్లాలోని శివారు గ్రామాలకు సాగు నీరు అందించాలని శాసన సభలో ప్రస్తావించడం పై వారు అభ్యంతరం వ్యక్తం చేశారు. పాతపట్నం నియోజకవర్గం లో గల సాగునీటి సమస్యలను పరిష్కారం చేయకుండా ఇతర నియోజక వర్గాల పై మాట్లాడడం విడ్డూరంగా ఉందని ఏద్దేవా చేశారు. పారాపురం రిజార్వాయర్ పై ఎత్తి పోతల పథకం నిర్మిస్తే కొత్తూరు , హిరమండలం మండలాల్లో పాడలి, తులగాం, దుగ్గుపురం ఇరపాడు మెట్టూరు, గులివిందల పేట కారిగూడ, లబ్బ ,అడవి కొత్తూరు ,ఇరపాడు గూడ, కృష్ణాపురం, గూన భద్ర , పారాపురం, తదితర గ్రామాల రైతులు అతి తక్కువ ధరకు వంశధార ప్రాజక్ట్ నిర్మాణానికి అతి తక్కువ ధరకు భూములిచ్చి సర్వస్వం కోల్పోయరని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పారాపురం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ పై ఎత్తి పోతల పథకం నిర్మిస్తే 14 గ్రామాలలో 2500 ఎకరాల విస్తీర్ణానికి సాగునీరు లభిస్తుందనివారు తెలిపారు. వైసీపీ ప్రభుత్వం హయాంలో పథకం నిర్మాణానికి నీటిపారుదల అధికార్లు ప్రతిపాదనలు రూపొందించి ప్రభుత్వానికి పంపించారని, వైసీపీ అధికారం లోనికి రాకపోవడం తో అవి నిలిచిపోయాయని అన్నారు. ఉట్టి కేగనమ్మ స్వర్గానికి వెళ్లినట్లు అన్న సామెత గా ఎమ్మెల్యే గోవిందరావు మాటలు ఉన్నాయని దుయ్యాబట్టారు. ఎమ్మెల్యే గారు శివారు గ్రామాల పాట ప్రక్కన పెట్టి పాతపట్నం నియోజకవర్గం రైతుల అభివృద్ధి కి కృషి చేయాండని అన్నారు. సమావేశంలో వైసీపీ నేత మాజీ కోపరేటివ్ సొసైటీ అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ, పంచాయితీ సర్పంచ్ లు యర్లంకి ధర్మరావు , పెదకోట సాదుబాబు, మాజీ సర్పంచ్ టి కృష్ణమోహన్, మురపాక శంకరరావు,యస్ వరహాలింగం తదితరులు పాల్గొన్నారు.

### మళ్లీ మొదలవుతున్న

# వ్యాపార కార్యకలాపాలు..



**నరసన్నపేట, సెప్టెంబర్ 21, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండల పరిధిలోని జాతీయ రహదారి ఫ్లై ఓవర్ల కింద సాగిస్తున్న వ్యాపార కార్యకలాపాలపై జాతీయ రహదారి భద్రత విభాగం ఆధ్వర్యంలో అధికారులు చర్యలు చేపట్టి ఫ్లైఓవర్ కింద వ్యాపారాలు నిర్వహిస్తున్నవారు ఖాళీ చేయాలని ఆదేశిస్తూ తొలగింపు కార్యక్రమాన్ని గత నెల రోజుల క్రితం నిర్వహించారు. దాంతో ఫ్లైఓవర్లు కింద భాగాన ఎటువంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా ఉండింది. గత కొద్ది రోజులుగా ఖాళీగా ఉన్న ఫ్లైఓవర్ బ్రిడ్జిల కింద మళ్లీ వ్యాపార కార్యకలాపాలు మొదలవుతున్నాయి. దీంతో ట్రాఫిక్ ఇబ్బందులు మొదటికొస్తాయని, అధికారులు, పోలీసులు పరిశీలించి చర్యలు చేపట్టాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# కోమర్తి రహదారిపై ప్రమాదం

## - ఇద్దరికీ గాయాలు.



**నరసన్నపేట, సెప్టెంబర్ 21 మేజర్ న్యూస్:** నరసన్నపేట మండలం కోమర్తి వద్ద ఆదివారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన వారిని శ్రీకాకుళం రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. వివరాల్లోకి వెళితే, నరసన్నపేట నుండి శ్రీకాకుళం వైపు, వెళుతున్న ద్విచక్ర వాహనాన్ని కారు ఢీకొనడంతో , ద్విచక్ర వాహనానం, లారీ వెనుక భాగంలోకి చొచ్చుకుపోవడంతో ప్రమాద సంభవించిందని స్థానికులు తెలియజేశారు. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనంపై ఉన్న ఇద్దరికి గాయాలు కావడంతో శ్రీకాకుళం రిమ్స్ ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం. పోలీసులు ఎటువంటి ధ్రువీకరణ చేయలేదు. కాగా గాయపడిన ద్విచక్ర వాహనదారులు పోలాకి మండలం తలసముద్రం గ్రామానికి చెందినవారిని విశ్వసినీ సమాచారం. పూర్తి వివరాలు తెలియవలసి ఉంది.

### కనపల అరవింద్‌ను సత్కరించిన

# మాజీ డిప్యూటీ సీఎం..



**నరసన్నపేట, సెప్టెంబర్ 21, మేజర్‌న్యూస్:** వైఎస్ఆర్సిపి అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్రెడ్డి ఆదేశాలతో రాష్ట్ర పార్టీ సోషల్ మీడియా జాయింట్ సెక్రటరీగా నియమితులైన కనపల అరవింద్ నాయుడును అభినందించారు. దుశ్శాలువలుతో సత్కరించిన మాజీ డిప్యూటీ సీఎం, జిల్లా పార్టీ అధ్యక్షులు ధర్మాన కృష్ణ దాస్ నరసన్నపేట ఎంపీపీ ఆరంగి మురళీధర్, మండల పార్టీ అధ్యక్షులు లుకలాపు రవికుమార్, పిఎసిఎస్ మాజీ చైర్మన్ సురంగి నర్సింగరావు, జిల్లా పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ బోర నర్సు నాయుడు, జిల్లా పార్టీ యువజన విభాగం కార్యదర్శి పాగోటి గోవిందరావు, మండల పార్టీ యువజన విభాగం అధ్యక్షులు బుద్దల రాజశేఖర్, కార్యదర్శులు మార్పు శేఖర్, పొట్నూరు పృథ్వి రాజ్, సర్పంచులు అల్లు అసిరినాయుడు, జిల్లా బూత్ కమిటీ అధ్యక్షులు దాము మన్మథ రావు, మాజీ సర్పంచ్ ముకళ్ళ సత్యం, కనపల సుధాకర్, కనపల శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ కార్యనిర్వాహాధికారిపై ఆర్‌డీవో ఆగ్రహం

## - ఆలయ పరిశుభ్రతపై అసంతృప్తి

**కోటబొమ్మాళి, సెప్టెంబర్ 21, మేజర్‌న్యూస్:** మంగళవారం నుండి స్థానిక కొత్తమ్మతల్లి ఉత్సవాలు మొదలవునుండడంతో ఆలయ పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచాలని పలు మార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని ఆలయ కార్యనిర్వాహాధికారి వాకచర్ల రాదాక్రిష్ణ పై టెక్కలి ఆర్‌డీవో ఎన్.కృష్ణమూర్తి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన టెక్కలి డీఎస్పీ లక్ష్మణరావుతో కలిసి ఉత్సవ ఏర్పాట్లును ఆదివారం పరిశీలించారు. ఉత్సవాలకు ఇంకా రెండు రోజులు ఉండడంతో ఆలయ ప్రాంగణంలో చెత్తాచెదరం కనిపించటంతో ఈవో పై ఆయన ఆగ్రహం వ్యక్తం చేస్తూ వచ్చిన ప్రతి సారి ఆలయ పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచాలని, పారిశుధ్య కార్మికులు ఉంచి నిత్యం పరిశుభ్రంగా ఉంచాలని పలుమార్లు చెప్పినా పట్టించుకోకుండా ఏదో సమాధానం చెబుతున్నారని ఆయన ఈవోపై



అసహనం వ్యక్తం చేశారు. వెంటనే టెక్కలి డీఎల్‌పీవోను పిలిపించి 10 మంది కార్మికులను నిత్యం ఆలయ పరిసర ప్రాంతాల్లో శుభ్రపరుచుతూ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం క్యూలైన్లు, క్రీడా మైదానం, వాహన పార్కింగ్ స్థలాలను పరిశీలించారు. ఈయనతో పాటు సిఐ శ్రీనివాసరావు, ఎస్ఐ. వి. సత్యన్నారాయణ, మండల పార్టీ అద్యక్షుడు బోయిన రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇది మంచి ప్రభుత్వం కాదు ? వంచించే ప్రభుత్వం

- చంద్రబాబుకు చిరు వ్యాపారులంటే అంత చులకనా ?
- ఇదేనా పేదలకు మీరిచ్చిన దసరా కానుక ?
- డిప్యూటీ సీఎం పవన్ అభిమానులకు పస్తులు? తన ఓజీ సినిమాకు ఆస్తులా ?
- చిరు వ్యాపారులకు జరిగిన అన్యాయంపై కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుంది ..
- విశాఖ లో చిరువ్యాపారుల దుకాణాలు తొలగింపుపై కూటమి ప్రభుత్వాన్ని నిలదీసిన విశాఖ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు వర్మ రాజు



**విశాఖ సిటీ, సెప్టెంబర్ 21, మేజర్‌న్యూస్:**విశాఖలో పలు చోట్ల చిరు వ్యాపారుల దుకాణాలు తొలగించడంతో ఉద్రిక్త వాతావరణం నెలకుంది..తమ పొట్ట కొట్టారంటూ చిరు వ్యాపారులు ఆందోళన చెందుతున్నారు.. మేమెలా బ్రతకాలి అంటూ అధికారులను నిలదీస్తున్నారు..దాబా గార్డెన్ దరి ఫుడ్ కోర్టు సందు పలు దుకాణాలను అలాగే విశాఖలో పలు చోట్ల ఎటువంటి ముందస్తు నోటీసులు జారీచేయకుండా తొలంగించారంటూ ఆవేదన చెందుతున్నారు..తమ బ్రతుకులు రోడ్డున పడ్డాయని వేదన చెందుతున్నారు.. ఈ నేపథ్యంలో చిరు వ్యాపారులకు మద్దతుగా కాంగ్రెస్ పార్టీ రంగంలోకి దిగుతుంది..జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు అడ్డాల వెంకట వర్మ రాజు నాయకత్వంలో కూటమి పార్టీ నియంతృత్వ పోకడలను అడ్డుకొని చిరు వ్యాపారులకు న్యాయం జరిగేలా పోరాటం చేయడానికి సిద్ధపడుతుంది..

రెక్కాడితే గానీ డొక్కాడని చిరు వ్యాపారుల బ్రతుకులపై ఉక్కు పాదం మోపింది కూటమి ప్రభుత్వం..చంద్రబాబును ఓటేసి గెలిపిస్తే ఇదేనా మీరిచ్చే బహుమానం ఇదేనా మీరిచ్చిన దసరా కానుక అంటూ వర్మ రాజు ఒక ప్రకటనలో కూటమి ప్రభుత్వాన్ని నిలదీశారు. ముందస్తు సమాచారం లేకుండా ఏకంగా జేసీబీ క్రేన్ల సహాయంతో ఉన్నపలానా వారి షాపులను ధ్వంసం చేసి వారి పొట్టన కొట్టడం మీకు న్యాయమా అంటూ ప్రశ్నించారు...నోటిలో మాటలేని వారు ఏమి చేయలేని నిరుపేదలు అని మీరు అనుకుంటే వారి పక్షాన మేము నిలబడి పోరాటం చేస్తాం. ఇది " మంచి ప్రభుత్వం కాదు పేదలను వేధించే ప్రభుత్వం " అంటూ వర్మ రాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. జనసేన నాయకుడు డిప్యూటీ సీఎం పవన్ కు ఈ పేదల గోడు పట్టదా ? అభిమానికి పస్తులు మీ ఓజీ సినిమాకు ఆస్తులా ? మీకు మీ సినిమా గోల తప్ప జనాల గోడు పట్టదా ? కూటమిని గెలిపించిన వారి పీకల మీద కాలు పెట్టడం సరైందేనా? మీ వల్ల సుమారు 50000 కుటుంబాలు రోడ్డున పడ్డాయని చిరు వ్యాపారులను ఆర్థికంగా ఇబ్బందులకు గురి చేయడం మీ ప్రభుత్వం చేసిన మంచి ఇదేనా? ఒక వైపు మీ సూపర్ సిక్స్ సూపర్ ఫ్లాప్..అది చాలదు అన్నట్టు ఇలా పేద బ్రతుకుల తో ఆడుకోవడం మీకు అలవాటుగా మారిందని దుయ్యబట్టారు.

ఇకనైనా చిరు వ్యాపారులకు న్యాయం చేయాలని, వారికి ప్రత్యామ్నాయ మార్గాలను చూపాలని డిమాండ్ చేశారు.. లేనట్లయితే కాంగ్రెస్ పార్టీ వారి పక్షాన పోరాటం చేస్తుందని చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరించారు..

## సుందరీకరణ పనులు వేగవంతం చేయండి

### - జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్



**(మేజర్ న్యూస్, సిటీ బ్యూరో)**

నగరంలో చేపడుతున్న సుందరీ కరణ పనులను వేగవంతం చేయాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఆదివారం ఆయన జీవీఎంసీ 5వ జోన్ పరిధిలోని తాటి చెట్ల పాలెం నుండి రైల్వే ఫంక్షన్ హాల్ జంక్షన్ వరకు చేపడుతున్న సెంటర్ మీడియన్ సుందరీకరణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ నగరంలో చేపడుతున్న సెంటర్ మీడియన్ సుందరీకరణ పనులు వేగవంతం చేయాలని పర్యవేక్షక ఇంజనీరు సంపత్ కుమార్ ను ఆదేశించారు. తాటిచెట్లపాలెం నుండి రైల్వే ఫంక్షన్ హాల్ వరకు సుమారు రూ . 38 లక్షలు జీవీఎంసీ నిధులతో చేపడుతున్న సెంటర్ మీడియన్ సుందరీకరణ పనులు త్వరతగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ మార్గం గుండా ఎంతోమంది ప్రముఖులు వస్తారని తెలిపారు. సోమ, మంగళవారాలలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతోపాటు రాష్ట్ర మంత్రులు ,ఇతర ప్రముఖులు ఈ మార్గంలో 28వ జాతీయ ఈ – గవర్నెన్స్ సదస్సు కు వస్తున్నందున రెండు రోజులు పాటు పనులు నిలుపుదల చేయాలని, తదుపరి బుధవారం నుండి పనులు వేగవంతం చేసి పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ భరణి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి విలువిద్య పోటీలకు

# గుడిలోవ విద్యార్థి ఎంపిక



**ఆనందపురం, సెప్టెంబర్ 21, మేజర్‌న్యూస్:** విశాఖపట్నం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అరకు వ్యాలీ స్పోర్ట్స్ స్కూల్ వేదికగా జరిగిన 14 సంవత్సరాల బాలురు, బాలికల విభాగాల విలువిద్య ఎంపిక పోటీలలో గుడిలోవ విజ్ఞాన విహార పాఠశాల 8వ తరగతి విద్యార్థిని కె. జోషిత రాష్ట్రస్థాయి ఎస్.జి.ఎఫ్ పోటీలకు ఎంపికైంది. ఈ సందర్భంగా విజ్ఞాన విహార కమిటీ సభ్యులు బాలి రవి, సైక్రెనిక్ ప్రముఖ డి.వి.ఎల్. సావిత్రి, గుడిలోవ సమితి ప్రధాన ఆచార్యులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆమెను అభినందించారు. రాష్ట్రస్థాయిలోనూ విజయాలు సాధించి జాతీయ స్థాయికి దూసుకెళ్లాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

## రాష్ట ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శిగా

## గూడపాటి విక్టర్



**ఆరిలోవ, సెప్టెంబర్ 21, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్సిపి అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు విశాఖ తూర్పు ఆరిలోవ ప్రాంతానికి చెందిన గూడపాటి విక్టర్ ను వైసీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి నియమించారు. ఈ సందర్భంగా విక్టర్ మాట్లాడుతూ పార్టీకి చేసిన సేవలను గుర్తించి తమపై నమ్మకంతో పార్టీ రాష్ట్ర పదవిని ఇచ్చిందని ఇప్పటినుంచి పార్టీ బలోపేతానికి అందరని కలుపుకొని తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ పదవి రావడానికి సహకరించిన మాజీ మంత్రి గుడివాడ అమర నాథ్, జిల్లా పార్టీ అధ్యక్షులు కేకే రాజు, విశాఖ తూర్పు సమన్వయకర్త మొల్లి అప్పారావు కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

## అమనాం గ్రామ తెదేపా అధ్యక్షులు శివకుమార్



**భీమిలి రూరల్, సెప్టెంబర్ 21, మేజర్‌న్యూస్:** వయసులో చిన్నవాడయినా పెద్దల మనసు గెలుచుకున్నాడు. అతి చిన్న వయసులో ఆ గ్రామానికి టీడీపీ పార్టీ అధ్యక్ష పగ్గాలు చేపట్టాడు.భీమిలి మండలం లోనే అమనాం రాజకీయాలు ప్రత్యేకం. అలాంటి గ్రామంలో చిన్ననాటి నుండి తన చేతిలో ఉన్న విద్యను గ్రామ సేవకై వినియోగించి గ్రామస్తుల దీవెనలు అందుకున్నాడు. విద్యాభ్యాసంలో వ్యాధి నిర్ధారణ పరీక్షల విభాగంలో పట్టభద్రుడయ్యాడు. ఏళ్లుగా సేవలు అందిస్తున్నాడు. ఎంతోమందికి ఈ పరీక్షల ద్వారా ప్రాణాపాయ ముప్పును ముందస్తుగానే నిర్ధారించి తన కుటుంబ సభ్యుల వలె ప్రేమాభిమానాలు చూపించాడు.ఆ సేవలే నేడు పార్టీ గ్రామ అధ్యక్ష బాధ్యతలు చేపట్టే దిశగా నడిపించాయి. అమనాం గ్రామ తెలుగుదేశం పార్టీ నూతన గ్రామ అధ్యక్షులు ఆదివారం కంబపు శివకుమార్ పేరు ను అధిష్ఠానం ప్రకటించటం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. విశాఖలోని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు నివాసంలో కంబపు శివకుమార్, జనరల్ సెక్రటరి దంతలూరి రవిబాబు ల కార్యవర్గాన్ని అభినందించి బాధ్యతలను అప్పగించారు. ఉపాధ్యక్షులుగా బార రాంబాబు,ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా జీరు అప్పల రెడ్డి, కొయ్య విశ్వనాథ రెడ్డి,గొర్లె నరసింహులు, కార్యదర్శిగా కర్రి నరసింగరావు, పిట్ట నర్సింగరావు, చుక్క సూరిబాబు. కోశాధికారిగా దాసరి సూరిబాబు లను నియమిం చారు. వీరికి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు శాలువాతో సత్కారించి శుభాకాంక్షలు తెలిపారు. మాజీ సర్పంచ్, తెదేపా సీనియర్ నాయకులు దంతులూరి నృసింహ సత్యనారాయణ రాజు తదితరులు పాల్గొన్నారు.

## భీమిలి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా సరగడ అప్పారావు



**భీమిలి, సెప్టెంబర్ 21, మేజర్‌న్యూస్:** భీమునిపట్నం రూరల్ మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా చిప్పాడ గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సరగడ అప్పారావును స్థానిక శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు నియమించారు తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికల్లో భాగంగా కార్యకర్తల అభిప్రాయములును ఐ వి ఆర్ ఎస్ సర్వే ద్వారా సేకరించి భీమిలి రూరల్ మండలంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సరగడ అప్పారావును ఎంపిక చేయడం జరిగింది మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా ఎన్నికైన సరగడ అప్పారావును మరియు మండల పార్టీ కమిటీ సభ్యులను కూడా భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు సాలువ తో సత్కరించి అభినందించారు. సరగడ అప్పారావు గతంలో చిప్పాడ గ్రామ సర్పంచ్ మరియు ఎంపీటీసీగా రెండు పర్యాయములు అలాగే భీమిలి మండలం జడ్పిటిసి గాను మరియు భీమిలి మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షులుగా గతంలో మూడు పర్యాయాలు పనిచేసి ఉన్నారు. ఈ సందర్భంగా సరగడ అప్పారావు మాట్లాడుతూ భీమిలి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా నన్ను ఎంపిక చేసిన భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుకు కృతజ్ఞతలు తెలియజేశారు రాబోయే రోజుల్లో భీమిలి రూరల్ మండలం లో గల అన్ని గ్రామపంచాయతీలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తో కలిసి పార్టీ అభివృద్ధి కోసం పనిచేస్తాము అని తెలిపారు ఈ కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చిక్కాల విజయబాబు భీమిలి జడ్పిటిసి గాడు వెంటప్పుడు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దంతులూరి నరసింహమూర్తి రాజు మజ్జివలస పిఎస్ అధ్యక్షులు గుడ్డాల ఎల్లయ్య,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గాడు తాతినాయుడు భీమిలి రూరల్ మండలం గ్రామ సర్పంచులు ఎంపీటీసీలు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీఐటీయూ ఆధ్వర్యంలో కొమ్మాదిలో చిరు వర్తకులు నిరసన

### రేపు చిరు వర్తకులు బందుకు పిలుపు



మధురవాడ, సెప్టెంబర్ 21, మేజర్‌న్యూస్: మా బ్రతుకులను రోడ్ల పాలు చేస్తున్నారు. ఇది న్యాయంగా ఉందా అని మున్సిపల్ కమిషనర్ కేతన్ గార్గ్ ను చిల్లర వర్తకులు,తోపుడు బండ్ల కార్మికులు ప్రశ్నించారు. ఆదివారం కొమ్మాది ప్రాంతంలో చిల్లర వర్తకులు,వివిధ వృత్తి దారులు తమకు జరిగిన నష్టానికి తలుచుకుంటూ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం చలో మున్సిపల్ ప్రధాన కార్యాలయం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ప్రచార ఆటో జాతా ను నిర్వహించారు. ఈ సందర్భంగా కొమ్మాది మాస్టర్ ప్లాన్ రోడ్డు లో నిరసన తెలియ జేశారు. ఈ సందర్భంగా సి ఐ టీ యు నాయకులు డీ అప్పలరాజు పీ రాజు కుమార్ మాట్లాడుతూ పేదలమైన మన బ్రతుకులకు మరింత దిగజార్చేందుకు కూటమి ప్రభుత్వం, మున్సిపల్ కమిషనర్ కంకణం కట్టుకున్నారని అన్నారు. సామాన్య ప్రజల జీవితాలతో చెలగాటం ఆడేవాళ్లకు భవిష్యత్తులో మనుగడ ఉండదని హెచ్చరించారు. చలో మున్సిపల్ కమిషనర్ కార్యాలయం కార్యక్రమంలో చిరు వర్తకులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కే సురేష్,పీ అజయ్, జీ గోపి,కే శ్రీలక్ష్మి,ఎస్ కే శైల భాను, ఎన్ నవీన్,పీ వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# స్పా ముసుగులో వ్యభిచారాలు..!

### మొదటిపేజీ తరువాయి

స్పా నిర్వాహకులు నిన్నమొన్నటి వరకు సాగించిన తీరు.ఇలాంటి కేంద్రాలపై కూడా పోలీసులు నిఘా పెట్టి దాడులు చేస్తున్న నేపథ్యంలో నిర్వాహకులు రూట్ మార్చారు. అనుమానం రాకుండా వారం పది రోజులకో ప్రాంతాన్ని ఎంచుకుని అక్కడి హోటళ్లు, సర్వీస్ అపార్టుమెంట్లలో సెంటర్లు నిర్వహిస్తున్నారు.

స్పా ముసుగులో జరుగుతున్న అసాంఘిక కార్యకలాపాలపై విశాఖ టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. స్పా ముసుగులో ఢిల్లీ సహా నార్త్ ఇండియన్ యువతులతో వ్యభిచారం నిర్వహిస్తున్నట్లు వచ్చిన సమాచారంపై పోలీసులు దాడులకు ఉపక్రమించారు. సీఐ భాస్కరరావు ఆధ్వర్యంలో ఎస్ఐ భరత్ తన సిబ్బందితో పాత గాజువాక డైమండ్ స్పా లో థాయ్ స్పా సెంటర్‌పై ఆదివారం రాత్రి ఆకస్మిక దాడులకు ఉపక్రమించారు. ముగ్గురు విక్టిమ్స్ బలవంతంగా వ్యభిచారం చేస్తున్నట్లు టాస్క్‌ఫోర్స్ పోలీసులు సమాచారం తో దాడులు నిర్వహించారు ఇద్దరు విటులు మరో ఇద్దరు నిర్వాహకుల ను అదుపులోకి తీసుకుని గాజువాక పోలీస్ స్టేషన్‌కు తరలించారు.డైమండ్ స్పా సెంటర్ యజమాని ప్రస్తుతం పరారీ లో ఉండడంతో గాలింపు చర్యలు చేపట్టారు. దీనిపై కేసు నమోదు చేసినట్టు టాస్క్ ఫోర్స్ సీఐ భాస్కరరావు,ఎస్ఐ భరత్ తెలిపారు.

**అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా మసాజ్ సెంటర్లు..**

మారుతున్న కాలాన్ని బట్టి విలాసవంతమైన జీవితానికి శ్రీమంతులు, యువత అలవాటు పడ్డారు. ఆంధ్రప్రదేశ్ లో స్మార్ట్ సిటీ గా అభివృద్ధి చెందుతున్న విశాఖ నగరంలో కూడా మసాజ్ కేంద్రాలు పుట్టగొడుగుల్లా వెలిసాయి. కొన్ని మసాజ్ సెంటర్లలో కస్టమర్లకు మసాజ్ మాత్రమే చేస్తున్నారు. కొన్ని మసాజ్ సెంటర్లలో అనైతిక కార్యకలాపాలు జరుగుతున్నాయని చాలా కాలంగా పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్నాయి. అయితే ఇంతకాలం కొందరు పోలీసు అధికారులు చూసిచూడనట్లు వదిలేశారని, కొందరు పోలీసులు మసాజ్ సెంటర్ ల నిర్వాహకుల దగ్గర మామూలు వసూలు చేసి వదిలేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. కొన్ని మసాజ్ సెంటర్లలో మాదకద్రవ్యాలు, అమ్మాయిల అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయని ఆరోపణలు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విశాఖలోని కొన్ని మసాజ్ సెంటర్లపై ఫిర్యాదులు ఎక్కువ అయ్యాయి.

**అనుమతి లేకుండా స్పా, మసాజ్ సెంటర్ల నిర్వహణ..**

విశాఖ నగరంలో అనుమతి లేకుండా స్పా, మసాజ్ సెంటర్ల నిర్వహణ కొనసాగుతుందని పలువురు ఆరోపిస్తున్నారు. ఇటీవల కాలంలో అనేకసార్లు స్పా సెంటర్ల పై దాడులు చేసిన పరిస్థితి యధావిధిగా ఉందని చెబుతున్నారు. అయినా వారి తీరుమారడం లేదని పేర్కొంటున్నారు.

ఆయా స్పా అలాగే మసాజ్ సెంటర్లలో గుట్టు చప్పుడుగా వ్యభిచారం అర్ధరాత్రి వరకు నిర్వహిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.

మసాజ్ పేరుతో అసాంఘిక కార్యకలాపాలు మరింత ఎక్కువయ్యాయి. సీపీ ఉక్కుపాదంతో మొదలైన స్పా సెంటర్ల బాగోతాలు పై వెలుగులోకి తెస్తున్న షరా మామూలే మారిపోయాయి. కొన్ని సెంటర్లు కు ముందస్తు గానే సమాచారం అందిస్తున్నారని ఆరోపణలు కూడా ఉన్నాయి. లగ్జరీ గా తయారు చేసి చీకటి గదుల్లో చేస్తున్న పనులు ఎవరికి కనిపించడం లేదని అంటున్నారు. అనేక స్పా సెంటర్ల కు అనుమతి లేకుండా ఉన్నాయని, అలాగే భారీగా జీఎస్టీ ఎగవేత చేస్తున్నారని ఆరోపిస్తున్నారు.

**వాట్సాప్ కాల్ ద్వారా వల వేసి..**

గతంలో తమ వద్దకు వచ్చిన విటుల నంబర్లను నిర్వాహకులు సేకరించారు. ఆ నంబర్లకు వాట్సాప్ కాల్ ద్వారా సంప్రదిస్తున్నారు. వారికి సంబంధిత హోటల్ లోకేషన్ వాట్సాప్లోనే పంపుతున్నారు. నగదు స్కానర్ ద్వారా స్వీకరిస్తున్నారు. హోటల్లో స్పా కోసం నాలుగు గదులు బుక్ చేస్తున్నారు. ఒక గదిలో యువతులు ఉంటున్నారు. విటులకు వేరే గది నెంబరు చెప్పి పంపుతున్నారు. అక్కడికి యువతి వెళ్లేలా ఏర్పాటు చేసుకున్నారు.

# జాతీయ సదస్సును విజయవంతం చేయండి

### – జాయింట్ సెక్రటరీ సరితా చౌహాన్




విశాఖ సిటీ, సెప్టెంబర్ 21, మేజర్‌న్యూస్: అధికారులంతా సమన్వయంతో పని చేసి ఈ-గవర్నెన్స్ 28వ జాతీయ సదస్సును విజయవంతం చేయాలని జాయింట్ సెక్రటరీ సరితా చౌహాన్, రాష్ట్ర ఐటీ సెక్రటరీ కాటమనేని భాస్కర్ నిర్దేశించారు. కలెక్టరేట్ మీటింగు హాలులో ఆదివారం ఉదయం జిల్లా యంత్రాంగంతో సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్ ఇతర అధికారులతో కలిసి సమీక్ష చేశారు. సోమ, మంగళవారాల్లో నగరంలో ఉన్న స్థానిక నోవాటెల్ హోటల్లో జరగనున్న సదస్సు నిర్వహణ, ఇతర ఏర్పాట్లపై కేంద్ర, రాష్ట్ర, జిల్లా అధికారులతో సుదీర్ఘంగా సమీక్షించారు. ఎక్కడా ఎలాంటి లోపాలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, కార్యక్రమ నిర్వహణలో ప్రణాళికాయుతంగా వ్యవహరించాలని సూచించారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ సులభంగా ఉండేందుకు గాను అధిక సంఖ్యలో కౌంటర్లు పెట్టాలని, ప్రత్యేక వెబ్ లింక్ ఓపెన్ చేసి ఆన్లైన్లో కూడా ప్రతి ఒక్కరూ రిజిస్టర్ చేసుకునేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. కేంద్ర, రాష్ట్ర ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేయాలని, ప్రతి విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

కంట్రోల్ రూమ్ లో ఉండే వారు అన్ని విషయాలపై అవగాహన కలిగి ఉండాలని, ఎవరేం అడిగినా సమాచారం ఇచ్చేలా సన్నద్ధంగా ఉండాలని చెప్పారు. లైజన్ అధికారులు అప్రమత్తంగా ఉంటూ ఎయిర్ పోర్టు, రైల్వే స్టేషన్ నుంచి వచ్చే అతిథులను ప్రధాన వేదికకు తీసుకురావాలని, వారికి కావాల్సిన సహాయ, సహకారాలు అందించాలని పేర్కొన్నారు. విశాఖలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ-గవర్నెన్స్ జాతీయ సదస్సు విజయవంతానికి ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా కృషి చేయాలని, వారికి అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు. సదస్సులో రాజకీయ, అధికార ప్రముఖులు భాగస్వామ్యం కానున్నారని తెలిపారు.

# పిఏసిఎస్ ఛైర్మన్‌గా గోపాల కృష్ణ వర్మ



తగరపువలస, సెప్టెంబర్ 21, మేజర్‌న్యూస్: భీమిలి మండల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పిఏసిఎస్) ఛైర్మన్ గా కూటమి ప్రభుత్వం బలపరిచిన వ్యక్తి పూసపాటి. గోపాల కృష్ణ వర్మ ( చంటి రాజు ) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈయన స్వస్థలం తాళ్లవలస పంచాయతీ రాజులు తాళ్లవలస గ్రామం. గతంలో పంచాయితీ సర్పంచ్ గా గోపాలకృష్ణ వర్మ పనిచేశారు.

# చిట్టివలస జ్యూట్ మిల్లో INTUC నాయకులు కార్మికుల సమావేశం



తగరపువలస, సెప్టెంబర్ 21, మేజర్‌న్యూస్: ఆదివారం చిట్టివలస జ్యూట్ మిల్లో నాయకులు కార్మికుల సమావేశం... అధ్యక్షులు కాకర్లపూడి వరహాలరాజు అధ్యక్షతన జరిగింది... ఈ సమావేశం లో జ్యూట్ మిల్ యజమాని ప్రతినిధి లలిత్ మోహన్,ప్రధాన కార్యదర్శి చిల్ల వెంకటరమణ,వర్కింగ్ ప్రెసిడెంట్ జీరు వెంకటరెడ్డి,కొయ్య సురుగురువులు,నరగడ శ్రీరామ్ మూర్తి,నరగడ సూరిబాబాబు, ఆర్.నర్సమ్మ,కొయ్య అప్పల చిట్టి,బొడ్డు నర్సింగరావు, పోలిపల్లి ప్రకాష్,తదితర నాయకులు కార్మికులు పాల్గొన్నారు.

# ప్రమాదంలో గాయపడ్డ మహిళ మృతి..



నరసన్నపేట, సెప్టెంబర్ 21, మేజర్‌న్యూస్: నరసన్నపేట మండలం దేశవానిపేట వద్ద గత బుధవారం ఆటో బోల్తా పడి గాయపడిన పోలాకి మండలం చీడివలస గ్రామానికి చెందిన కాళ్ల జ్యోతి (37) జేమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శనివారం మరణించారు. ఆదివారం పోస్టుమార్టం అనంతరము కుటుంబ సభ్యులకు అప్పగించారు. భర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మండల టిడిపి అధ్యక్షుడిగా కోరాడ రమణ ఏకగ్రీవం



పద్మనాభం,సెప్టెంబర్ 21,మేజర్‌న్యూస్: పద్మనాభం మండలం టిడిపి మండల అధ్యక్షునిగా వరుసగా మూడోసారి కోరాడ రమణ ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. స్థానిక ఎమ్మెల్యే గంటా శ్రీనివాస రావు ఆధ్వర్యంలో జరిగిన మండల కమిటీ ఎన్నికలో మండలంలో ఉన్న టిడిపి నాయకులు అందరూ మరో మారు కోరాడ రమణకు మద్దతు తెలపగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. టీడీపీ మండల ఉపాధ్యక్షుడిగా సబ్బవరపు రాము, ప్రధాన కార్యదర్శిగా ఆవాల గంగరాజు, కార్యనిర్వాహక కార్యదర్శులుగా కరిమిరెడ్డి లక్ష్మి, సుంకర పైడి నాయుడు, పైల శ్రీనివాసరావు, కార్యదర్శులుగా కోరుకొండ కృష్ణప్పుడు, మహంతి అప్పల రమణ, పోలిపల్లి మోహన్, కోశాధికారిగా గెద్ద ప్రసాద్ రావు లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కోరాడ రమణ మాట్లాడుతూ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు నా మీద నమ్మకం ఉంచి మరొకసారి నాకు మండల అధ్యక్షునిగా అవకాశం ఇచ్చినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని, అలాగే మండలంలో ఉన్న నాయకులు నాపై నమ్మకం ఉంచి నన్ను మరలా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు పార్టీకి నా వంతు కృషి చేస్తానని, పార్టీని మరింత బలోపేతం చేస్తానని కోరాడ రమణ తెలియజేశారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పార్టీకోసం నిలబడిన వారికి పార్టీలో గుర్తింపు దొరుకుతుందని ఆయన తెలిపారు. కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా, 24 గంటలు అందుబాటులో ఉంటానని కోరాడ రమణ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని టిడిపి నాయకులు, అభిమానులు, పార్టీ శ్రేణులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## విజయవాడ కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్న విప్ తోయక జగదీశ్వరి

గుమ్మలక్ష్మీపురం, సెప్టెంబర్ 21 (మేజర్ న్యూస్) : అసెంబ్లీ సమావేశాల్లో పాల్గొన డానికి అమరావతి వెల్లిన ప్రభుత్వ విప్ మరియు కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి ఆదివారం విజయవాడలో కొలువైన కోరికలు తీర్చే కలపవల్లి కనకదుర్గ అమ్మ వారిని కుటుంబ సమేతంగా దర్శించు కున్నారు. నియోజకవర్గంలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, అలాగే ప్రతి ఒక్కరికి అష్టైశ్వర్యాలు కలిగేలా దీవించాలని కనకదుర్గ అమ్మవారిని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.



# కోరిన కోర్కెలు తీర్చే శ్రీ కోట దుర్గ తల్లి

## – నేడు అమ్మవారి నిజరూప దర్శనం – నేటి నుండి పాలకొండలో దసరా ఉత్సవాలు





**పాలకొండ, మేజర్ న్యూస్ :** రాజుల ఇల వేల్పుగా పూజలందుకుని కోటలో కొలువుదీరిన కోట దుర్గమ్మ రాజులు అంతరించి కోట శిథిలం కావడంతో ప్రజలందరికీ కోట దుర్గమ్మగా దర్శనమిస్తూ ఉత్తరాంధ్రా దైవంగా వెలుగొంది భక్తుల కోర్కెలను తీరుస్తూ దిన దినాభివద్ధి చెందుతున్న పాలకొండ కోట దుర్గమ్మ శరన్నవరాత్రి ఉత్సవాలు ఈనెల 22వ తేదీ నుండి అక్టోబర్ 2 వ తేదీ వరకు అతి వైభవంగా జరిపించడానికి దేవాదాయ శాఖాధికారులు భారీ ఏర్పాట్లు చేపట్టారు. ఉత్తరాంధ్రా ఆరాధ్యదైవంగా పేరొంది పాలకొండ పట్టణంలో వెలసి భక్తులు కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారంగా భక్తుల మొదలు ఆలకించే కల్పవల్లి శ్రీ కోట దుర్గమ్మ తల్లి మహిమ గల తల్లి. మాతలకు మాత మా అమ్మ దుర్గమ్మ పాలకొండ పట్టణం నడిబొడ్డులో కోట దుర్గగా వెలసి నిత్య పూజలందుకుంటూ తన బిడ్డలయిన భక్తులను కంటికి రెప్పలా నిత్యం కాపాడుతూ వారికి ఆయురారోగ్యాలతో పాటు ధన కనక వస్తువులను ప్రసాదిస్తూ నిత్యం ఆనందంగా ఉండేలా దీవిస్తుంది. పట్టణంలో నాలుగు తోవల మధ్య కోటి సూర్య కాంతులతో అనంత కోటి చందమామల చలువ శ్రీలతో ప్రజలకు అందుబాటులో ఉంటూ పాలకొండ కోట దుర్గమ్మగా పేరు గాంచింది. ఆ తల్లి చరిత్ర చదివినా, విన్నా సత్సంతానం, సమస్త సంపదలతో పాటు మానసిక శాంతి చేకూరుతుందని ఇక్కడ భక్తుల ప్రగాఢ విశ్వాసం.. సింహాసనంపై ఎనిమిది చేతులు ఉన్న శ్రీ కోట దుర్గమ్మ నిజ రూప దర్శనం. ఏడాదికొకసారి మాత్రమే నవరాత్రి ఉత్సవాలకు ముహూర్తపు రాట వేసిన రోజున గురువారం కొన్ని గంటలు మాత్రమే లభిస్తుంది. ఈ రోజు నుండి నవరాత్రులలో అమ్మవారికి భక్తులు ప్రత్యేక కుంకుమ పూజలు విజయ దశమి వరకు కొనసాగుతాయి. ఈ ఏడాది అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాలు ఈనెల 22 సోమవారం నుండి అక్టోబర్ 2వ తేదీ గురు వారం వరకు ఘనంగా కన్నుల పండవుగా నిర్వహించేందుకు దేవాదాయ శాఖాధికారులు, గ్రామ పెద్దలు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందుకు స్థానిక పోలీస్ యంత్రాంగంకు సహకారం అందిస్తున్నారు. భక్తుల పాలిట కొంగు బంగారమైన శ్రీకోట దుర్గమ్మ తల్లి చరిత్రలో రాజుల ఇలవేల్పుగా పూజలందుకున్న నేడు ఉత్తరాంధ్రా ప్రజల పాలిట ఇష్టదైవంగా మారింది. అమ్మవారికి దివ్యజ్యోతులు వెలిగించడం, సంబరాలు జరపడం ఇక్కడ గ్రామీణ సంస్కృతిలో భాగమైంది. నవరాత్రులు. ప్రారంభమైన నాటి నుండి ప్రతీ రోజు వేలాది మంది భక్తులు అమ్మవారికి సంబరాలు చేయడం పరిపాటిగా మారింది. నవరాత్రుల ముగింపు రోజున విజయదశమి రోజున భక్తులందరూ ఆనందంగా విజయులుగా ఉండాలని పట్టణ పురవీధులలో ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. విజయ దశమి కావడంతో ప్రతీ ఒక్కరు తమ యొక్క వాహనాలకు, తమకు జీవనాధారమైన వత్తులకు ప్రత్యేక పూజలు జరిపి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఆరోజు తిరువీధిలో ఏర్పాటు చేసిన బళ్ల వేషాలలో వివిధ కళారూపాలకు రంగ స్థల నటులకు ఈ వేదిక లభించడం తమ అదష్టంగా భావిస్తున్నారు. ఆరోజు వివిధ జానపద బళ్ల వేషాలతో పాటు సాముగరిడీలు, జమీందారిని జ్ఞాపకం చేసుకుని సవర నత్యాలు కూడా ఉంటాయి. ఆ రోజు అమ్మవారి తిరువీధిని తిలకించడానికి ఆంధ్రా, ఒడిషా రాష్ట్రాల ప్రజలే కాకుండా విదేశాలలో సైతం స్థిరపడిన తెలుగువారు సైతం విచ్చేస్తారు. తొలిరోజే నిజ రూపదర్శనం : దేవీ నవరాత్రి ఉత్సవాలకు ముహూర్తపు రాట వేసిన తొలి రోజైన సోమవారం (సెప్టెంబర్ 22) నాడు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు అమ్మవారి నిజరూప దర్శనం ఏడాదికొకసారి మాత్రమే లభిస్తుంది. ఇందు కోసం డివిజన్లో మండలాల్లోని భక్తులు అమ్మవారి నిజ రూప దర్శనాన్ని వీక్షించడానికి అధిక సంఖ్యలో వస్తారు. ఇందుకు తగ్గట్టుగా భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు ఆలయ కార్యనిర్వాహానాధికారి వి. వి. సూర్యనారాయణ తెలిపారు. నిజరూప దర్శనం రోజున అక్కడ పలు స్వచ్ఛంద సేవకులతో పాటు సత్యసాయి భక్తులు సేవలను అందించేందుకు సిద్ధంగా ఉన్నారు. అలాగే భక్తుల అవసరమైన మౌళిక సదుపాయాలతో పాటు దాహార్తిని తీర్చుకొనుటకు మినరల్ వాటర్ ప్యాకెట్లను కొందరు భక్తులు సరఫరా చేస్తారు. అయితే అమ్మవారి నిజరూప దర్శనం రోజున మాత్రం ఎటువంటి ఘటాలు, సంబరాలు నిర్వహించరాదని.. దేవాదాయ శాఖ భక్తులను సూచించింది. నవరాత్రులకు భారీ ఏర్పాట్లు... గట్టి పోలీస్ బందోబస్తు : అమ్మవారి దసరా ఉత్సవాలలో భాగంగా భారీ ఏర్పాట్లను దేవాదాయ శాఖ చేసింది. అమ్మవారి దర్శనంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక క్యూ లైన్లు కూడా ఏర్పాటు చేశారు. అలాగే ముఖ్య అతిధులు, ప్రముఖులు ప్రత్యేక దర్శనానికి కూడా చర్యలు తీసుకున్నారు. అలాగే ఈ నవరాత్రిలో భాగంగా ప్రతీ రోజు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకున్నారు. ఈ శరన్నవరాత్రి వేడుకలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా డిఎస్పీ రాంబాబు ఆధ్వర్యంలో సర్కిల్ ఇన్ స్పెక్టర్ ప్రసాదరావు , ఎస్ఐ ప్రయెగా మూర్తి తన సిబ్బందితో పూర్తి బందోబస్తును ఏర్పాటు చేసి ఏర్పాట్లపై ఎప్పటికప్పుడు దేవాదాయాధికారులతో సమీక్షిస్తున్నారు. అలాగే ఈ వేడుకలలో పలు స్వచ్ఛంద సంస్థలతో పాటు ఎన్ఎస్ఎస్ విద్యార్థులు కూడా భక్తులకు తమ సేవలనందించుటకు సిద్ధమయ్యారు. భక్తుల పాలిట కల్పవల్లి నీలమమ్మ తల్లి, పురటాల పోలమ్మలు: దసరా శరన్నవరాత్రుల సందర్భంగా పట్టణంలో దశాబ్దాల చరిత్ర ఉన్న నీలమ్మ తల్లి, పురటాల పాలమ్మ ఉత్సవాలను ఘనంగా జరుపుకోవడం పట్టణ ప్రజల ఆనవాయితీ, నీలమ్మ కాలనీలో వేంచేసి యున్న నీలమ్మ తల్లి భక్తుల కోర్కెలు.. తీర్చే కల్పవల్లిగా పేరు పొంది దసరా ఉత్సవాలకు సిద్ధం చేశారు. అక్కడి నిర్వాహకులు, అలాగే స్థానిక నాగవంశపు వీధి కూడలిలో వేంచేసి యున్న పురటాల పోలమ్మ ఉత్సవాలను ఈ దసరా నవరాత్రులలో అక్కడ ఉన్న ప్రజలు ఘనంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఉత్తరాంధ్రా ఆరాధ్య దైవమైన శ్రీ కోట దుర్గమ్మ దసరా నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా పట్టణంలో వేంచేసియున్న నీలమ్మ తల్లి, పురటాల పోలమ్మ దేవతలను పూజించడం పూర్వీకుల నుండి వస్తున్న ఆచారమని ఇక్కడ ప్రజలలో ప్రగాఢ నమ్మకం ఉంది. పట్టణంలో ఎటువంటి శుభ కార్యాలు చేపట్టినా ఈ అమ్మవార్లను పూజించకుండా ఏ ఒక్క పని తలపెట్టరు. నిత్యం తమను కాపాడి ప్రజలలో అమిత భక్తి భావాలను కల్పించిన ఈ ముగ్గురు అమ్మలను ఈ దసరా వేడుకలలో పూజిస్తే సకల ఐశ్వర్యాలు సిద్ధిస్తూ ప్రతీ ఒక్కరు సుఖ సంతోషాలతో ఉండాలని ప్రతీ ఒక్కరు కోరుకుంటుంటారు.

## మన్యం జిల్లాలో దాగి ఉన్న పర్యాటక ప్రదేశాలపై రీల్స్ తయారీ పోటీ



**పాలకొండ, సెప్టెంబర్ 21, మేజర్ న్యూస్ :** ప్రకృతి సోయగాలకు, సుందరమైన ప్రాంతాలకు, జలపాతాలకు మన్యం జిల్లా నెలవని పాలకొండ సబ్ కలెక్టర్ పవర్ స్వప్నిల్ జగన్నాథ్ పేర్కొన్నారు. ఇంతటి ప్రాధాన్యత సంతరించుకున్న ప్రాంతంలో పర్యాటకంగా అభివృద్ధి చెందటానికి అవకాశాలు ఉన్న జలపాతాలు, వ్యూ పాయింట్స్ ఇతర సుందర చారిత్రాత్మక ఆసక్తికర ప్రదేశాల పై 60 సెకండ్స్ నిడివి గల ప్రాంతాలు, చారిత్రక ప్రదేశాలు, కట్టడాలతో పాటు సుందరమైన ప్రాంతాలను వీడియోలను తీసి ఈ నెల 30వ తేదీలోగా %manyampublicity@gmail.com% వెబ్ సైట్ కి పంపాలని సబ్ కలెక్టర్ కోరారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. పర్యాటక ప్రదేశాలను అద్భుతంగా, ప్రతీ ఫ్రేమ్ లోనూ పర్యాటక రంగం అభివృద్ధి చెందేలా, గిరిజన ప్రాంత ప్రగతి ప్రస్ఫుటించేలా ఉండాలని సబ్ కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ ప్రాంతంలో గల పర్యాటక రంగ ప్రాంతాలు, ప్రదేశాలు, చారిత్రక కట్టడాలు, దేవాలయాలతో పాటు జిల్లా చరిత్రపై చిత్రీకరించిన వీడియోలలో ఉత్తమ వీడియోలకు దసరా ఉత్సవాల సందర్భంగా బహుమతులను అందజేయడం జరుగుతుందని అన్నారు. ప్రథమ బహుమతిగా రూ. 5వేలు, ద్వితీయ బహుమతిగా రూ. 3వేలు, తృతీయ బహుమతికి రూ. 2వేలు చొప్పున నగదును అందజేస్తామని సబ్ కలెక్టర్ ఆ ప్రకటనలో వివరించారు.

## నేడు తహసిల్దార్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

### మండల తహసిల్దార్ పి బాల వెల్లడి – ప్రజలు తమ సమస్యలపై వినతులు అందజేయాలి



**గరుగుబిల్లి, సెప్టెంబర్ 21, మేజర్ న్యూస్ :** మండల తహసిల్దార్ కార్యా లయంలో సోమవారం ప్రజా సమస్య లు పరిష్కారం వేదిక కార్యక్రమము ను నిర్వహించడం జరుగుతుందని ఈమేరకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమమును ప్రజలు సద్వి నియోగం చేసుకోవాలని మండల తహసీల్దార్ పి బాల తెలిపారు. ఈ మేరకు ఆదివారం స్థానిక విలేకరుల తో మాట్లాడారు. ప్రతి సోమవారం మండల తహసిల్దార్ కార్యాలయం లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమమును నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈమేరకు ఆయా గ్రామాలకు చెందిన ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోరుతూ అర్జీలను అందజేయాలని తెలిపారు. ప్రజల సమస్యలు తెలియజేసిన సమస్యలను ఆయా శాఖలకు సంబంధించిన ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించేందుకు తగు చర్యలు చేపట్టనున్నామని మండల తహసి ల్దార్ పి బాల పేర్కొన్నారు.

# స్థానిక గ్రంథాలయంలో గురజాడ163 వ జయంతి వేడుకలు

**తెర్లాం, సెప్టెంబర్ 21 మేజర్ న్యూస్ :** స్థానిక గ్రంథాలయంలో గురజాడ అప్పారావు 16 3 వ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా గ్రంథాలయ అధికారి సిహెచ్ కృష్ణమూర్తి గురజాడ అప్పారావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రముఖ కవి రచయిత సంఘసంస్కర్త మన జిల్లా వాసి గురజాడ అప్పారావు మహోన్నతమైన వ్యక్తిగా కొనియాడారు. దేశమంటే మట్టికాదోయ్.. దేశమంటే మనుషులోయో అన్న గీతాలు ప్రపంచానికే తెలియజేశారు. ఆయన కవితలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ఈయన రచించిన కన్యాశులకం నాటకం ప్రపంచవ్యాప్తంగా విరాజిల్లుందని చెప్పడంలో ఏమాత్రం సందేహం లేదు .అందులో గిరీశం పాత్ర సమాజానికి పనికివచ్చే విధంగా నీతిని బోధించే దిశగా ఉందనీ ఆయన అభివర్ణించారు. తెలుగు సాహిత్యానికే వన్నెతెచ్చిన మహాకవి గురజాడ అనే ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయనతోపాటు పాఠకులు విద్యార్థులు పిల్లలు తదితరులు ఉన్నారు.



## బాడంగి గ్రంథాలయంలో గురజాడ వెంకట అప్పారావు జయంతి వేడుకలు

**బాడంగి, సెప్టెంబర్ 21 (మేజర్ న్యూస్) :** విజయనగరం జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యం లోని బాడంగి గ్రంథాలయంలో ప్రముఖ అభ్యుదయ కవి గురజాడ వెంకట అప్పారావు గారి 163వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి ఆర్. దుర్గాప్రసాద్, ప్రధానోపాధ్యాయులు వై. రవి బాబు ఆధ్వర్యంలో సత్యం మాస్టర్ గురజాడ చిత్ర పటానికి పూలమాలలు వేసి, దీపప్రజ్వలన చేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ "దేశమును ప్రేమించుమన్నా, మంచి అన్నది పెంచుమన్నా అని పిలుపునిచ్చిన గురజాడ అప్పారావు తెలుగు సాహిత్యానికి కొత్త దారులు చూపిన మహాకవి" అని తెలిపారు. ఆయన రచించిన కన్యాశుల్కము నాటకం సాహితీ లోకంలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించిందని, గిరీశం, మధురవాణి వంటి పాత్రలు ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయాయని గుర్తు చేశారు. గురజాడ వాడుక భాషలో రచనలు చేసి సామాజిక మార్పుకు కృషి చేశారని, "అభ్యుదయ కవితా పితామహుడు", కవి శేఖర బిరుదులు పొందారని తెలిపారు. ఆయన జీవితం, సాహిత్యం అందరికీ ఆదర్శమని అన్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు పెద్దలు, పాఠకులు, యువత, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



## గురజాడ స్వగృహాన్ని పరిరక్షించాలి

**ఆయన సాహిత్యం భవిష్యత్ తరాలకు అందించాలి**

**రాష్ట్ర ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ డాక్టర్ డివిజి శంకరరావు**




**విజయ నగరం కార్పొరేషన్, సెప్టెం బర్ 21: మేజర్ న్యూస్ :** ఒట్టి మాటలు కట్టిపెట్టి గట్టి మేల్ తల పెట్టవోయ్ అంటూ దిశా నిర్దేశం చేసిన మహాకవి గురజాడ స్వగృహాన్ని పరిరక్షించాలని, ఆయన సాహిత్యం భవిష్యత్ తరాలకు అందేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎస్ టి కమిషన్ మాజీ చైర్మన్, సాహితీవేత్త డాక్టర్ డివిజి శంకరరావు అన్నారు. విజయనగరం పట్టణం కామాక్షినగర్‌లో సాయి కృష్ణ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన గురజాడ జయంతి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురజాడ సాహిత్యం జాతినంతటినీ చైతన్య పరచిందన్నారు. విజయనగరం పట్టణంలోని గురజాడ స్వగృహాన్ని షేక్స్పియర్ గృహం తరహాలో సంరక్షించి సాహితీ పర్యాటక స్థలం గా రూపుదిద్దాలని ప్రభుత్వాన్ని కోరారు. గురజాడ స్వగృహం , ఆయన వాడిన వస్తువులు, చదివిన పుస్తకాలు ఆయన గృహంలో వున్నందున సాహిత్యాభిమానులెంతోమంది నిత్యం ఆయన స్వగృహం సందర్శిస్తుంటారన్నారు. ఈ సమావేశంలో సాయికృష్ణ వాకర్స్ క్లబ్బ్‌భ్యులు, సాహిత్యాభిమానులు పాల్గొన్నారు.

## భీమవరం గ్రామంలో డ్రోన్ ద్వారా పిచికారి

**– రైతులకు పలు పత్ర ద్రావణం పంపిణీ**



**బాడంగి, సెప్టెంబర్ 21, మేజర్ న్యూస్ :** మండలంలోని ముగడ యూనిట్లోని భీమవరం గ్రామంలో ఆదివారం మండల వ్యవసాయ అధికారి జి. సూర్యప్రకాశ్ సమక్షంలో పది మంది రైతులకు పలు పత్ర ద్రావణం పంపిణీ చేశారు సుమారు 150 లీటర్ల ద్రావణాన్ని రైతుల సమక్షంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఎల్ వన్ వై ఈశ్వరరావు మరియు ఐ సి ఆర్ పి లతో కలిసి తయారు చేయించి ఆధునిక సాంకేతికతతో డ్రోన్ ద్వారా పిచికారి చేశారు. ఈ సందర్భంగా ఎంఏఓ సూర్య ప్రకాష్ మాట్లాడుతూడ్రోన్ ద్వారా పిచికారి చేయడం వల్ల తక్కువ సమయంలో విస్తారమైన భూభాగానికి సమానంగా మందు పిచికారి అవుతుందని, రైతులు శ్రమను ఆదా చేసుకోవడంతో పాటు ఖర్చులు తగ్గుతాయని. అదేవిధంగా మొక్కలకు సమాన మోతాదులో ద్రావణం చేరడం వల్ల దిగుబడి మెరుగవుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో వారి తో పాటు ఐసిఆర్‌పి టీ.కుమారి, రైతులు టి.సత్యారావు, ఎల్. తిరుపతి, ఎల్. అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## పలు గ్రామాలలో దసరా ఉత్సవాల శోభ





**పూసపాటి రేగ, సెప్టెంబర్ 21, మేజర్ న్యూస్ :** మండలంలోని పలు గ్రామాల్లో దసరా ఉత్సవ శోభ ప్రారంభమైంది. సోమవారం ఉదయం నుంచి దేవీ నవరాత్రులు ప్రారంభం కావడంతో ముందు రోజు నుంచే నిలువెత్తు దేవి గ్రామాల్లోకి మేళతాళాలతో జలాలతో అమ్మవార్లను మండపాలకు తోడుకొని ఊరేగింపుగా తీసుకువచ్చారు. కుమిలి కాళికాదేవి ఆలయంలో అమ్మవారి ఉత్సవ ఊరేగింపు తో పాటు జలాభిషేకాలను నిర్వహించారు పేరాపురం గ్రామంలో నిలువెత్తు అమ్మవారు విగ్రహాన్ని మండపానికి తీసుకొని రాగా భాజా భజంత్రీలు మధ్య తరలించారు. భారీ సెట్ల మధ్య ప్రత్యేక హోమాలు, అమ్మవారి నిజరూప దర్శనాలను నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటీ నిర్వాహకులు తెలిపారు. అదేవిధంగా కందివలస, జి చోడవరం, కొప్పెర్ల తీర ప్రాంత మత్స్యార్ గ్రామాల్లో కూడా దుర్గాదేవి నవరాత్ర భవానీ దీక్షా శిబిరాలను కూడా నిర్వహిస్తున్నట్లు ఉత్తరాంధ్ర భవాని దీక్ష సేవ పేట అధ్యక్షుడు మల్లేశ్వర రావు తెలిపారు దసరా ఉత్సవాల అన్నది త్రేతా యుగంలో శ్రీరాముడు, ద్వాపర యుగంలో పాండవులు కాలువనాటి అనాధగా వస్తున్న శరన్నవరాత్రి ఉత్సవాలని, ఈ ఉత్సవాలను ప్రతి గ్రామంలోనూ భక్తిశ్రద్ధలతో జరుపుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని మల్లేశ్వర స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు భవాని భక్తులు కూడా పాల్గొన్నారు.

## విద్య వైద్యం రైతాంగాన్ని నిర్వీర్యం చేస్తున్న కూటమి ప్రభుత్వం

**చంద్రబాబు పరిపాలనపై మండిపడ్డ వైకాపా ఎమ్మెల్సీ సురేష్ బాబు**



**భోగాపురం, సెప్టెంబర్ 21: మేజర్ న్యూస్ :** ప్రస్తుత కూటమి ప్రభుత్వం రైతాంగం, విద్య, వైద్య రంగాలకు తీవ్ర అన్యాయం చేస్తుందని, గత ప్రభుత్వ పాలనలో ఏదైతే ఈ మూడు రంగాలకు ఇవ్వాల్సిన ప్రాముఖ్యత నేడు అందకపోవడం ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనపై వైకాపా ఎమ్మెల్సీ డాక్టర్ సురేష్ బాబు మండిపడ్డారు. ఆదివారం భోగాపురంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. యూరియా కొరతను సృష్టించి ఆ నిధులను పక్కదోవ పట్టించి, రైతులను మధ్య పెట్టడం ఎంతవరకు సమంజసమన్నారు. ఇండెంట్ కన్నా యూరియాని తక్కువ తీసుకొచ్చి రైతుల మధ్య కొట్లాటకు దారి తీసే పరిస్థితులు కల్పించిన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రాష్ట్రంలో మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ దిశగా తీసుకెళ్లేందుకు జీవోలను సిద్ధం చేయడం ఏమిటని, దీనిపై శాసనమండలి సమావేశంలో పోరాటం చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. తమ నాయకుడు జగన్మోహన్ రెడ్డి పాలనలో అన్ని రంగాలకు పూర్తిస్థాయిలో న్యాయం చేస్తే ప్రస్తుతం ఉన్న కూటమి ప్రభుత్వం ప్రజలను మోసం చేసే దిశగా వెళ్లడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఉప్పాడ అనూష రెడ్డి పాల్గొన్నారు.

## 24న చలో విశాఖ డెయిరీ




**విజయనగరం కార్పొరేషన్ సెప్టెంబర్ 21: మేజర్ న్యూస్ :** విజయనగరం కార్పొరేషన్ సెప్టెంబర్ 21: మేజర్ న్యూస్ విశాఖ డెయిరీ అవినీతిపై వేసిన హౌస్ కమిటీ విచారణ పూర్తి చేసి దోషులను శిక్షించాలని, డెయిరీ ఆస్తులను కాపాడాలని డిమాండ్ ఈనెల 24వ తేదీ చలో విశాఖ డెయిరీ నిర్వహించనున్నట్లు ఆంధ్ర ప్రదేశ్ పాలరైతుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బి రాంబాబు, జిల్లా పాలరైతుల సంఘం జిల్లా అధ్యక్షుడు లోకవరపు ఆదినారాయణ మూర్తి తెలిపారు. ఈ చలో విశాఖ డెయిరీ వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాంబాబు విశాఖ డెయిరీ పాల రైతులదని,డెయిరీ అవినీతిపరుల నుంచి కాపాడుకోవాల్సిన బాధ్యత పాడి రైతులపై ఉందని చెప్పారు. పెరుగుతున్న ధరలకు అను గుణంగా పాల సేకరణ ధర లీటరుకు పది రూపాయలు పెంచాలని కోరారు. ప్రతి మూడు నెలలకు బోనస్ ఇవ్వాలని, చనిపోయిన రైతు కుటుంబానికి పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పశువులకు ఉచిత భీమా, మందులు,దాణా 75 శాతం రాయితీపై ఇవ్వాలని చెప్పారు. ఆ రోజు జరిగే కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల రైతులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాలరైతు నాయకుడు సునీల్ పాల్గొన్నారు.

# బుదరాయవలస అధికార పార్టీలో రాజకీయ లొల్లి.!

**– ఒక మండల నాయకుని నిర్వాకంతో పార్టీ అతలాకుతలం.! – అతుకుల బొంత. ఎవరు ఏ పార్టీ నో తెలియని సంత.! – స్థానిక ఎన్నికల్లో టీడీపీకి ఊహించని దెబ్బ.!**



**మెరకముడిదాం సెప్టెంబరు 21 మేజర్ న్యూస్ :** బుదరాయవలస అధికార పార్టీలో బయలు దేరిన రాజకీయ లొల్లి ప్రస్తుత పరిస్థితి లు బట్టి చూస్తే అది స్థానిక ఎన్నికల ముందు చల్లారేటట్లు లేదు. అసెంబ్లీ ఎన్నికల ముందు టిడిపి లోకి వచ్చి మండల నాయకత్వం వహిస్తున్న ఒక నాయకుని నిర్వాకంతో బుదరాయవలస అధికార పార్టీలో గందరగోళం ఏర్పడి, రాజకీయ అణిచ్చితికి దారితీసింది. ఆరు నెలలుగా వైయస్సార్ నుండి కొత్త గా వస్తామంటున్న వర్గానికి, పాత అధికార పార్టీ వర్గానికి మధ్య పోరు జరుగుతూనే ఉంది. వారు కలవరు. వీరు కలువనివ్వరు. వారు పార్టీలోకి రాక ముందే ఆ మండల నాయకుడు తో పల్లె పండగ పనులు ఆపించేశారని ఆక్రోశం తో పాత టిడిపి నాయకులు గుర్రుగా ఉన్నారు. ఆ మండల నాయకుడు నిర్వాకం తోనే ఆ గ్రామ అధికార పార్టీలో అసమ్మతి తయారైందని పబ్లిక్ టాక్. మొదటగా ఆ మండల నాయకుడు బుదరాయవలసకు గత అక్టోబరు లో వచ్చిన 25 లక్షలు పల్లె పండగ పనులను అధికార పార్టీ వారు చేయకుండా ఆ మండల నాయకుని ఆదేశాలతో ఇంజనీరింగ్ అధికారి హరి కృష్ణ ఆపేయడం అసమ్మతికి ఆజ్యం పోసింది. వైయస్సార్ వర్గం కలయిక ముందే మా పనులు ఆ మండల నాయకుడుతో ఆపించేస్తే, వారు కలిస్తే తమ పరిస్థితి ఏమిటని కలయికకు అడ్డు తగిలారు. ఇప్పటి వరకూ నాలుగు మార్లు ముహూర్తాలు పెట్టి కేన్సిల్ చేస్తూనే వస్తున్నారు. టిడిపి లో కలుస్తానని అన్న వైయస్సార్ వర్గం ఇప్పుడు అటూ, ఇటూ కాకుండా తాము ఏ పార్టీనో తెలియక తికమకలోపడ్డారు. కొసమెరుపు ఏమిటంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి వచ్చిన వర్గం కండువాలు వేసుకోకుండానే టిడిపి కార్య క్రమాలుకు వస్తున్నట్లు బోగట్టా! ఇదిలా ఉండగా ఓల్డ్ టీడీపీ, ఎప్పటి లాగే వైయస్సార్ పార్టీలో రెండో వర్గంతో సహవాసం చేసుకుంటూ టీడీపీ కి నష్టం కలగకుండా ఒక స్టాటజీతో వెళుతోంది. బుదరాయవలస టిడిపిలో అసమ్మతి ఉందని చెప్పడానికి ఈ ఉదాహరణలు చాలవా! అంటున్నారు రాజకీయ విశ్లేషకులు. ఆ మండల నాయకుని నిర్వాకం తో అసలకే మోసం వచ్చి" ఉన్నదీ పోయే డాష్, డాష్ పోయే" అన్నట్లు బుదరాయవలస టిడిపి పరిస్థితి తయారయిందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. గత ఎమ్మెల్యే ఎన్నికల ముందు టిడిపి లో చేరిన ఆ మండల నాయకుడు" మండల ప్రెసిడెంట్ " అవ్వాలని యావతో టిడిపి పార్టీని నాశనం చేసేసారని ఆధారాలతో కూడిన విమర్శలు వస్తున్నా అధిస్థానం ఆయనకే అగ్ర తాంబూలం ఇస్తోందని సమాచారం. ఇప్పటికే మూడు ఎంపీటీసీ లు చినబంటుపల్లి, ఇప్పలవలస, కొర్లాం ఆ నాయకుని నిర్వాకంతో వైయస్సార్ పార్టీ ఖాతాలోకి వెళ్ళిపోయే పరిస్థితులు ఆ మండల నాయకుడు కోరి తెచ్చుకున్నారు. చెల్లాపురం పంచాయితీ లో ఆ సర్పంచ్ ను బెదిరించి తన గుప్పిట్లో పెట్టుకోడానికి ఆ నాయకుడు చెల్లాపురం పంచాయతీ లో పది మందిని సర్పంచ్ నుండి విడదీసి సర్పంచ్ ను బ్లాక్ మెయిలు చేయడానికి చూసారు. దీంతో చెల్లాపురం సర్పంచ్ ఆ మండల నాయకుడు కు ఎదురు తిరిగాడు. ఈ నేపథ్యంలో చినబంటుపల్లి ఎంపీటీసీకి ఇండిపెండెంట్ గా నైనా పోటీ చేసి ఆ మండల నాయుకుని ఓటమి కోసం కంకణం కట్టుకున్నాడు ఆ సర్పంచ్. అదే ఎంపీటీసీ చినబంటుపల్లి టీడీపీ నుంచి ఇద్దరు నేతలు కోట్ల. కృష్ణ మూర్తి నాయుడు, పతివాడ.పరశురాం ఆ మండల నాయకుడు తో విభేదించి బయటకు ఎప్పుడో వచ్చేశారు. చినబంటుపల్లిలో ఎట్టి పరిస్థితుల్లో నైనా ఆ మండల నాయకున్ని ఎంపిటిసి గా ఓడించడానికి వారిద్దరుకు చెల్లాపురం సర్పంచ్ కు తోడయ్యారు. ఈ ముగ్గురూ ఆ మండల నాయకుని ఓటమికి కాచుకు కూర్చున్నారు. ఇన్ని అవరోధాలు ఉండగా చినబంటుపల్లి ఎంపీటీసీ టిడిపి గెలవడం ఎలా సాధ్యమని ఆ ఎంపిటిసి పరిధిలోని ఓటర్ల అభిప్రాయం గా ఉంది. ఇక టిడిపి బలం అంతంత మాత్రంగా ఉన్న ఇప్పలవలస ఎంపిటిసి పరిధిలోని టిడిపికి పెద్ద దిక్కు గా ఉన్న నాయకుడు ఒక ఉద్యోగి బదిలీ విషయంలో సదరు మండల నాయకుడు కు వ్యతిరేకంగా మారాడు.. " నా పుట్టలో వేలిపెడితే కుట్టనా " అంటూ స్థానిక ఎన్నికల కోసం సదరు ఇప్పలవలస నాయకుడు కాచుకు కూర్చున్నట్లు సమాచారం. ఈ కారణాలు వలన ఈ ఎంపిటిసి కూడా వైయస్సార్ ఖాతాలోకి వెళ్ళిపోయే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు అంచనా. ఇక కొర్లాం అక్కడ కూడా ఇదే మండల నాయకుడు వేలి పెట్టి కొందరిని కలుపుకుందామని చేసిన ప్రయత్నం బెడిసి కొట్టింది. కొర్లాం లో ఏనాడు కూడా తాను ఏ పార్టీలో ఉన్నా ఓటమి ఎరుగని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రస్తుత ఎంపీటీసీ బూర్లె. నరేష్ కుమార్ గెలుపును ఎవరూ ఆపలేరని టిడిపి వర్గాల నుండే వినిపిస్తుంది. ఈ విధంగా ఈ మూడు ఎంపీటీసీలు ప్రస్తుత పరిస్థితులు బట్టి చూస్తుంటే ఆ నాయకుని నిర్వాకంతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఖాతా లోకి వెళ్లి పోయే పరిస్థితి లు ఉన్నట్లు ఉదాహరణలు చూపించి రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. ఇక బుదరాయవలస ఎంపీటీసీ టిడిపి గెలవాలంటే,చేరతామన్న వర్గం, పాత టిడిపి నాయకులు కలిసి పనిచేయాలి. కనుచూపు మేరలో అలాంటి పరిస్థితి కనబడలేదు. టిడిపిలో చోటు చేసుకొన్న ఈ పరిణామాలు రేపు జరగ బోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏ రెండు వర్గాలు ఒకటైతే గానీ టిడిపి గెలుపు సాధ్యం కాదు. లేకుంటే వైయస్సార్ సునాయాసంగా గెలుస్తుంది.మరి గెలుపు కోసం రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికలలో ఏ ఇద్దరు చేతులు కలుపు కుంటారో వేచి చూడాలి. పరిస్థితులు ఇలా ఉంటే ఈ ఎంపీటీసీ కూడా డొటేనని రాజకీయ వర్గాల అభిప్రాయం.

## మున్సిపల్ ఇంజనీరింగ్ పనులపై సమీక్ష సమావేశం



**బొబ్బిలి, సెప్టెంబర్ 20: మేజర్ న్యూస్ :** చైర్ పర్సన్ శ్రీ రాంబార్కి శరత్ బాబు బొబ్బిలి పురపాలక సంఘ కమీషనరు శ్రీమతి ఎల్ రామలక్ష్మి ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ విభాగము పై శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా బొబ్బిలి పురపాలక సంఘం నకు 15 వ ఆర్థిక సంఘ నిధులతో ద్వారా మంజూరు అయిన అభివృద్ధి పనులను త్వరితగతిన అంచనాలను తయారు చేయుట, టెండర్లు ఖరారు చేయుట మొదలగునవి వేగవంతం చేయాలని కోరారు. అలాగే నవంబరు నెలాఖరికి సదరు పనులు అన్నింటిని పూర్తిచేయాలి ఆదేశించారు. స్పెషల్ గ్రాంటు ద్వారా మంజూరైన వాటిని కూడా త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.బొబ్బిలి పట్టణ పరిధిలో త్రాగు నీటి సరఫరా లో ఏమైనా సమస్యలు ఉంటే వాటిని గుర్తించి, వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు తాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని, అందులకు ముందస్తు ప్రణాళికతో వెళ్ళాలని సూచించారు.బొబ్బిలి పట్టణ పరిధిలో ఉన్న వీధి దీపములకు సంబంధించి ప్రజలు నుండి ఏమైనా ఫిర్యాదులు వస్తున్నాయా అని సంబంధిత ఎ ఈ గారిని అడిగి తెలుసుకున్నారు. అలాంటివి ఏమైనా ఉంటే ఫిర్యాదు వచ్చిన 24 గంటల లోపల పరిష్కరించాలని ఆదేశించారు.మంచి నీటి సరఫరాలో మరియు వీధి దీపాల నిర్వహణ లో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. పై రెండు పనులు ప్రజలకు అత్యవసరములు గనుక వాటిని సక్రమంగా, సమర్ధవంతంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ కిరణ్ కుమార్, ఏఈ వి వి ఎస్ ఎన్ గుప్తా, ఏఈ శ్రీ ఎ ఎస్ కోటేశ్వర రావు పాల్గొన్నారు.

## అవార్డుల హోరు.. అభినందనల జోరు

**భోగాపురం, సెప్టెంబర్ 21: మేజర్ న్యూస్ :** పాఠశాల ప్రగతిని సాధించాలంటే ఎంతో శ్రమించాల్సిన అవసరం ఉంది. కార్పొరేట్ పాఠశాలలను తలదన్నేలా అక్కడ క్రమశిక్షణతో కూడిన విద్యాబోధనతో పాటు, రాష్ట్ర, జాతీయ స్థాయిలకు వెళ్లే క్రీడాకారులు ఉండడం విశేషం. ఇటీవల రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్న భోగాపురం మండలం రావాడ ఉన్నత పాఠశాలకు చెందిన వ్యాయామ ఉపాధ్యాయులు ఎన్.సూర్యనారాయణ తో పాటు, ఇదే పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థులు ఎ.భీష్మ, జె.వెంకట దేవహర్ష లేజర్ రన్ పోటీల్లో జాతీయస్థాయిలో మెడల్స్ సాధించిన విషయం తెలిసిందే. వీరినివిజయవాడ స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ చైర్మన్ ఎ.రవినాయుడు ప్రశంసల జల్లు కురిపించారు. మారుమూల గ్రామాల నుంచి కూడా క్రీడా నైపుణ్యం గల ఉపాధ్యాయులు విద్యార్థులు ఉండడం రాష్ట్రానికి గర్వకారణమని ప్రశంసించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.ఎ.సూర్యనారాయణను అభినందించారు.



## విశ్వానికి మూల విరాట్ విశ్వకర్మ



**చీపురుపల్లి సెప్టెంబర్ 20 మేజర్ న్యూస్ :** విశ్వానికి మూల విరాట్ గా విశ్వకర్మని పూజిస్తారని విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు కె.ఆచారి పేర్కొన్నారు. పట్టణంలో హడ్కో కాలనీలో గత కొద్ది రోజులుగా నిర్వహిస్తున్న విశ్వకర్మ జయంతి ఉత్సవాల్లో ఆదివారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విశ్వకర్మ ప్రపంచ సృష్టికి మూల పురుషుడిగా నిలిచారని తెలిపారు. ఋగ్వేదం, యజుర్వేదంలలో విశ్వకర్మ సృష్టికర్తగా భావిస్తే అధర్వణ వేదంలో ఆహార దాతగా విశ్వకర్మ అభినందించబడ్డారన్నారు. విశ్వాసానికి, దైవిక వాస్తు శిల్పిగా, కళాత్మక నైపుణ్యం, సృజనాత్మకతలో ప్రతిరూపంగా విశ్వకర్మని భావిస్తారన్నారు. విశ్వకర్మ జయంతి ఉత్సవాలు జరుపుకోవడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు కొండపల్లి అప్పారావు, ఏడాకుల గోవిందరావు, జిల్లా ఉపాధ్యక్షులు ఎల్ సత్యనారాయణ, జిల్లా యోజన విభాగం అధ్యక్షులు లోచర్ల రామకృష్ణ, స్థానిక విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు పట్నాన ఈశ్వరరావు, సర్వసిద్ధి భాస్కరరావు, లంకలపల్లి నాగరాజు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సమాజంలో దేశభక్తి, సేవా గుణం అలవరచుకోవాలి

**– సమరసతా సేవా ఫౌండేషన్ కన్వీనర్ యోగీశ్వరరావు**



**రామభద్రపురం, సెప్టెంబరు 21 (మేజర్ న్యూస్) :** సమాజంలో ప్రతీ ఒక్కరూ దైవభక్తితోపాటు సేవ చేసే గుణం కూడా అలవరచుకోవాలని సమరసతా సేవా ఫౌండేషన్ జిల్లా కన్వీనర్ దాసరెడ్డి యోగీశ్వరరావు అన్నారు. మండల కేంద్రంలో ఉన్న రామలింగేశ్వరస్వామి ఆలయంలో ఆయన ఆదివారం మాట్లాడుతూ సమాజాభివృద్ధికి యువత భాగస్వాములు కావాలని తెలి పారు. ముఖ్యంగా అర్చకులు సంభాషణ ఏ విధంగా చేయాలి, వేదాలను నేర్చుకోవడం, భక్తులలో దైవభక్తి పెంపొందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. హరిజన, గిరిజన వ ఎత్సకార ప్రాంతాల్లో కూడా దైవభక్తి పెంపొందించే విధంగా ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని ఆయన కోరారు. హింధు మతం అనేది ఒక మతం కాదని, పురాతనం నుంచి అన్ని ప్రాంతాలు, అన్ని మతాలు మిళితమై ఉందని అన్నారు. సనాతన ధర్మాన్ని ప్రతీ ఒక్కరూ పెంపొందించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ధర్మ ప్రచారక్ సింగిడి నరసింగరావు, కోకన్వీనర్ బాదం పూడి నాగరామలింగేశ్వరశర్మ తదితరులు పాల్గొన్నారు.

## మచిలీపట్నంలో ఉన్న వేణుగోపాలస్వామి ఆలయాన్ని దర్శించుకున్న ఎమ్మెల్యే బేబీనాయన





**బొబ్బిలి, సెప్టెంబర్ 21: మేజర్ న్యూస్ :** మచిలీపట్నంలో బొబ్బిలి రాజకుటుంబంచే ప్రతిష్ఠింపబడ్డ శ్రీ వేణుగోపాలస్వామి వారి ఆలయాన్ని ఆదివారం శాసనసభ్యులు ఆర్.వీ.ఎస్.కే.కే.రంగారావు (బేబీ నాయన)దర్శించుకున్నారు.

**ఈ ఆలయ చరిత్ర :** 1756వ సంవత్సరంలో ఆంగ్లేయ ప్రభుత్వ కాలంలో జరిగిన దండయాత్రలలో స్వామివారి విగ్రహానికి భంగపాటు కలుగుతుందని బొబ్బిలి కోటలో పనిచేస్తున్న మచిలీపట్టణానికి చెందిన కొందరు సైనికులు విగ్రహాన్ని పెళ్లగించారు. రుస్తుంబాద వాస్తవ్యుడైన దుబాసి లక్ష్మయ్య మచిలీపట్నంలో స్వామివారిని ప్రతిష్ఠించాలనే సంకల్పంతో రాజు అనుమతి లేకుండానే పట్టణానికి తీసుకురావడం జరిగింది. నులకమంచాన్ని త్రిప్పి, స్వామి వారిని పరుండబెట్టి,లి తీసుకువస్తుండగా అడ్డగించిన ఆంగ్లేయ సైనికులకు జబ్బు పడిన వ్యక్తిని తీసుకువెళ్తున్నామని తెలుపగా, సైనికులు అనుమానం వచ్చినట్లు భావించగా..పలుకవేమి వేణుగోపాలా అనగానే మూలుగు వినిపించిందట. ఈ విధంగా పిలిస్తే పలికిన దైవాన్ని మచిలీపట్నం తీసుకువచ్చుటకు 21 రోజులు పట్టిందని చెపుతారు. అందుచే నేటికీ శ్రీ కృష్ణాష్టమి వేడుకలను 21 రోజులు సాంప్రదాయంగా జరిపిస్తున్నారు. ఈ సంగతి తెలిసిన బొబ్బిలి రాజావారు సంతోషించి, సతీసమేతంగా ఇచ్చటికి విచ్చేసి శ్రీ స్వామివారిని ప్రతిష్ఠింపచేశారు. నాటి నుండి ఈ స్వామివారు పిలిస్తే పలికే దైవంగా సంతానప్రదులుగా ప్రసిద్ధిగావించారు. ఆనాటి నుండి, మోటమఱ్ఱి వంశస్తులు ఫౌండరు, ఫ్యామిలి మెంబర్లుగా ఉండి భక్తబృందంతో కలిసి ఆలయ నిర్వహణ కార్యక్రమము నిర్వహించు కుంటన్నారు.

## అయోధ్య రామయ్యకు బొబ్బిలి వీణ



బొబ్బిలి, సెప్టెంబర్ 21: మేజర్ న్యూస్ : సర్వసిద్ధి గంగాధరాచారి, వీణల కళాకారులు, అయోధ్య రామ మందిరం నకు వీణ ఇతనితో బేబీనాయిన చేయిస్తున్నారు.ఇటీవల హైదరాబాద్ రవీంద్రభారతి లో జాతీయ స్థాయిలో కీర్తిచక్ర పురస్కారం స్వర్ణ మకరకంకణం తో బొబ్బిలి వీణల తయారు దారుడు సర్వసిద్ధి గంగాధారచారిని సత్కరించారు.

## గ్రంథాలయానికి రండి.. విజ్ఞానం పొందండి



**తెర్లాం సెప్టెంబర్ 21 మేజర్ న్యూస్ :** స్థానిక గ్రంథాలయానికి రావాలని పుస్తక పఠనం చేయాలని తద్వారా విజ్ఞానం పొందాలని గ్రంథాలయ అధికారి సి హెచ్.కృష్ణ మూర్తి పిలుపు నిచ్చారు. ఆదివారం గ్రంథాలయంలో చదవడం మాకు ఇష్టం అన్న కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గ్రంథాలయం అందరికీ ఆనందం ఇచ్చే దేవాలయం వంటిది అని అన్నారు. అందుకు ప్రతి రోజూ ఉదయం సాయంత్రం వచ్చి పుస్తక పఠనం చేయాలని విజ్ఞానం తో పాటు వినోదం కూడా దొరుకుతుంది అని అన్నారు పిల్లలు కూడా రోజూ వచ్చి నీతి కథలు హాస్య కథలు పొడుపు కథలు చదివి మానసిక ఉల్లాసం ఉత్సాహం పొందాలని కోరారు. కార్య క్రమంలో ఆయన తో పాటు పాఠకులు విద్యార్థులు పిల్లలు పాల్గొన్నారు.

## కొట్యాడ జడ్పీ హైస్కూల్‌లో గురజాడ 163వ జయంతి వేడుకలు

**లక్క వరపు కోట సెప్టెంబర్ 21 :** లక్క వరపు కోట మండలం లోని కొట్యాడ గ్రామంలో గల జడ్పీ హై స్కూల్‌లో ఎచ్ఎం జామి అప్పలనాయుడు ఆధ్వర్యంలో గురజాడ అప్పారావు 163వ జయంతి వేడుకలు ఆది వారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎచ్ ఎం.గురజాడ అప్పారావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రముఖ కవి రచయిత సంఘసంస్కర్త మన జిల్లా వాసి గురజాడ అప్పారావు మహోన్నతమైన వ్యక్తి అని కొనియాడారు. దేశమంటే మట్టికాదోయ్.. దేశమంటే మనుషులోయో అన్న గీతాలు ప్రపంచానికే తెలియజేశారు అని. ఆయన కవితలు అందర్నీ ఆకట్టుకున్నాయన్నారు. ఈయన రచించిన కన్యాశులకం నాటకం ప్రపంచవ్యాప్తంగా విరాజిల్లుందని చెప్పడంలో ఏమాత్రం సందేహం లేదు అని .అందులో గిరీశం పాత్ర సమాజానికి పనికివచ్చే విధంగా నీతిని బోధించే దిశగా ఉందనీ ఆయన అభివర్ణించారు. తెలుగు సాహిత్యానికే వన్నెతెచ్చిన మహాకవి గురజాడ అని బాల్య వివాహాలు వలన వరకట్నం వేధింపులు వలన మహిళలకు కలుగుతున్న కష్టాన్ని నష్టంను అయన సమాజానికి తనదైన రచనలు ద్వారా తెలియజేసారని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయనతోపాటు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



## యూరియా పంపిణీపై విజిలెన్స్ విచారణకు సిఫార్సు

### మండల సమావేశంలో తీర్మానం – అగ్రికల్చర్ అధికారి పనితీరుపై సభ్యులు ఆగ్రహం



**మెరకముడిదాం సెప్టెంబర్ 21 మేజర్ న్యూస్ :** మెరకముడిదాం మండలంలో ఈ ఏడాది పంపిణీ చేసిన యూరియా పై విజిలెన్స్ అధి కారులతో పూర్తి స్థాయిలో విచారణ జరిపించాలని మండల సర్వ సభ్య సమావేశంలో సభ్యులంతా ఏక గ్రీవంగా తీర్మానం చేసారు. ఆదివారం ఎంపీపీ తాడ్డి కృష్ణవేణి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశం లో ముఖ్య అతిథిగా పాల్గొన్న జడ్పీ ఛైర్మన్ మజ్జి. శ్రీనివాసరావు శాఖల వారీగా అధికారుల పని తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా యూరియా పంపిణీ సక్రమంగా జరగ లేదని సభ్యులు ఆరోపించారు. మెరకముడిదాం పంచా యి తీకి వచ్చిన యూరియా గర్భాం ఒక ప్రజా ప్రతినిధి ఇంటికి మల్లించారని ఎంపీటీసీ బోనేల గోపి, నరసయ్య పేట సర్పంచ్ పెనుమజ్జి అప్పలనారాయణ ఆరోపిం చారు. దీంతో సభ్యులంతా ముక్త ఖంఠంతో యూరియా పంపిణీ లో పారదర్శకత లేదని తమ ఇష్టానసారంగా వ్యవసాయ అధికారులు, పలువురు నేతలు కుమ్మక్కై పంపిణీ చేసారని తెలియచేసారు. తీంతో జడ్పీ అధ్యక్షులు సమావేశం నుండే జేసీ తో మాట్లాడి యూరియా పంపిణి పై సమగ్ర విచారణ జరపాలని కోరారు. అలాగే విజిలెన్స్ విచారణకు సమావేశంలో తీర్మానించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రాలకు గుడ్లు పంపిణీ లో ఎందుకు జాప్యం జరుగుతుందని. పి ఓ నాగమణి ని ప్రశ్నించారు. దీనిపై పిఓ సమాధానం ఇస్తూ, గుడ్లు బాలామృతం ఒకే కాంట్రాక్టర్ వేయడం తో రెండు మూడు రోజులు జాప్యం జరుగుతుందని అలాజరగకుండా చూసుకుంటామన్నారు. అనంతరం రెవెన్యూ సమస్యలపై తహసీల్దార్ సులోచన రాణి కి పలు సూచన చేస్తూ రైతులకు ఇబ్బంది లేకుండా పెండింగ్ పనులన్నీ పూర్తి చేయాలని సూచించారు. అలాగే ఉపాధి, విద్యుత్, పంచాయితీరాజ్, శాఖల అభివృద్ధి పనులపై అరతీశారు. ఈ కార్యక్రమంలో పలు శాఖల అధికారు లు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## 22 నుండి 25 వరకు శిక్షణ : ఎంపీడీఓ

**చీపురుపల్లి సెప్టెంబర్ 20 మేజర్ న్యూస్ :** స్థానిక మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో నియోజకవర్గం లోని నాలుగు మండలాల సర్పంచ్, కార్యదర్శులకు శిక్షణ ఇవ్వనున్నట్టు ఎంపీడీఓ ఇప్పల వలస సురేష్ తెలిపారు. నియోజకవర్గంలోని చీపురు పల్లి, గరివిడి, గుర్ల, మెరకముడిదాం మండలా లకు సంబంధించిన అధ్యక్షులు, గ్రామపంచాయతీ సర్పంచు లకు, పంచాయతీ కార్యదర్శులకు ఆర్‌జిఎస్ఏ కార్యాచరణ ప్రణాళిక 2025– 26 సంవత్సరానికి సంబంధించి రెండు రోజుల చొప్పున శిక్షణ కార్యక్రమం నిర్వహించబడుతుందన్నారు. ఈ శిక్షణకు మొదటి బ్యాచ్ చీపురుపల్లి, గుర్ల మండలా లకు 22, 23 తేదీల్లో ను, గరివిడి, మెరకముడిదాం మండలాలకు 24, 25 తేదీ లలో శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు చెప్పారు.

## పుట్టినరోజు సందర్భంగా
## రక్తదాన శిబిరం–ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం ఏర్పాటు



**మెంటాడ, సెప్టెంబర్ 21 మేజర్ న్యూస్ :** మెంటాడ మండలం గుర్ల గ్రామంలో గుర్ల సర్పంచ్ బొద్దల సత్యవతి కుమారుడు బొద్దల జగదీష్ పుట్టినరోజు సందర్భంగా మాతృభూమి సేవా సంఘం ఆధ్వర్యంలో ఎన్.వి. యన్ బ్లడ్ బ్యాంకు సహకారంతో మెగా రక్తదాన శిబిరం మరియు గ్లోబల్ క్యాన్సర్ సెంటర్ వైద్యురాలు ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విజయనగరం జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీను (చిన్న శ్రీను) కూతురు "చిన్న శ్రీను సోల్జర్స్" అధ్యక్షురాలు మజ్జి సిరి సహస్ర హాజరై రక్తదాన శిబిరానికి శ్రీకారం చుట్టారు. రక్తదానం అనేది మరొకరికి ప్రాణదానం అని పేర్కొన్న ఆమె, పుట్టినరోజు, వివాహ దినోత్సవం వంటి సందర్భాల్లో ఇలాంటి సేవా కార్యక్రమాలను స్వచ్ఛంద సంస్థల ద్వారా నిర్వహించి సమాజానికి స్ఫూర్తిగా నిలవాలని పిలుపునిచ్చారు. తరువాత బొద్దల జగదీష్ సమక్షంలో బట్టల పంపిణీ, స్కూలు పిల్లలకు పుస్తకాలు, అట్టలు మజ్జి సిరి సహస్ర చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమంలో సర్పంచ్ బొద్దల సత్యవతి, ఇంటర్నేషనల్ యునైటెడ్ అబ్దుల్ కలాం రాష్ట్ర అధ్యక్షులు మమ్ముల తిరుపతి, మాతృభూమి సేవా సంఘం కార్యదర్శి ఐ గోపాలరావు, తూర్పు కాపు సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి తట్రాజ్ రాజారావు, గ్రామీణ వైద్యుల సంఘం నాయకులు ఎల్.ఎస్.నాయుడు, గౌరీనాయుడు, మనజనం సంస్థ జానపల గోవిందరావు నవ్యస్ గ్లోబల్ క్యాన్సర్ హాస్పిటల్ వైద్యులు డా.నవ్య, డా.హైమావతి, మేనేజర్ శ్రీనివాసరావు, గ్రామ యువకులు, పెద్దలు పాల్గొన్నారు.



## చిరు వ్యాపారస్తుల కు ఉపాధి కల్పించండి

**– సోమవారం చలో జీవీఎంసీ. కీ తరలిరండి**
**– ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పడాల రమణ పిలుపు**

**ఆరిలోవ, సెప్టెంబర్ 21, మేజర్‌న్యూస్:** విశాఖ నగర పరిధిలో అన్ని జోన్లలో తరతరాలుగా చిన్న చిన్న వ్యాపారం చేసుకుని బ్రతుకు జీవనం సాగిస్తున్నా వారిపై జీవీఎంసీ అధికారులు సచివాలయం అధికారులు పోలీసులను దగ్గర పెట్టుకొని బెదిరించి ఎటువంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా అర్థాంతరంగా దౌర్జన్యంగా తొలగించి వీరందరి రోడ్డుమీద నెట్టడం అన్యాయం అని ఇప్పటికే జీవీఎంసీ అధికారులు చాలామందికి ఈ నగరంలో వ్యాపారం చేసుకొనుటకు గుర్తింపు కార్డులు, ట్రేడ్ లైసెన్స్, చిల్లర పన్నులు వసూలు చేస్తూ ఇప్పుడు తమకేమీ సంబంధం లేనట్టుగా వ్యవహరిస్తూ నిరుపేదలైన చిరు వ్యాపారుల పట్ల కొట్టడం ఎంతవరకు సమంజసం అని ఏఐటియుసి రాష్ట్ర పడాల రమణ ఆవేదన వ్యక్తం ఆదివారం ఉదయం ఆరిలోవ అంబేద్కర్ జంక్షన్లో చిరు వ్యాపారస్తుల సమావేశంలో ఆయన పడాల రమణ మాట్లాడుతూ ఈ వ్యాపారంగా ఉపాధిగా చేసుకుంటూ బ్రతుకుతున్న చిన్న మధ్యతరగతి కుటుంబాలు ఇప్పటికే ప్రభుత్వం ఇచ్చిన ముద్ర లోన్లు రోజువారి ఫైనాన్స్ లు క ట్టుకోలేక వస్తున్న ఆదాయంతో జీవనం సాగించలేక సతమతమవుతున్న చిరు వ్యాపారుల బ్రతుకులు మరింత



దుర్భార్యం గురవుతారని అధికారులు ప్రజా ప్రతినిధులు గుర్తించాలని అన్నారు. ఏఐటీయూసీ కార్యదర్శి పడాల రమణ తీవ్రంగా ఖండించారు. సోమవారం చలో జీవీఎంసీ ప్రధాన కార్యాలయం గాంధీ విగ్రహం వద్ద జరుగు ధర్నాకు పెద్ద ఎత్తున చిరు వ్యాపారస్తులందరూ తరలి రావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఆరిలోవ ఏరియా చిరు వ్యాపారస్తుల సంక్షేమ సంఘం ఏఐటీయూసీ గౌరవ అధ్యక్షులు పిల్లి వీర్రాజు నాయకులు కరక రమణ. రెడ్డి సత్తిరాజు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ నాయకులకు రాష్ట్రస్థాయి పార్టీ పదవులు





**నర్సీపట్నం, సెప్టెంబర్ 21, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం మాజీ శాసనసభ్యులు పెట్ల ఉమా శంకర గణేష్ ప్రతిపాదనతో, పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నర్సీపట్నం నియోజకవర్గంకి చెందిన వైసిపి నాయకులను వివిధ హోదాల్లో పదవులు నియమిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది. మాజీ శాసనసభ్యులు పెట్ల ఉమా శంకర గణేష్ గారికి ధన్యవాదములు తెలిపిన పదవులు పొందిన వారిలో పురపాలక సంఘం వైస్ చైర్మన్ కోనేటి రామకృష్ణ – రాష్ట్ర మునిసిపల్ విభాగం జాయింట్ సెక్రటరీ. పురపాలక సంఘం రెండవ వైస్ చైర్మన్ తమరాన అప్పలనాయుడు – రాష్ట్ర మునిసిపల్ విభాగం జాయింట్ సెక్రటరీలిచెరుకూరి సత్యనారాయణ (వికాస్ సతీష్) – రాష్ట్ర మేధావుల విభాగం జాయింట్ సెక్రటరీలిభీమిరెడ్డి గోవింద్ – రాష్ట్ర వాలంటీర్స్ విభాగం జాయింట్ సెక్రటరీ ఈరెల్లి సుధీర్ కుమార్ – రాష్ట్ర SC సెల్ విభాగం సెక్రటరీలను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు కొత్తగా నియమితులైన వారికి మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్ అభినందనలు తెలిపారు అందరూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలనీ కోరారు. ఈ సందర్భంగా పదవుల పొందిన వారు మాజీ శాసనసభ్యులు పెట్ల ఉమా శంకర గణేష్ ధన్యవాదములు కృతజ్ఞతలు తెలిపారు.

## నేటి నుండి శతకం పట్టులో దేవీ నవరాత్రులు

**అనకాపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 21, మేజర్‌న్యూస్:** ప్రసిద్ధి చెందిన అనకాపల్లి గవరపాలెం శతకం పట్టు లో కొలువైన శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయ ఆధ్వర్యంలో దసరా నవరాత్రి మహోత్సవాలు నేటి నుండి (సోమవారం) వచ్చే నెల 2 తారీకు గురువారం వరకు అత్యంత ఘనంగా నిర్వహిస్తామని ఆలయ శాశ్వత చైర్మన్, ఆలయ నిర్వాహకులు కాండ్రేగుల నాయుడు, ఆలయ వ్యవస్థాపకులు పివి రమణ తెలియజేశారు. ఈ సంవత్సరం ప్రతిరోజు అమ్మవారు ఒక్కొక్క అవతారంలో 12 రోజులు భక్తులకు దర్శనం ఇస్తారని వారు తెలియజేశారు. గత ఏడాది వలె ఈ ఏడాది కూడా ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తామన్నారు.ఆలయ ప్రధాన అర్చకులు భోగా పురుషు వెంకటరమణ (బాబు) ఆధ్వర్యంలో అమ్మవారికి నిత్య పూజ్యులు అభిషేకాలు జరుగుతాయని తెలిపారు. రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ %డ% ఎలా గోవింద సత్యనారాయణ ఆర్థిక సహకారంతో మాల ధారణ చేసిన భవానీ భక్తులకు నవరాత్రి పది రోజులు అన్న సమారాధన నిర్వహించనున్నామని అన్నారు, క్రరీ రమేష్ జ్ఞాపకార్థం క్రరీ సన్యాసినాయుడు ఆర్థిక సహాయంతో ఉభయ తెలుగు రాష్ట్రాల ఆహ్వాన నాటక ఉత్సవాలు గౌరీ సేవా సంఘం నూతనంగా నిర్మించిన కర్రి రమేష్ కళావేదికలో ఘనంగా జరుగుతాయి అన్నారు.ప్రముఖ శిల్పి రమేష్ ఆర్ట్స్



(బ్రదర్స్) రూపొందించిన మహాగణపతి నవదుర్గల భారీ ఊరేగింపు దసరా రోజు జరపనున్నామన్నారు. శ్రీ గౌరీ వ్యాయామంశాల అధ్యక్షులు, నవదుర్గల విగ్రహాల దాత దాడి జైవీర్ విగ్రహాలకు ప్రత్యేక పూజ నిర్వహించారు, నేల వేషాలు డాన్స్ ప్రోగ్రాం, బుర్రకథలు, మందు గుండు సీతారామయ్య కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో బాణాసంచా ప్రదర్శన , తిరుమల క్యాటరింగ్ ఆధ్వర్యంలో ప్రసాదం పంపిణీ చేస్తారు. అన్ని కార్యక్రమాలన్నీ ఘనంగా జరుగుతాయని ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ భీమర శెట్టి వరాహ నూకరాజు తెలియజేశారు.

## గురజాడ చిత్రపటానికి నివాళులు అర్పించిన

### లక్నో డిజిపి కిల్లాడ సత్యనారాయణ




నర్సీపట్నం సెప్టెంబర్ 21 మేజర్ న్యూస్: శాఖా గ్రంధాలయం, నర్సీపట్నం నకు కిల్లాడా. సత్యనారాయణ, ఐ.పి.ఎస్, (లక్నో) విచ్చేయడం జరిగింది. గురజాడ అప్పారావు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. పోటీ పరీక్షలకు సిద్ధపడుతున్న యువతి యువకులకు సలహాలను ఇస్తూ,ఇక్కడ లేనివి,వాళ్ళకి కావలసిన పుస్తకాలను పంపిస్తానని మాటిచ్చారు. గ్రంధాలయంనకు ఏమి అవసరమో అడిగి తెలుసుకున్నారు.గ్రంధాలయం నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేసి గ్రంధాలయధికారిణిని దమయంతి అభినందించారు.

## కాలభైరవుడికి మహాలయ అమావాస్య సందర్భంగా మహాభిషేకం క్షీరాభిషేకాలు

**గాజువాక, సెప్టెంబర్ 21, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ పరిధి 65వ వార్డు వాంబే కాలనీ శ్రీదేవి భూదేవి సమేత వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయ ఆవరణలో కాలభైరవ స్వామికి మహాలయ అమావాస్య సందర్భంగా మహాభిషేకం, క్షీరాభిషేకం ప్రత్యేక హోమాలు, పూజలు ఆదివారం నిర్వహించారు. ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల ఆధ్వర్యంలో ఆలయ చైర్మన్ దొడ్డి రమణ నేతృత్వంలో జరిపించారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఆదివారం మహాలయ అమావాస్య సందర్భంగా కాలభైరవుడికి అభిషేకం, హోమాలు చేయడం జరిగిందన్నారు. దీనివల్ల మన పితృదేవులకు, మన కుటుంబ సభ్యులకు సుఖ సంతోషాలు ఆయురారోగ్యాలు కలుగుతాయి అన్నారు. గాజువాక ప్రాంతంలో కాల భైరవ దేవస్థానం నిర్మించడం ఎంతో శుభదాయకమని కొనియాడారు. పరిసర ప్రాంత ప్రజలందరూ స్వామివారిని దర్శించుకుని వారి కోరిన కోరికలు తీర్చుకోవలసిందిగా అభ్యర్థించారు.ఈ యొక్క పూజా కార్యక్రమం రాఘవేంద్ర శర్మ సారధ్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎచ్చర్ల



సుబ్బరాజు రామలక్ష్మి దంపతులు, పెంటకోట నాగేశ్వరరావు, పెంటకోట రాజు, బీశెట్టి గణేష్ మరియు ఆలయ కమిటీ సభ్యులు, కాలనీ భక్తులందరూ పాల్గొన్నారు.

## ఆపరేషన్ లంగ్స్ 2.0 లో భాగంగా గాజువాకలో ఆక్రమణల తొలగింపు

**– చిల్లర వర్తకుల ఆందోళన**

**గాజువాక, సెప్టెంబర్ 21, మేజర్‌న్యూస్:** ఆపరేషన్ లంగ్స్ 2.0 లో భాగంగా ఆదివారం గాజువాకలోని ఆక్రమణలను జోనల్ కమిషనర్ శేషాద్రి, టౌన్ ప్లానింగ్ ఏసిపి వెంకట్రావు ఆధ్వర్యంలో తొలగించారు.

జోన్ – 6 లో 67,69,70,71 వార్డులలో గాజువాక పోలీస్ స్టేషన్ జంక్షన్ నుండి ఆటోనగర్ జంక్షన్ వరకు 60 ఆక్రమణలు, 86, 87 వార్డులలో వడ్లపూడి మెయిన్ రోడ్, ఎన్.హెచ్–16 నుండి గాంధీ విగ్రహం, కళింగ వీధి సచివాలయం వరకు 79 ఆక్రమణలు, అలాగే 86, 87 వార్డులలో వడ్లపూడి మార్కెట్ రోడ్ నుండి ముస్తాఫా జంక్షన్ కూర్మన్నపాలెం రోడ్ వరకు 14 ఆక్రమణలు, అలాగే 66, 72, 73 వార్డులలో వంటిల్లు జంక్షన్ నుండి ఓల్డ్ గాజువాక జం. వరకు 116 ఆక్రమణలను తొలగించినట్లు అధికారులు తెలిపారు. అయితే అక్రమ ఆక్రమణ లంటూ తమ దుకాణాలను నేలమట్టం చేశారంటూ బాధితులు గగ్గోలు పెట్టారు. గాజువాకలో పెద్ద ఎత్తున అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయని వాటిని పట్టించుకోని టౌన్ ప్లానింగ్ అధికారులు తమ జీవితాలను నాశనం




చేశారంటూ చిల్లర వర్తకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు పెద్ద ఎత్తున ముడుపులు తీసుకుంటూ అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారని చిల్లర వ్యాపారులు ఆరోపించారు. దాంతో జీవీఎంసీ భారీగా నష్టపోతున్నాదని ఆవేదన వ్యక్తం చేశారు. బడా బాబులను వదిలిపెట్టి రోజంతా కష్టపడే తమను జీవీఎంసీ అధికారులు ఇబ్బందులకు గురిచేయడం న్యాయం కాదన్నారు.

# నేటి నుండి గౌరీ పరమేశ్వరుల ఆలయం వద్ద నిత్య అన్నదాన కార్యక్రమం



**అచ్చుతాపురం, సెప్టెంబర్ 21, మేజర్ న్యూస్:** అచ్చుతాపురం మండలంలో మోసయ్యపేట గ్రామములో అనకాపల్లి రోడ్డు సమీపంలో వెలిసియున్న శ్రీశ్రీశ్రీ గౌరీ పరమేశ్వరుల ఆలయంలో గురూజీ భారతనంద స్వామి పర్యవేక్షణలో శ్రీ కనకదుర్గ భజన మండలి ఆధ్వర్యంలో దేవీ నవరాత్రుల ఉత్సవాలు 22 9 2025 సోమవారం నుండి 1 10 2005 బుధవారం వరకు జరుగును ఈ నవరాత్రుల్లో ఆలయం వద్ద భవానిలకు స్వామీలకు భిక్షా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు గురు భవాని ఎల్లపు వెంకట్రావు తెలిపారు.

# ఉచిత బస్సుతో ఆటో,క్యాబ్ డ్రైవర్లు కుటుంబాలు శిధిలం

**- వైయస్సార్సీపి ఆర్.టి.ఐ విభాగం జిల్లా అధ్యక్షుడు కె.వి రమణ**



**దేవరాపల్లి, సెప్టెంబర్ 21, మేజర్‌న్యూస్:** ఉచిత బస్సు పథకం అమలు చేసిన దగ్గర నుండి ఆటో , క్యాబ్ డ్రైవర్స్ ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని వీరిని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని వైయస్సార్సీపి ఆర్టిఐ విభాగం జిల్లా అధ్యక్షుడు కె.వి రమణ అన్నారు. మహిళలకు ఫ్రీబస్ పథకం ఉపయోగకరమైన దేనిని ,ఈ పథకం అమలు చేయడం మంచిదే అయినప్పటికీ ఈ పథకం వలన ఆటో, క్యాబ్ డ్రైవర్ల కుటుంబాలు వీధిన పడుతున్నాయని, ఆర్థికంగా వారి కుటుంబాలు చిన్నాభిన్నం అవుతున్నాయని ,ఇంకో సంవత్సర కాలంలో వీరు తీవ్రమైనటువంటి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనవలసి వస్తుందని, వీరికి సంవత్సరానికి ప్రభుత్వం ఇస్తామన్న 15000 రూపాయలు ఎందుకు సరిపోతాయని, రోజుకు 40 రూపాయలు పడుతుందని ఈ డబ్బు పాల ప్యాకెట్లు కు కూడా సరిపోదని, అలాగే నిత్యవసర సరుకులు,కరెంటు చార్జీలు విపరీతంగా పెరిగాయని, ఈ పరిస్థితుల్లో వాళ్ళు ఏ విధంగా జీవించగలరని అన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతి ఆటో,క్యాబ్ డ్రైవర్ కుటుంబానికి నెలకు లక్ష రూపాయలు చొప్పున ఇచ్చి ప్రభుత్వం వారికి అండగా ఉండి ఆదుకోవాలని కె.వి రమణ అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ సోషల్ మీడియా విభాగం అధ్యక్షుడు గంగవంశం సంతోష్ ,విద్యార్థి విభాగం అధ్యక్షుడు కోరుపోలు శ్రీను పాల్గొన్నారు.

# కస్తూర్బా పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి ట్రైకాండో పోటీలకు ఎంపిక




**అచ్యుతావురం, సెప్టెంబర్ 21, వేజర్ న్యూస్:** రాష్ట్రస్థాయి ట్వకాండ్ పోటీలకు సెలెక్ట్ అయిన అచ్యుతాపురం కస్తూరిబా పాఠశాల విద్యార్థినులు: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లాస్థాయి ట్రైక్వాండ్ పోటీల్లో పాల్గొన్న కస్తూర్బా పాఠశాల అచ్చుతాపురం విద్యార్థినులు అందరు 14 విభాగంలో ఎం దీప్తి(ఆరో తరగతి). అండర్ 17 విభాగంలో పి. తేజ సత్యశ్రీ.(పదో తరగతి) డి దీక్షిత(తొమ్మిదో తరగతి) జిల్లాస్థాయిలో గెలుపొంది రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ దేవరపు బేబీ రాణి తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ఎస్ ఉమాదేవి పాఠశాల సిబ్బంది పోటీల్లో రాణించిన విద్యార్థులను అభినందించారు.

# ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ కోసం యుటిఎఫ్ తో కలసి నడవాలి



**అచ్యుతాపురం, సెప్టెంబర్ 21, మేజర్‌న్యూస్:** మండలం నుండి డిఎస్సీ 2025 ద్వారా ఎంపిక కాబడిన గుబ్బల విజయ్ కుమార్, ఆడారి తేజస్విని, దొడ్డి పావని, బి బాలు శ్యామ్యూల్, మారిశెట్టి మణికుమార్ ఉపాధ్యాయులను ఈరోజు కొండకర్లలో జరిగిన ఒక కార్యక్రమంలో యుటిఏఫ్ నాయకులు అభినందించారు. ఈ సందర్భంగా యుటిఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి గొంది చిన్నబ్బాయి మాట్లాడుతూ డీఎస్సీ 2025 ద్వారా ఎంపిక కాబడిన నూతన ఉపాధ్యాయులంతా ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ ఉద్యమంలో యుటియఫ్ తో కలసి నడవాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ, ఉపాధ్యాయుల హక్కుల సాధనకు యుటియఫ్ కట్టుబడి ఉంటుందని తెలిపారు.ఉపాధ్యాయులంతా సామాజిక స్పృహ, శాస్త్రీయ దృక్పథంతో రాజ్యాంగ లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయాలని, ప్రభుత్వ పాఠశాలలు బలహీనపడితే సామాజిక న్యాయం దెబ్బతింటుందని అందుకే ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవడం యుటిఎఫ్ యొక్క ప్రథమ కర్తవ్యం అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా యుటిఎఫ్అధ్యక్షులు వి. శ్రీ లక్ష్మి యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సెలర్ మారిశెట్టి వెంకట అప్పారావు జిల్లా నాయకులు జి. ఎస్. ప్రకాష్, రాము ఉప్పాడ తదితరులు పాల్గొన్నారు.

# గురజాడ వెంకట అప్పారావు కు ఘన నివాళి



**అచ్చుతాపురం, సెప్టెంబర్ 21, మేజర్‌న్యూస్:** సంఘుసంస్కర్త, రచయిత గురజాడ అప్పారావు 163వ జయంతి సందర్భంగా మోసయ్యపేట గ్రామంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) మండల కన్వీనర్ ఆర్ లక్ష్మి మాట్లాడుతూ దేశమును ప్రేమించుమన్నా మంచి అన్నది పెంచుమన్నా దేశమంటే మట్టి కాదోయ్ దేశమటే మనుష్యులోయ్ అని ఎలుగెత్తి చాటిన తెలుగు వైతాళికుడు కన్యాశుల్కం వంటి సాంఘిక దురాచారాలకు ఎదిరించిన గొప్ప సంస్కర్త అన్ని కుల ,మత ,వర్గ విభేదాలను రూపుమాపేందుకు ఎంతో కృషి చేశారని ఈయన చేసిన రచనలు, పద్యాలు ప్రతి పాఠశాలల్లో పాడి చాలని గురజాడ జయంతి ,వర్ధంతిలను ప్రభుత్వం ప్రతి సంవత్సరం చేపట్టాలని గురజాడ ఆశయాలను నేటి యువతరం, ప్రజలు తీసుకెళ్లాలని కోరారు .ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకులు త్రిమూర్తులమ్మ, కడారి కాసులమ్మ ,ఉష, భువన ,జోషిక, వర్షిత, రేవంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# 24 గంటల్లో ఇంటి పట్టా మంజూరు

**- వార్డు ప్రజలకు ఇబ్బందిగా ఉన్న పురాతన హాస్టల్ భవనాన్ని తొలగింపు**

**- అన్ని వార్డులు పర్యటించి సమస్యలు పరిష్కరిస్తాను**

**: విజయ్ బాబు**



**నర్సీపట్నం, సెప్టెంబర్ 21, మేజర్‌న్యూస్:** రాష్ట్ర టిడిపి ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ నర్సీపట్నంలో వినూత్నంగా శుక్రవారం ప్రారంభించిన ప్రజల వద్దకే ప్రభుత్వం కార్యక్రమం అక్కడికక్కడే పలు సమస్యలను అధికారులతో కలిసి వెంటనే పరిష్కరిస్తున్నారు. గత ఎన్నో సంవత్సరాల కాలంగా శిధిలావస్థలో ఉన్న ప్రజలకు ఇబ్బందిగా ఉన్న హాస్టల్ భవనాన్ని తక్షణమే తొలగించారు. ప్రజల వద్దకే పాలన కార్యక్రమం ద్వారా నిరుపేద 70 ఏళ్ల సమస్యను తీర్చింది. కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మున్సిపాలిటీలోని వార్డులలో పర్యటించిన ఆయన తన దృష్టికి వచ్చిన ఇంటి స్థలం సమస్యను ఒక రోజులోనే పరిష్కరించి, లబ్ధిదారుడికి ఇంటి పట్టా అందజేశారు. 3వ వార్డులో పర్యటిస్తుండగా కంటిపాము డేవిడ్ రాజు సమస్యను తెలుసుకొని 24 గంటలు గడపక ముందే శనివారం ఆయనకు ఇంటి పట్టా అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారుడు డేవిడ్ రాజు మాట్లాడుతూ, గత 70 సంవత్సరాలుగా మా తండ్రి తరం నుండి 3వ వార్డులోని తాటాకు ఇంట్లోనే నివసిస్తున్నానని, అమ్మవారి పండగల సందర్భంగా డప్పులు కొడుతూ, జీవనోపాధికి చెప్పులు కుట్టుకుంటూ జీవనం సాగిస్తున్నానని, ఇప్పటివరకు తాను ఇంటి పట్టాగాని, ఇల్లుగాని ప్రభుత్వం ద్వారా పొందుకోలేకపోయానని ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం ప్రజల వద్దకే ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా టిడిపి ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ తన సమస్యను విని 24 గంటలు గడవక ముందే ఇంటి పట్టా తనకు అందించారని, ఇది తన జీవితంలో మరచిపోలేని సంఘటన అన్నారు. గౌరవ స్పీకర్ అయ్యన్నపాత్రుడు కుటుంబానికి తాను ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని, చేసిన మేలును జీవితాంతం గుర్తుంచుకుంటానని అన్నారు.

# చోడే వెంకట పట్టాభిరామ్ కి అభినందనలు

**- ఇంచార్జ్ బుడుమూరి గోవింద్**



**ఆరిలోవ, సెప్టెంబర్ 20, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చోడే వెంకట పట్టాభిరామ్ కి అరుదైన గౌరవం దక్కింది. రాష్ట్ర పార్టీ ఆదేశాలు తో తిరుమల తిరుపతి దేవస్థానం లోకల్ అడ్వాజర్ గా చోడే వెంకట పట్టాభిరామ్ నియమితులైనందున 9 వ వార్డు ఇంచార్జి బుడుమూరి గోవింద్ వారి బృందం చోడే వెంకట పట్టాభిరామ్ కి అభినందనలు తెలుపుతూ పూల బొకే ఇచ్చి శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో జి. వెంకటరావు,తూర్పునియోజకవర్గం ఐటీడీపి ఇంచార్జి బాదరు బాలరాజు, నల్ల ఈశ్వరరావు, ఈగల కొండలరావు, రాయవలస సునీల్, పెద్ద అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# జనసేనలో భగ్గుమన్న విభేదాలు

**– పార్టీలో కష్టపడిన వారికి గుర్తింపు లేదంటున్న తునివలస జనసైనికులు**

**– పార్టీలో సభ్యత్వం కూడా లేనివారికి గుర్తింపు**



**పద్మనాభం, సెప్టెంబర్ 21, మేజర్‌న్యూస్:** పద్మనాభం మండలం తునివలస పంచాయతీలో జనసేన పార్టీలో కష్టపడిన వారికి గుర్తింపు లేదని జన సైనికులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. తునివలస గ్రామంలో జనసేన నాయకులు అభిమానులు ఎంతమంది ఉన్నప్పటికీ ముఖ్యంగా ఇద్దరూ ప్రముఖ పాత్ర పోషిస్తూ, మిగిలిన జనసేన సభ్యులు కంటే పార్టీ కోసం ఎక్కువ కష్టపడుతూ పార్టీ సభ్యత్వంలో గాని పార్టీ కార్యచరణలో గానీ తమ వంతు పాత్ర పోషిస్తూ జనసేనను తునివలస గ్రామంలో బలోపేతం చేస్తున్నారు.అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అప్పటివరకు ఇతర పార్టీ జెండాలు పట్టుకుని తిరిగిన ఓ వ్యక్తి పార్టీ గెలిచిన తర్వాత జనసేన మండల పెద్ద దగ్గరికి వెళ్లి నేను జనసేన నాయకుడునని,నా వెనక చాలామంది జనసైనికులు ఉన్నారని ఆ పెద్దమనిషి తన చాణిక్యతను ప్రదర్శించాడు. పార్టీలో మిగిలిన వారి కంటే తనే ముఖ్యంగా ఉన్నట్టు నటిస్తూ ప్రభుత్వం నుంచి వచ్చే వివిధ పథకాలను, మినీ గోకులం లాంటి పథకాలను తను ఉపయోగించుకున్నాడు. తునివలసలో ఉన్న ముఖ్య నాయకులుకు, జనసైనికులుకు తెలియకుండా తనకు నచ్చిన వారికి ఇల్లులు ఇవ్వాలని, మిగిలిన వారితో తనకేమీ సంబంధం లేదన్నట్టు జనసేన మండల పెద్ద దగ్గర తన మాటే చెల్లేటట్లుగా పావులు కదుపుతూ ఉన్నాడు. ఇది తెలిసిన తునివలస జనసేన ముఖ్య నాయకులు జనసేన మండల పెద్దలను కలవగా మండల పెద్ద కూడా తనకే వత్తాసు పలకడం మిగిలిన జనసేన నాయకులు అందరూ ముందు వచ్చే చెవులు కంటే వెనక వచ్చే కొమ్ములే వలే ఉందని మండిపడుతున్నారు.పార్టీ కోసం మొదటి నుంచి కష్టపడే వారి మాట చెల్లడం లేదని, కనీసం జనసేన పార్టీలో సభ్యత్వం లేని వారి మాటలు విని మండల జనసేన పెద్దమనిషి అతనిని మాత్రమే అందలం ఎక్కించడం ఏమాత్రం భావ్యం కాదని గ్రామంలో ఆ నోట ఈ నోట చర్చించుకుంటున్నారు. ఏది ఏమైనప్పటికీ పార్టీ కోసం కష్టపడిన వారిని పక్కన పెట్టి కనీసం పార్టీ సభ్యత్వం కూడా లేని వ్యక్తికి మండల జనసేన పెద్దమనిషి తన భుజాలపై ఎక్కించుకోవడం భవిష్యత్తులో తునివలస పంచాయతీలో కాకుండా మండలంలో మిగిలిన పంచాయతీలలో కూడా జనసేన పార్టీ ఉనికిని కోల్పోయే ప్రమాదం ఉందని జన సైనికులు వాపోతున్నారు.

# స్ట్రీట్ వెండర్ ల ఉపాధి పై దెబ్బ

**– బిబి. చిరు వ్యాపారుల బడ్డీ లను తొలగించడం అన్యాయం**

**– బిబి రోడ్డున పడ్డ చిల్లర వర్తకులు**




**గాజువాక, సెప్టెంబర్ 21, మేజర్‌న్యూస్:** గాజువాక లో రోడ్డు పక్కన వ్యాపారాలు చేసుకుంటున్న స్ట్రీట్ వెండర్, తోపుడు బండ్ల వ్యాపారుల ను ఎలాంటి నోటీసులు లేకుండా తొలగించడం అన్యాయమని గాజువాక హాకర్ సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు కసి రెడ్డి సత్యనారాయణ ఆందోళన వ్యక్తం చేసారు. ఆదివారం కొత్త గాజువాక లో గాజువాక హాకర్ సంక్షేమ సంఘం సమావేశం నిర్వహించారు . ఈ సమావేశం లో కసి రెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ రోడ్డు ప్రక్కన వ్యాపారాలు చేసుకుంటున్న స్ట్రీట్ వెండర్ , తోపుడు బండ్ల ను తొలగించి ఆ వ్యాపారులను రోడ్డున పడేయడం దుర్మార్గమన్నారు . హైకోర్టు , జీవి ఎంసి ఆదేశాలు ఉన్నాయని తోపుడు బండ్లను ,చిరు వ్యాపారుల షెడ్లను బుల్డోజర్ ,జె.సి.బి లతో అక్రమంగా తొలగించడం అమానుషమని అన్నారు. బడ్డీ లను తొలగించడం వల్ల చిరు వ్యాపారులు రోడ్డున పడ్డారని అన్నారు . వీధి విక్రయ దారుల క్రమ బద్ధీకరణ చట్టం ఉండగా , ఆచట్టా న్నీ ఉల్లంఘించడం దారుణమని అన్నారు. తక్షణమే అధికారులు స్పందించి చిరు వ్యాపారుల ను ,తోపుడు బండ్లను అదే స్థలం లో ఉండేట్టు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు .ఇంకా ఈ సమావేశం లో గాజువాక హాకర్ సంక్షేమ సంఘం ప్రతినిధులు పప్పు అప్పా రావు , మత్తు అప్పారావు ,ఎస్.మోహన్ ,ఆగనం పూడి శ్రీను , ఎస్ .రమణ,గుంటూరు రాజు ,లక్ష్మీ , సిపిఐ నాయకులు కె.వనజాక్షి , జి.ఆనంద్ ,కె. అచ్యుత రావు , పిల్లా పద్మ పాల్గొన్నారు

# చిరు వ్యాపారస్తుల కు ఉపాధి కల్పించండి

**– సోమవారం చలో జీవీఎంసీ కి తరలిరండి**

**– ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పడాల రమణ పిలుపు**



**ఆరిలోవ, సెప్టెంబర్ 21, మేజర్‌న్యూస్:** విశాఖ నగర పరిధిలో అన్ని జోన్లలో తరతరాలుగా చిన్న చిన్న వ్యాపారం చేసుకుని బ్రతుకు జీవనం సాగిస్తున్నా వారిపై జీవీఎంసీ అధికారులు సచివాలయం అధికారులు పోలీసులను దగ్గర పెట్టుకొని బెదిరించి ఎటువంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా అర్ధాంతరంగా దౌర్జన్యంగా తొలగించి వీరందరి రోడ్డుమీద నెట్టడం అన్యాయం అని ఇప్పటికే జీవీఎంసీ అధికారులు చాలామందికి ఈ నగరంలో వ్యాపారం చేసుకొనుటకు గుర్తింపు కార్డులు, ట్రేడ్ లైసెన్స్, చిల్లర పన్నులు వసూలు చేస్తూ ఇప్పుడు తమకేమీ సంబంధం లేనట్టుగా వ్యవహరిస్తూ నిరుపేదలైన చిరు వ్యాపారుల పట్ల కొట్టడం ఎంతవరకు సమంజసం అని ఏఐటియుసి రాష్ట్ర పడాల రమణ ఆవేదన వ్యక్తం ఆదివారం ఉదయం ఆరిలోవ అంబేద్కర్ జంక్షన్లో చిరు వ్యాపారస్తుల సమావేశంలో ఆయన పడాల రమణ మాట్లాడుతూ ఈ వ్యాపారంగా ఉపాధిగా చేసుకుంటూ బ్రతుకుతున్న చిన్న మధ్యతరగతి కుటుంబాలు ఇప్పటికే ప్రభుత్వం ఇచ్చిన ముద్ర లోన్లు రోజువారి ఫైనాన్స్ లు క ట్టుకోలేక వస్తున్న ఆదాయంతో జీవనం సాగించలేక సతమతమవుతున్న చిరు వ్యాపారుల బ్రతుకులు మరింత దుర్భార్యం గురవుతారని అధికారులు ప్రజా ప్రతినిధులు గుర్తించాలని అన్నారు. ఏఐటీయూసీ కార్యదర్శి పడాల రమణ తీవ్రంగా ఖండించారు. సోమవారం చలో జీవీఎంసీ ప్రధాన కార్యాలయం గాంధీ విగ్రహం వద్ద జరుగు ధర్నాకు పెద్ద ఎత్తున చిరు వ్యాపారస్తులందరూ తరలి రావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఆరిలోవ ఏరియా చిరు వ్యాపారస్తుల సంక్షేమ సంఘం ఏఐటీయూసీ గౌరవ అధ్యక్షులు పిల్లి వీర్రాజు నాయకులు కరక రమణ. రెడ్డి సత్తిరాజు తదితరులు పాల్గొన్నారు

# ఈపీడీసీఎల్ సీవీవో ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ



విశాఖపట్నం, సెప్టెంబర్ 21, మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ కింజరాపు వెంకట రామకృష్ణ ప్రసాద్ ఏపీఈపీడీసీఎల్ విశాఖపట్నం సర్కిల్ ఆఫీస్ పరిసరాలలో స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమం లో భాగంగా మొక్కను నాటి సిబ్బందితో కలిసి స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం సర్కిల్ ఎస్ఈ జి.శ్యాంబాబు, విజిలెన్స్ ఏపీటిఎస్ సీఐ ఇ.వెంకునాయుడు, జోన్-1 డిఈ పోలాకి శ్రీనివాసరావు, డిఈ టెక్నికల్ ఎం.ధర్మరాజు, ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం విజిలెన్స్ ఏపీటిఎస్ విశాఖపట్నం పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్షన్ కార్యక్రమంలో భాగంగా సీవీవో రామకృష్ణ ప్రసాద్ పోలీస్ స్టేషన్‌ను పరిశీలించి, రికార్డులను తనిఖీ చేసి, అవసరమైన సూచనలు, ఆదేశాలు జారీ చేశారు.

# విశాఖ ఈ గవర్నెన్స్ సదస్సుకు సీఎం చంద్రబాబు

**– ఈ గవర్నెన్సు పై జాతీయ సదస్సులో పాల్గొనున్న సీఎం**

**విశాఖ సిటీ, సెప్టెంబర్ 21, మేజర్‌న్యూస్:** సోమ, మంగళ వారం విశాఖలో జరుగనున్న 28వ జాతీయ ఈ-గవర్నెన్స్ సదస్సును ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించనున్నారు. సెప్టెంబర్ 22, 23 తేదీల్లో రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సును ఎలక్ట్రానిక్స్ , సమాచార సాంకేతిక మంత్రిత్వ శాఖతో పాటు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. "సివిల్ సర్వీస్ అండ్ డిజిటల్ ట్రాన్స్‌ఫార్మేషన్" థీమ్ తో ఈ ఏడాది సదస్సును నిర్వహిస్తున్నారు. వికసిత్ భారత్ లో భాగంగా ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ సైబర్ సెక్యూరిటీ, పౌర సేవలు, అగ్రి-స్టాక్ వంటి అంశాలపై చర్చించనున్నారు. రాష్ట్ర ఐటీ మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ కూడా ఈ సదస్సు కు హాజరై ప్రసంగించనున్నారు. విశాఖలోని నోవోటెల్ హెూటల్ వేదిక గా జరుగునున్న ఈ సదస్సులో కేంద్రమంత్రి జితేంద్ర సింగ్, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూడా హాజరు కానున్నారు. మధ్యాహ్నం 3 గంటలకు జాతీయ ఈ-గవర్నెన్స్ అవార్డులను ప్రదానం చేయనున్నారు.

ఈ-గవర్నెన్స్‌లో ఉత్తమ ఆవిష్కరణలు, సముద్ర గర్భ కేబుల్స్, డేటా సెంటర్లు, గ్రామీణ స్థాయిలో ఈ-గవర్నెన్స్ ఆవిష్కరణలు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఈ-గవర్నెన్స్ కార్యక్రమాలు, సైబర్ సెక్యూరిటీ వంటి అంశాలపై చర్చలు జరుగుతాయి. ముగింపు కార్యక్రమంలో 'విశాఖపట్నం డిక్లరేషన్ ఆన్ ఈ-గవర్నెన్స్ 2025' ను కూడా ఆవిష్కరించనున్నారు. మధ్యాహ్నం విశాఖ నుంచి అమరావతి చేరుకోనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు శాసన సభలో సమావేశాల్లో పాల్గొనున్నారు. శాసన సభలో వ్యవసాయ రంగంపై లఘు చర్చలో పాల్గొని ప్రసంగించనున్నారు. శాసన సభ ముగిసిన అనంతరం విజయవాడ లోని వరుణ్ గ్రూప్ డైమండ్ జూబ్లీ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరు కానున్నారు.

# ఆరిలోవ లో వైసీపీ జెండా రాట తొలగింపు పై ఆగ్రహం

**– విగ్రహానికి పాలాభిషేకం చేస్తున్న వైసీపీ నేతలు**



**ఆరిలోవ, సెప్టెంబర్ 21, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ, 13 వార్డు లో గల ఆరిలోవ లాస్ట్ బస్టాప్ వద్ద మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి శిలాఫలకం ప్రక్కన ఉన్న వైయస్సార్ పార్టీ ఐరన్ జెండా రాటను తొలగించడంతో వైసీపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ కూటమి ప్రభుత్వంపై మండిపడ్డారు. ప్రోక్లైనర్ సహాయంతో జండా కోసం నిర్మించిన కాంక్రీట్ దిమ్మను తొలగించి ఈ ఐరన్ జెండారాటను స్క్రాప్ షాప్ లో అమ్ముతుండగా వైసీపీకి చెందిన కార్యకర్త గమనించాడు. తక్షణమే 13వ వార్డు వైసిపి అధ్యక్షుడు వెంకట్, సీనియర్ నాయకుడు వానపల్లి ఈశ్వరరావు ఇతర కార్యకర్తలు ఈ ప్రాంతానికి చేరుకొని ఆందోళన దిగారు. పరిస్థితి జాఠిల మవ్వకుండా ఆరిలోవ పోలీసులు తక్షణమేఅక్కడకు చేరుకున్నారు. పార్టీ జెండా తొలగించడంతో కార్యకర్తలు మనస్థాపానికి గురై జండా స్థలం ప్రక్కన ఉన్న వైయస్సార్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పాలాభిషేకం చేశారు.

# పరిసరాల పరిశుభ్రతతోనే పర్యావరణ పరిరక్షణ

**- బీజేపీ సేవా పక్షోత్సవాన్ని పురస్కరించుకుని స్వచ్ఛ భారత్ కార్యక్రమం**

**- బిజెపి నాయకులు శ్రీనివాసరావు, ప్రభాకర్**



**చింతపల్లి, సెప్టెంబర్ 21, మేజర్‌న్యూస్:** ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని (సెప్టెంబర్ 17) పురస్కరించుకొని ఈ నెల17 నుండి అక్టోబర్ 2 వరకు సేవా పక్వాడ (పక్షోత్సవాలు) కార్య క్రమాలు నిర్వహిస్తున్నామని బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కదుమ్ శ్రీ వాసరావు, కేంద్ర కాఫీ బోర్డ్ సభ్యుడు జైతి ప్రభాకర్ లు అన్నారు. స్థానిక రహదారులు భవనములు శాఖ కార్యాల యం వద్ద ఆ పార్టీ నాయకుల తో కలిసి ఆదివారం స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ వ్యక్తిగత పరి శుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత తోనే పర్యావరణం పరిరక్షించ బడుతుందన్నారు. ముఖ్యంగా ప్లాస్టిక్ వ్యర్థాల వలన పర్యావరణానికి చేటు కలుగుతుం దన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని క్రమేపి తగ్గిస్తూ పర్యావరణాన్ని పరిరక్షించు కోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. భావి తరాలను దృష్టిలో ఉంచుకొని పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ వ్యక్తిగతంగా ప్లాస్టిక్ ను నిషేధించాలని, ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భం గా వారు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఐటీ కన్వీనర్ పండా ఈశ్వర్ రావు, మండల ప్రధాన కార్య దర్శి మహేష్, మండల నాయ కులు వసుపరి శ్రీనివాస్, మాతే లక్ష్మణరావు, ఇందుగ శివ, మాతే శివ తదితరులతో పాటు అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## అంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్ నూతన కార్యవర్గం..



**నరసన్నపేట, సెప్టెంబర్ 21, మేజర్‌న్యూస్:**అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నరసన్నపేట ప్రాజెక్టు మహాసభ డి. సరోజిని అధ్యక్షతన జరిగినదిజరిగింది. అనంతరం ప్రాజెక్టు కమిటీ 31 మందితో నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులు బీడి సరోజిని, ఉపాధ్యక్షులు :ఎంపుణ్యవతి, ఉపాధ్యక్షులు: డి సులోచన, ఉపాధ్యక్షులు :సిహెచ్ సింహాద్రి, ప్రధాన కార్యదర్శి :పి భాగ్యలక్ష్మి, సహాయ కార్యదర్శి :కే లలిత, సహాయ కార్యదర్శి: ఎస్ సుశీల, సహాయ కార్యదర్శి: కెఅమ్ముడమ్మ, కోశాధికారి :అమరావతి తదితరులతో నూతన కమిటీ ఎన్నిక జరిగినది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అల్లు. మహాలక్ష్మి మాట్లాడుతూ పోరాటంతోనే విజయాలు సాధ్యమని అన్నారు. గ్రాట్యుటీ, అంగన్వాడీ మినీ వర్కర్ లను మెయిన్ వర్కర్లుగా గుర్తించడం, తదితర సమస్యలు పోరాటం వారినే సాధ్యమైందని హితవు పలికారు. అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడం కనీస వేతనం 26,000 మొదలగు డిమాండ్లు పైభవిష్యత్తులో పోరాడి సాధించుకోవాలని పిలుపుచ్చారు. అక్టోబరు 4,5 తేదీల్లో సోంపేటలోజరుగు సిఐటియు జిల్లా మహాసభలు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సిఐటియు జిల్లా కోశాధికారి సత్యనారాయణ, చలపతిరావు లు మాట్లాడుతూ కార్మిక వర్గం కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 46 కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లను గా మార్చి హక్కులు హరించి వేస్తుందన్నారు. దానికి రాష్ట్ర ప్రభుత్వం సైతం అమలు చేస్తుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక, రైతాంగ ,ప్రజా వ్యతిరేక విధానాలపై ఐక్య పోరాటాలు ద్వారానే తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు.

## చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలి..

**- టూ టౌన్ సీఐ ఈశ్వరరావు**




**శ్రీకాకుళం, సెప్టెంబర్ 21, మేజర్‌న్యూస్:** చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండి,నేర ప్రవృత్తికి స్వస్తి పలికి, సత్ప్రవర్తనతో నడుచుకోవాలి అని రెండువ పట్టణ సిఐ పీ. ఈశ్వరరావు ఆయన పరిధిలో ఉన్న రౌడీ షీటర్లు లకు కౌన్సిలింగ్ నిర్వహించి పోలీసు వారు సూచనలు,ఆదేశాలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తప్పవని తెలిపారు. శ్రీకాకుళం జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి ఆదేశాలు మేరకు ఆదివారం శ్రీకాకుళం ఒకటవ రెండువ పట్టణ పోలీసు స్టేషన్లు పరిధిలో రౌడీ షీటర్లు లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ క్రమంలో రౌడీ షీటర్లు,నేర చరిత్ర వారు నేరాలకు చట్ట వ్యతిరేక కార్యకలాపాలు, ఘర్షణలకు దూరంగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఎలాంటి నేరాలకు పాల్పడకుండా నేర ప్రవృత్తిని మాని సత్ప్రవర్తనతో మెలగాలని, ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు చేయరాదని, ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## మహిళా వైద్య శిబిరం వాయిదా..

**నరసన్నపేట, సెప్టెంబర్ 21, మేజర్‌న్యూస్:** నరసన్నపేట ప్రాంతీయ ఆసుపత్రిలో సోమవారం నిర్వహించవలసిన "స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్" కార్యక్రమంలో భాగంగా మహిళల ప్రత్యేక వైద్య శిబిరం వాయిదా వేసినట్లు ఆస్పత్రి సూపరిండెంట్ తెలియజేశారు. మహిళా వైద్య శిబిరాన్ని 30వ తేదీన నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. స్థానిక ఎమ్మెల్యే కార్యక్రమంలో పాల్గొంటారని ఆయన అన్నారు.

## చిల్లర వర్తకులకు ప్రత్యామ్నాయం చూపాలి

**సిపిఐ కార్యాలయంలో ప్రతిపక్షాలు, వామపక్షాలు సమావేశం**




**మధురవాడ, సెప్టెంబర్ 21, మేజర్‌న్యూస్:** చిల్లర వ్యాపారస్తులు, స్ట్రీట్ వెండర్ల దుకాణాలు ముందస్తు సమాచారం లేకుండా జీవీఎంసీ అక్రమంగా తొలగింపులు ఆపాలని, తక్షణమే వీరందరికీ ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి ఆదుకోవాలని, ఆదివారం మధురవాడ సిపిఐ కార్యాలయంలో సిపిఐ, సిపిఎం, వైసీపీ, కాంగ్రెస్ పార్టీలు ఏఐటీయూసీ, సీఐటీయూ, ఎ పి మహిళా, ఐద్వా తదితర ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ విశాఖ నగరంలో పొట్ట కూటికోసం కుటుంబాలను పోషించుకునేందుకు చిల్లర వ్యాపారస్తులు చిన్న చిన్న దుకాణాలను, తోపుడు బల్లను ఏర్పాటు చేసుకుని జీవనం సాగిస్తున్నారని వీరందరికీ జీవీఎంసీ జోన్లు వారీగా జోనల్ కమిటీలు ఏర్పాటు చేసిందని, వ్యాపారాలు చేసుకొనుటకు కేంద్రం ప్రభుత్వం ముద్ర పథకం పేరుతో రుణాలు కూడా మంజూరు చేసిందని గుర్తింపు కార్డులు జీవీఎంసీ ద్వారా ఇచ్చారని, వీరిలో కొంతమందికి ట్రేడ్ లైసెన్సులు మంజూరు చేశారని, పన్నులు కూడా చెల్లిస్తూ వ్యాపారాలు సాగిస్తున్నారని తెలిపారు. ఇప్పుడు ఎటువంటి సమాచారం తెలపకుండా అన్యాయంగా జీవీఎంసీ అధికారులు పోలీసులతో బెదిరింపు చర్యలకు పూనుకొని ఆక్రమణల పేరుతో బడ్డీలను తొలగిస్తూ వారి జీవనోపాధిని దెబ్బతీసే చర్యలకు పూనుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. ఇటువంటి దుర్మార్గ చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. వ్యాపారాలు చేసుకునేందుకు వీరందరికీ అవకాశం కల్పించాలని, జీవీఎంసీ పరిధిలో వీరందరికీ హాకర్ జోన్లు ఏర్పాటు చేసి ఆదుకోవాలని, అదేవిధంగా పెద్దలకు ఒక న్యాయం పేదలకు ఒక న్యాయం ఉండకూడదని ప్రజలు ట్రాఫిక్ సమస్యలు తీవ్రంగా ఎదుర్కొంటున్న మధురవాడ డి మార్ట్ పై చర్యలు తీసుకొనే ధైర్యం జీవీఎంసీ అధికారులకు ఉందా ? ఉంటే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు మరుపిళ్ల పైడిరాజు అధ్యక్షన జరిగిన ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో సిపిఎం నాయకుడు డి అప్పలరాజు, వైసీపీ 7 వార్డుఅధ్యక్షుడు పోతిన శ్రీనివాసరావు, సిపిఐ నాయకుడు వి సత్యనారాయణ, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు ఎం మన్మధరావు, సీఐటీయూ నాయకుడు పి రాజ్ కుమార్, ఐద్వా నాయకురాలు పి వరలక్ష్మి, ఎ పి మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి బేగం, తదితరులు పాల్గొని తీవ్రంగా ఖండించారు.

## మానవత్వం చాటుకున్న చింతపల్లి వాసులు



**చింతపల్లి, సెప్టెంబర్ 21, మేజర్‌న్యూస్:** అంగవైకల్యంతో (పోలియో) బాధపడుతున్న సిరిపురం గ్రామానికి చెందిన ఒకే కుటుంబం లోని ముగ్గురు చిన్నారుల సమస్యను, అలాగే, ఆ పిల్లలతో తల్లిదండ్రులు పడుతున్న ఇబ్బందిని చూసి చలించిన పెదబరడ గ్రామానికి చెందిన జనసేన సైనికుడు కూడా రామకృష్ణ, చింతపల్లి గ్రామానికి చెందిన జన సైనికుడు పెదపూడి మధు లు స్పందించారు. ఈ మేరకు ఆర్థిక సహాయంతో పాటు నిత్యవసర సరుకులను ఆ కుటుంబానికి వారు అందజేశారు. చింతపల్లి మండలం సిరిపురం గ్రామానికి చెందిన కిల్లో నాగేశ్వరరావు, గౌరీ దంపతులకు ఏడుగురు సంతానం. వారిలో ముగ్గురు పిల్లలు పోలియో వ్యాధితో బాధపడుతుండడంతో వారి బాధను చూసి చలించిన వారు, చింతపల్లి గ్రామస్తులను కలవడం తో అందరూ సానుకూలం గా స్పందించి. తమకు తోచిన ఆర్థిక సహాయమును అందించారు. ఈ మేరకు దాతలు అందించిన ఆ ఆర్థిక సహాయం ను ,అంగ వికలురైన ముగ్గురు చిన్నారులకు, నిత్య వసర సరుకు లతో పాటు కొద్ది పాటి ఆర్థిక సహాయంను అంద జేయడంతో, చింతపల్లి ప్రజలు మరోసారి మానవత్వం చాటు కున్నారు.ఇదిలా ఉండ గా ఈ ముగ్గురు చిన్నారుల ఆరోగ్య సమస్యలపై దాతలు ఎవరైనా ముందుకు వచ్చి ఆ చిన్నారు లకు వైద్యం నిమిత్తం గాని, నిత్యవసర సరుకులు గాని, వారికి, వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించేందుకు ముందుకు రావా లని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమం లో చింతపల్లి కి చెందిన యువ కుడు జన సాయి కుమార్ పాల్గొన్నారు.

# రేపటి నుంచి ఉత్తరాంధ్రులు ఆరాధ్య దైవం శ్రీశ్రీశ్రీ కొత్తమ్మతల్లి ఉత్సవాలు



## - ఉత్సవాలకు100 ఏళ్లు చరిత్ర
## - గ్రామాల్లో మొదలైన పండగ వాతావరణం







**కోటబొమ్మాళి, సెప్టెంబర్ 21, మేజర్‌న్యూస్:** కోరిన కోర్కెలు తీర్చే భక్తుల పాలిటి కల్పవల్లిగా ఉత్తరాంధ్రులు ఆరాధ్య దైవం గా కొలిచే కోటబొమ్మాళి కొత్తమ్మతల్లి జాతర ఉత్సవాలు మంగళవారం నుండి ప్రారంభం కానున్నాయి. మూడు రోజులు పాటు జరిగే ఈ జాతర ఉత్సవాలు గురువారం నాటితో ముగియనున్నాయి. ప్రతీ ఏటా ఈ ఉత్సవాలు మహాలయ అమావాస్య మరుసటి గురువారం నాడు అసలు సిసలైన పండుగ జరిగే విధంగా ఏర్పాట్లు చేస్తారు. మరి ముఖ్యంగా ఉత్సవాలు 100 సంవత్సరాలు పూర్తి చేసుకోవడంతో ఈ ఏడాది ప్రత్యేకమైన విశిష్టత ఉంది. శ్రీమన్నారాయణుడు శ్రీకృష్ణావతారం ధరించే ముందు దేవకీ వాసుదేవులకు అష్టమ గర్భమందు జన్మించిన శ్రీకృష్ణభగవానుని ప్రత్యామ్నాయంగా ఉంచిన యోగమాయే కోటబొమ్మాళి కొత్తమ్మతల్లి అని ఇక్కడి ప్రజల నమ్మకం. కోటబొమ్మాళి కొత్తమ్మతల్లి పేరు చెప్పగానే ఈ ప్రాంత ప్రజలే కాక ఇతర రాష్ట్రాల నుండి భక్తులు మ్రొక్కుబడులు తీర్చుకునేందుకు పెద్ద సంఖ్యలో ఇక్కడకు విచ్చేస్తారు. చల్లని తల్లిగా, కోర్కెలు తీర్చే తల్లిగా భక్తుల పాలిట ఇలవేల్పుగా తమ శిరస్సులు వంచి పాదాభివందనాలు చేస్తారు. ఈ యేడాది ఈ ఉత్సవాలు రాష్ట్ర స్థాయి ఉత్సవాలుగా ప్రభుత్వం ప్రకటించటంతో రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ , ఎస్పీ కె.వి. మహేశ్వరరెడ్డితో పాటు అన్ని శాఖల అధికారులు స్థానిక దేశం నేతలు తదితరుల పర్యవేక్షణలో గ్రామపెద్దలు సూచనలు, సహాయసహకారాలతో ఆలయ కార్యనిర్వాహాణాదికారి వాకచర్ల రాధ్రాక్రిష్ణ నిర్వహిస్తున్నారు. ఉత్సవాల నిర్వహణకు భారీ ఏర్పాట్లు: మూడు రోజులు పాటు నిర్వహించే కొత్తమ్మతల్లి ఉత్సవాలు రాష్ట్ర స్థాయి ఉత్సవాలుగా నిర్వహించాలని ప్రభుత్వం అదేశించటమంతో ఈ యేడాది భారీ ఏర్పాట్లు చేసారు. కోటబొమ్మాళి మెయిన్ రోడ్డులో ఆర్టీసి కాంప్లెక్స్ నుండి రెండు కిలోమీటర్లు పోడవునా కొత్తపేట వరకు విద్యుత్‌దీపాలంకరణలుతో ముస్తాబు చేసారు. ల్కెటింగ్‌తో కూడిన వెంకటేశ్వర ఆలయం, కొత్తమ్మతల్లి ఆలయం వంటి భారీ కటౌట్లు చూపర్లును ఆకట్టుకోనే విదంగా ఏర్పాట చేసారు. అలాగే దర్శనానికి విచ్చేసిన భక్తులకు దేవస్దానం వారు ఉచిత ప్రసాదాలను పంపిణీకి ఏర్పాట్లు, దర్శినానికి వచ్చే భక్తులకు ఉచిత భోజన సౌకర్యం కల్పించారు. సాంస్కృతిక కార్యక్రమాలు : ఈ సందర్బంగా ఉత్తరాంధ్ర జిల్లాల్లోనే ప్రావీణ్యం పోందిన కబాడీ, సంగిడీ రాళ్లు, ఈడ్పురాయి, ఉలవల బస్తాలు పోటీలు సోమ మంగళ, బుధవారాల్లో జరుగుతాయి. అలాగే పగటి వేషాలు, కొయ్యి డ్యాన్సులు తో పాటు మూడు రాత్రులు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ప్రత్యేక బస్సులు, వైద్య శిబిరాలు: జిల్లా నలుమూలల నుండే కాక ఇతర రాష్ట్రాల నుండి వచ్చే భక్తుల సౌకర్యార్దం ఆర్టీసి ప్రత్యేక బస్సులు ఈ మూడు రోజులు పాటు నడుపుతుంది. అలాగే వైద్యశాఖ వారు ఉచిత ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేసారు. ఎగ్జిబిషన్ ఏర్పాటు: ఉత్సవాలకు విచ్చేసిన భక్తులకు ఎగ్జిబిషన్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. జ్కెంట్‌వీల్, కొలంబో, బ్రేక్ డ్యాన్స్, టోరాటోరా, మోటార్ సైకిల్, కారు విన్యాసాలు వంటివి ఎంతగానో ఆకట్టుకుంటుకునే విధంగా ఏర్పాట్లు చేశారు. పోలీస్ బారీ బందోబస్తు: ఈ మూడు రోజులు పాటు నిర్వహిస్తున్న జాతర ఉత్సవాలులో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు జిల్లా పోలీస్ యంత్రాంగం ఆద్వర్యంలో సుమారు 800 పోలీసులతో గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు స్దానిక ఎస్ఐ సత్యన్నారాయణ తెలిపారు. ఏవరైనా ఎటువంటి ఆసాంఘిక చర్యలకు పాల్పడినా 9440795835, 08942238633 నెంబర్లుకు పోన్ చేయాలని ఎస్.ఐ సూచించారు.

## పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం

**ఆనందపురం, సెప్టెంబర్ 21, మేజర్‌న్యూస్:** ఆనందపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2003-2004 పదో తరగతి విద్యార్థులు ఆదివారం తమ పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ఒకరినొకరు పలకరించుకొని అలనాటి మధుర జ్ఞాపకాలను స్మరించుకుంటూ పాఠశాలలో మరోసారి సందడిగా మారింది. నాటి విద్యార్థులను చూసిన ఉపాధ్యాయులు ఆనందంలో మునిగిపోయారు. తమకు విద్యాబోధ చేసిన గురువులను పూర్వ విద్యార్థులు శాలువాలతో సన్మానించారు. ఈ ఆత్మీయ సమ్మేళనం పట్ల ఉపాధ్యాయులు, విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ ప్రధానోపాధ్యాయులు ఎం.ఎస్. ప్రసాద్, ప్రస్తుత ప్రధానోపాధ్యాయులు పి. కామేశ్వరరావు, ఉపాధ్యాయులు సత్యారావు, బులుసు వెంకటేశ్వరరావు, జానీ, శివనారాయణ, వెంకటేశ్వర, రమేష్, శ్రీనివాస్, సుధాకర్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



## డీఈఓను కలిసిన ఎస్టీయూ నాయకులు



**ఎచ్చర్ల, సెప్టెంబర్ 21, మేజర్‌న్యూస్:** కుప్పిలి ఎస్ఎస్సీ ఘటనలో చార్జెస్ పెండింగ్ ఉన్న ఏడుగురు ఉపాధ్యాయులపై చార్జెస్ ఎత్తివేయాలని, అంతరజిల్లా బదిలీల కోసం జిల్లాకు SPOUSE కేటగిరీ మరియు మ్యూచువల్ కేటగిరిలో కలిపి మొత్తం వచ్చిన అప్లికేషన్లు ఎన్ని ? బదిలీకు అవకాశం ఉన్న ఖాళీలు ఎన్ని? వాటి గురించి తెలియజేయాల్సిందిగా డిఈఓ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అలాగే గార మండలంలో గార క్లస్టర్ పాఠశాల నందు ఉన్న స్కూల్ అసిస్టెంట్ తెలుగు క్లస్టర్ పోస్ట్ ను సంబంధిత క్లస్టర్ పరిధిలో ఉపయోగించకుండా ఖాళీగా క్లస్టర్లో ఉంచుతున్నారని, అవసరమైన పాఠశాలలో డెప్యూటేషన్ వేయాలని కోరడం జరిగింది. కలిసిన వారిలో జిల్లా అధ్యక్షప్రధాన కార్యదర్శిలు ఎస్వీ రమణ మూర్తి, జి.రమణ, జిల్లా కార్యదర్శి కూన శ్రీనివాసరావు ఉన్నారు.

## రైల్వే ఫ్లై ఓవర్ వంతెన పనులను పరిశీలించిన తెదేపా శ్రేణులు

### - సంతృప్తి వ్యక్తం చేసిన తెదేపా పలాస నియోజకవర్గ సమన్వయకర్త వెంకన్న చౌదరి



**పలాస, సెప్టెంబర్ 21, మేజర్‌న్యూస్:** పలాస కాశీబుగ్గ జంట పట్టణాల ప్రజల తో పాటు పరిసర ప్రాంత ప్రజలు చిర కాల వాంఛ అయిన కాశీబుగ్గ రైల్వే ఫ్లై ఓవర్ వంతెన పనులను ఆదివారం తెదేపా పలాస నియోజకవర్గ సమన్వయకర్త వెంకన్నచౌదరి ఆధ్వర్యంలో పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. శర వేగంగా జరుగుతున్న పనులను చూసి వెంకన్న చౌదరి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంతెన పనులు యుద్ధ ప్రాతిపదికన 2026 మార్చి నాటికి పూర్తి చేసి ప్రజలకు అంకితం చేయాలనే ధృడ సంకల్పంతో పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష, కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ఉన్నారని అన్నారు. వంతెన పనులను గతంలో చేపట్టిన గుత్తేదారు నికే అప్పగించామని, గుత్తేదారు డు గతంలో ఉన్న లోటుపాట్లు ను సరి చేసుకుంటూ గడువుకు ముందే పనులు పూర్తి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ మల్లా శ్రీనివాసరావు, జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి పీరుకట్ల విఠల్ రావు, పట్టణ అధ్యక్షులు బద్ద నాగరాజు, గురిటి సూర్యనారాయణ, గాలి క్రిష్ణారావు, కొరికాన శంకర్, మలిపెద్ద నరేంద్ర కుమార్ (చిన్ని) దువ్వాడ శ్రీకాంత్, చంద్రశేఖర్ త్యాడి తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత



**టెక్కలి, సెప్టెంబర్ 21, మేజర్‌న్యూస్:** గ్రామీణ ప్రాంతాల నుండి దేశవ్యాప్తంగా ఉన్న పరిసరాలు పరిశుభ్రంగా మార్చడమే స్వచ్ఛ భారత్ అభియాన్ లక్ష్యమని బిజెపి మండల అధ్యక్షులు జర్జాన రాంజీ అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినోత్సవం సందర్భంగా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు జరుగుతున్న కార్యక్రమాలలో భాగంగా మండలంలోని 93,150,151 పోలింగ్ బూతులుకు సంబంధించి మేఘవరం,విక్రాంపురం,తిర్లంగి గ్రామాలలో ఉన్న ఆలయాలను, పరిసర ప్రాంతాలను బిజెపి నాయకులు స్వచ్ఛ భారత్ కార్యక్రమం చేపట్టి పరిశుభ్రం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన సమీపంలో ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడమే ఈ స్వచ్ఛ భారతి యొక్క ముఖ్య లక్ష్యమని అన్నారు.మన పరిసరాలు,ఇల్లు,డ్రైనేజీలు ఎప్పటికప్పుడు పరిశుభ్రం చేసుకుంటూ శుభ్రపరచుకోవాలని, దీంతో గ్రామం అందంగా ఆరోగ్యంగా ఉంటుందని స్థానిక ప్రజలకు అవగాహన కల్పించారు. మురికి నీరు, చెత్త కుప్పలు నిల్వ ఉండకుండా చూసుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు.స్వచ్ఛభారత్ అభియాన్ యొక్క ప్రాధాన్యత గురించి ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు నడుపురి లక్ష్మీనారాయణ,జిల్లా కార్యవర్గ సభ్యులు గుణ మీనా కుమార్,స్టేట్ కౌన్సిల్ మెంబర్ జన్ని పరమేశ్వరరావు,జిల్లా స్వచ్ఛభారత్ కన్వీన లింగరాజ్,యువ మోర్చా రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ నెంబర్ ధూపాన రాజ కుమార్ రెడ్డి,నియోజవర్గ నాయకులు అన్నెపు ఉమామహేశ్వరరావు,జనరల్ సెక్రెటరీలు నేతింటి రాజారావు, ఉపాధ్యక్షులు పిట్ట రామ్మోహన్, సంపత్ రావు రమేష్,వడిస బాబురావు(ఆర్మీ),తదితరులు పాల్గొన్నారు.

# అక్టోబర్ 7 విజయవాడ ధర్నాను విజయవంతం చేయండి

**– ఫ్యాప్టో జిల్లా నాయుకులు జి.రమణ**



**ఎల్ ఎన్ పేట, సెప్టెంబర్ 21, మేజర్‌న్యూస్:** పాఠాలు చెప్పేందుకు అవకాశం ఇవ్వండి, బోధనేతర పనులనుండి విముక్తి కలిగించండి,ఉద్యోగి ఉమ్మడి సర్వీసు రూల్స్ సాధన,12వ పిఆర్సీ, మధ్యంతర భృతి, కారుణ్య నియామకాలు, సిపిఎస్ రద్దు,మెమో 57 అమలు, పెండింగ్ బకాయిలు, పెండింగ్ డిఎలు విడుదల,11వ పిఆర్సీ బకాయిలు తదితర డిమాండ్ల సాధనకై అక్టోబర్ 7న విజయవాడ చౌక్ నందు ధర్నా రాష్ట్ర స్థాయి ధర్నాలో మన జిల్లా నుండి పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు పాల్గొని చలో విజయవాడను విజయవంతం చేయాలని శ్రీకాకుళం ఫ్యాప్టో నాయుకులు జి.రమణ పిలుపునిచ్చారు. లక్ష్మీ నర్సుపేట మండలంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లక్ష్మీ నర్సు పేట నందు తరగతులు ముగిసిన తరువాత పాఠశాల ఆవరణలో ధర్నా కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్టీయు జిల్లా ప్రధాన కార్యదర్శి మరియు ఫ్యాప్టో నాయుకులు జి.రమణ మాట్లాడుతూ పెండింగ్

# మూడు కేసులులో 83 కిలోల గంజాయితో 5 గురు అరెస్ట్

**- కాశీబుగ్గ సిఐ సూర్యనారాయణ**



**పలాస, సెప్టెంబర్ 21, మేజర్‌న్యూస్:** కాశీబుగ్గ పోలీస్టేషన్ పరిధిలో మూడు వేరు వేరు కేసులలో 83 కిలోల గంజాయిని స్వాదీనం చేసుకొని ఐదుగురు నిందితులను అరెస్ట్ చేయడం జరిగిందని కాశీబుగ్గ సిఐ. పి.సూర్యనారాయణ తెలిపారు.ఆయన తెలిపిన వివరాల ప్రకారం మొదటి కేసులో 40 కిలోల గంజాయిని ఒరిస్సా గుణుపూర్ నుంచి పలస రైల్వే స్టేషన్ కు తరలిస్తున్న గొబిభంద గ్రామం,రాయఘడ జిల్లాకు చెందిన బిసియా గంటా,సరిగిగూడ గ్రామం, రాయఘడ జిల్లాకు చెందిన స్వప్నబిహార్ అనే నిందితులను అరెస్టు చేసి వారి వద్ద నుంచి 40 కిలోల గంజాయిని స్వాదీనం చేసుకున్నామని తెలిపారు.రెండవ కేసులో 28 కిలో గంజాయిని పర్లాఖిమిడి నుంచి బస్సులో పలాస రైల్వేస్టేషన్ కు అక్రమంగా తరలిస్తుండగా విజయరాఘవపురం, సాలిగ్రామమ్ చెన్నె టౌనుకు చెందిన గాయిత్రీ అనీఫ్, ఒరిస్సా పర్లాకిమిడికి చెందిన మమతాకుమారిలను అరెస్టు చేసి వారి వద్ద నుంచి 28 కిలోలు గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు.మూడవ కేసులో 15 కిలోల గంజాయిని పర్లాకిమిడి నుంచి పలాస వరకు బస్సులో అక్రమంగా రవాణా చేసి పలాస రైల్వే స్టేషన్ వైపు రవాణా చేస్తుండగా గజపతి జిల్లా కంటసారు గ్రామానికి చెందిన లలిత మజీను అరెస్టు చేసి ఆమె నుంచి 15 కిలోల గంజాయి స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు.పై మూడు కేసులలో మొత్తం 83 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకొని వారి నుంచి మూడు సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకొని నిందితులను పలాస కోర్టులో హాజరుపరిచామని సి.ఐ. సూర్యనారాయణ తెలిపారు.

# స్వర్గీయ రామ్మూర్తి కుటుంబానికి పరామర్శించిన రాష్ట్ర జిసిసి చైర్మన్: కిడారి శ్రావణ్



**పెదబయలు, సెప్టెంబర్ 21, మేజర్‌న్యూస్:** మండల కేంద్రం లో గల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు లొట్టి త్రినాధ్(చిన్ని)తండ్రి లొట్టి రామ్మూర్తి ఇటీవల స్వర్గస్తులైన విషయం తెలిసిందే ఈ సందర్భంగా రాష్ట్ర జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ ఆదివారం పరామర్శించి వారి కుటుంబానికి ఓదార్చారు రామ్మూర్తి స్వర్గస్తులైన సమయంలో కిడారి అందుబాటులో లేకపోవడం వలన రామ్మూర్తి అంత్యక్రియలకు హాజరు కాలేకపోయారు.లొట్టి త్రినాధ్ కుటుంబానికి రాష్ట్ర జీసీసీ చైర్మన్ పెదబయలు చేరుకొని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు లొట్టి చిన్ని కుటుంబానికి ఆదివారం నాడు పరామర్శిస్తూ ధైర్యంగా ఉండాలని టిడిపి పార్టీ మీ కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు అనంతరం జీసీసీ చైర్మన్ మాట్లాడుతూ టీడీపీ సీనియర్ నాయకుడు రామ్మూర్తి పెదబయలు మండలంలో తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కోసం పార్టీ బలోపేతానికి చేసిన సేవలను గుర్తు చేస్తూ ఆయన భౌతికంగా మన మధ్యలో లేకపోయినా టిడిపి కుటుంబ సభ్యులు అందరి గుండెల్లో చిరస్థాయిగా ఉన్నారని రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ పేర్కొన్నారు కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పెదబయలు మండల అధ్యక్షులు వెచ్చంగి కొండయ్య,. టిడిపి డివిజన్ నాయకులు పాంగి పాండురంగ స్వామి . గోమంగి టిడిపి అధ్యక్షులు గంపరాయి ధనుంజయ . వ్యవసాయ శాఖ చైర్మన్ నారంజి ప్రసాద్ మండల టిడిపిసీనియర్ నాయకులు టైసాబ్ త్రినాథ్ రైతు సంఘం నాయకులు కూడా భూషణం కొర్ర రాజారావు రూడి త్రినాథ్ జంపరంగి తిరుపతిరావు లింగేటి టిడిపి అధ్యక్షులు కొర్ర శేషు లైకోన్ వీర్రాజు మహిళఅధ్యక్షురాలు మహేశ్వరి గంపరాయి స్వప్న తిరుపతిరావు బాలు మాజికో ఆప్షన్ నెంబర్ అబ్దుల్లా తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక



**రణస్థలం, సెప్టెంబర్ 21, మేజర్‌న్యూస్:** ఎక్కడో పుట్టి.. ఎక్కడో పెరిగి.. ఇక్కడే కలిసాము.. చదువులమ్మ చెట్టు నీడలో అంటూ జే ఆర్ పురం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 1999-2000 బ్యాచ్‌కు చెందిన పూర్వవిద్యార్థులు ఆదివారం ఉల్లాసంగా, ఉత్సాహంగా గడిపారు. వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన వారంతా ఒకేచోటకు చేరుకొని ఆప్యాయంగా పలకరించుకున్నారు. ఈ సభలో కుటుంబ సభ్యులను పరిచయం చేశారు. ఒకరినొకరు ఆలింగనం చేసుకొని నిక్‌నేమ్‌లతో పిలుచుకున్నారు. తీపి జ్ఞాపకలను గుర్తు చేసుకొంటూ యోగక్షేమాల గురించి వివరించుకున్నారు. 25 సంవత్సరాల క్రితం విద్యార్థులకు చదువు చెప్పిన అప్పటి గురువులను దుశ్శాలువాలు, పూలమాలలతో సన్మానించారు.

# మ్మెల్యేకు రైతులు అభినందనలు...



**శ్రీకాకుళం, సెప్టెంబర్ 21, మేజర్‌న్యూస్:** బి ఆర్ ఆర్ వంశధార కుడి కాలువ చివరి డిస్ట్రిబ్యూటరీ 37 గార మండలం పరిధిలో 11 గ్రామాల ఆయకట్టుకు గత 17 సంవత్సరాలుగా సాగునీరు అందని దుస్థితి. 37పనులను 2006 సంవత్సరంలో ప్రారంభించి 2009 వరకు పనులు చేపట్టి మిగిలిన పనులను నిలిపివేసారు. దాని కారణంగా చివరి ఆయకట్టుదారులు సాగునీటి కష్టానికి 18- 9- 2025 తేదీన అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీకాకుళం శాసనసభ్యులు గొండు శంకర్ 37 డిస్ట్రిబ్యూటరీ శివారులో ఉన్న 11 గ్రామాలకు సాగునీరు అందకపోవడం, డిపార్ట్మెంట్ వద్ద సాంకేతికంగా పెండింగులో ఉన్న పాత కాంట్రాక్టర్ రద్దు పరచు అంశములో భాగముగా సుమోటో ని సదరు కాంట్రాక్ట్ ఏజెన్సీకి ఇవ్వవలసిందిగా జలవనరుల శాఖామంత్రిని కోరినపిమ్మట, జల వనరుల శాఖ అధికారులు సుమోటో ని వెనువెంటనే జారీ చేయడం జరిగినది. పాత కాంట్రాక్ట్ ను రద్దుచేసి 37 కాలువకు మహర్దశ కలిగి సాగునీటి కష్టాలను తొలగించుటకు పూనుకొని ఎంతో చొరవ తీసుకున్న శ్రీకాకుళం శాసనసభ్యులకు గార మండలం జల్లపేట నుండి ఆమదాలపాడు వరకు ఉన్న శివారు రైతాంగం హర్షాతిరేకం తెలియ చేశారు.

# ఘనంగా గురజాడ జయంతి



**మెలియాపుట్టి, సెప్టెంబర్ 21, మేజర్‌న్యూస్:** మెలియాపుట్టి శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి అనురాధ ఆధ్వర్యంలో గురజాడ అప్పారావు 164వ జయంతి వేడుకలు ఆదివారం ఘనముగా నిర్వహించారు. ముందుగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. యూనివర్సల్ పబ్లిక్ స్కూల్ ఉపాధ్యాయుడు మురళి మాట్లాడుతూ.... గురజాడ అప్పారావు తన రచనల ద్వారా సాంఘిక పరివర్తనకు ప్రయత్నించిన మహాకవి అని తెలుగు సాహిత్యాన్ని సుసంపణ్యం చేసిన గొప్ప సాహితీకారులు అని అతను ప్రజలందరికీ అర్థమయ్యే వాడుక భాషలో రచనలు చేశారన్నారు. గురజాడ అప్పారావు రచనలో కన్యాశుల్కం నాటకానికి సాహితీ లోకంలో ఒక ప్రత్యేకమైన స్థానం ఉన్నది అతనికి "కవి శేఖర" అనే బిరుదు కూడా కలదు అని సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మణికంఠ ,వెంకటేష్, హేమలత ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.